# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 6 సంచిక -10 కృష్ణా/విజయవాడ అక్టోబర్ - 2025 పేజీలు - 36 రూ.20.00



## ప్రపంచ బ్యాంక్ సాల్ట్ పథకం రద్దు లక్ష్యం

# యుటియఫ్ రణభేరి

2025 సెప్టెంబర్ 25 - గుంటూరు

# ఆర్థిక, విద్యారంగ సమస్యలపై యుటియఫ్ రణభేరి


పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి


మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు


ఏపి జెఏసి ఛైర్మన్ ఎ.విద్యాసాగర్


యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్


యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు


కళా బృందం


ఉపాధ్యాయుల సమస్యల పాఠశాల విద్యా కమీషనర్ వి.విజయరామరాజు గారికి
యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రాతినిధ్యం


పంచాయతీరాజ్ డిప్యూటీ సెక్రటరీ వారికి
పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి, యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రాతినిధ్యం


ఎంటిఎస్ ఉపాధ్యాయుల జీతాల సమస్యలపై డిటిఓ వారికి
పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి, యుటియఫ్ నాయకత్వం ప్రాతినిధ్యం


ఏపిసిపిఎస్ఇఏ ధర్నాలో ప్రసంగిస్తున్న
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

ఐక్యఉపాధ్యాయ
విద్యా విషయక మాసపత్రిక

సంపాదక వర్గం

కె.సురేష్ కుమార్
ప్రధాన సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
సిహెచ్.శ్రీహరి
సిహెచ్.శ్రీనివాసరావు
జె.రామకృష్ణ

ఈ సంచికలో...

| | |
|---|---|
| పద వికాసం | - 04 |
| నీల్‌బాగ్ (పుస్తక పరిచయం) | - 05 |
| సమస్యల సాధనకై మ్రోగిన రణభేరి | - 07 |
| కనుమరుగయ్యే | - 10 |
| ఉప్పు (సాల్ట్) పేరేదైనా ప్రమాదమే... | - 11 |
| పెద్ద మనసు (చిన్న కథ) | - 12 |
| యువతకు ఆదర్శ ... | - 13 |
| పోరాట దిశగా అడుగులు వేస్తున్న జెపిసి | - 14 |
| సీనియర్ టీచర్లకు టెట్ టెన్షన్ ... | - 15 |
| ట్రంప్ సుంకాలు భారత దేశంపై ప్రభావం | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| పాలకుల అలసత్వమే లడాఖ్ సంక్షోభం | - 20 |
| మహిళా సాధికారత మాటల్లో కాదు... | - 21 |
| ఉద్యమ వార్తలు | - 22 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 32 |

| | | |
|---|---|---|
| 5 సం॥ చందా : | ₹ | 850-00 |
| 2 సం॥ చందా : | ₹ | 375-00 |
| సం॥ చందా : | ₹ | 200-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

ఐక్యఉపాధ్యాయ

యుటిఎఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com

# బోధన ఉపాధ్యాయుల బాధ్యత మాత్రమే కాదు హక్కు కూడా!

విద్యారంగ సమస్యలు మరియు ఆర్థిక బకాయిల సాధనకై యు.టి.ఎఫ్. రణభేరి మ్రోగించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు ప్రచార జాతాలకు బ్రహ్మరథం పట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగ మరియు ఉపాధ్యాయ, ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వీడి కళ్ళు తెరవాలని నినదించారు.

వారి ప్రచారంలో ఆర్థికాంశాలు కూడా ఉన్నప్పటికీ వారి ప్రచారం ప్రధానంగా విద్యారంగ సమస్యలు, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ధ్యేయంగానే జరిగింది. సామాజిక స్పృహతో చేసిన ప్రచారజాతాలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావడం స్వాగతించవలసిన అంశం.

అయితే, ప్రభుత్వాలు ఏవైనా పాలకులు ఎవరైనా పాఠశాల విద్యా బాధ్యతల నుండి తప్పుకొనే ప్రయత్నం చేస్తున్నాయన్నది స్పష్టం. అందుకే ప్రపంచ బ్యాంకు ఒప్పందం ఆధారంగా రూపొందించబడిన 'సాల్ట్' పథకాన్ని 'చిత్తశుద్ధి'తో అమలు చేస్తున్నాయి. అందులో భాగంగానే పాఠశాలల విలీనం పేరుతో రకరకాల విన్యాసాలు చేస్తూ బడుల విచ్ఛిన్నానికి పాల్పడుతున్నాయి. ప్రభుత్వం మారినా ఫలితంలో మార్పు లేదు. ఈ విద్యా సంవత్సరం మూడు లక్షలకు పైగా విద్యార్థులు ప్రభుత్వ బడుల నుండి ప్రయివేట్ బడులకు తరలిపోయారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో మొట్ట మొదటి సారి ప్రభుత్వ పాఠశాలల్లో యాభై శాతం కన్నా తక్కువ మంది విద్యార్థుల నమోదు కనిపిస్తుంది. ఆ మేరకు ప్రభుత్వం 'లక్ష్యసాధన'లో ముందంజలో ఉన్నట్లే భావించాలి. 'తల్లికి వందనం' దీనికి ఒక కారణమైనట్లు కనిపిస్తున్నా పరిశీలించి చూస్తే అనేక కారణాలున్నాయి.

ఒక వైపు పాఠశాలల విలీనం పేరుతో గందరగోళ పరిస్థితులు నెలకొంటే, మరోవైపు మౌలిక సదుపాయాల లేమి, ఉపాధ్యాయుల కొరత ప్రధాన కారణంగా ఉన్నది. ఉన్న ఉపాధ్యాయులనైనా కుదురుగా చదువు చెప్పనివ్వకుండా చేయటాన్ని మనం తీవ్రంగా పరిశీలించవలసి ఉంది. ఇప్పటిదాకా 76 పని దినాల్లో బోధనకు కేటాయించవలసిన 418 పని గంటల్లో కిట్ల పంపిణీ, బదిలీల వల్ల ఏర్పడిన పొజిషన్ ఐ.డి. సమస్యలు, యోగాంధ్ర, మెగా పి.టి.ఎం., కర్మయోగి, అపార్ జనరేషన్, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర, క్లస్టర్ మీటింగులు, ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ, లీడర్షిప్ ట్రైనింగ్, విద్యామిత్ర కిట్ల అథెంటికేషన్, పి 4 రిజిస్ట్రేషన్, ఫైన్ రైస్ ట్యాగ్ స్కానింగ్, గ్రీన్ పాస్ పోర్ట్, కిచెన్ గార్డెన్, ఇన్స్పైర్ రిజిస్ట్రేషన్, ఎఫ్.ఏ-1 ప్రహసనం, ఎప్పటికప్పుడు పైనుండి అడిగిందే అడిగిన క్యాడర్ స్ట్రెంగ్త్, స్టైంత్ పర్టికులర్స్అర్జెంటుగా పంపడం వంటి బోధనేతర పనులకే దాదాపు 300పైగా పనిగంటలు బోధనేతర పనులకే సరిపోయిందని లెక్కలేసి మరీ వాపోతున్నారు. ఇవన్నీ ప్రభుత్వ విధానాల ఫలితమే కావడం గమనార్హం. ఇదంతా ప్రభుత్వం చాలా పకడ్బందీ ప్రణాళికతో పథకం ప్రకారం చేస్తున్నదని అన్పించక మానదు.

మరో వైపు విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందడం వారి ప్రాథమిక హక్కు అనీ, సంపూర్ణ అర్హతలు కలిగిన ఉపాధ్యాయులచే బోధనను పొందడం వారి హక్కు గనుక ఎన్.సి.టి.ఇ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి అని సుప్రీం కోర్ట్ తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసినప్పుడు ఉపాధ్యాయులకు సంపూర్ణ అర్హతలు ఉన్నా లేకున్నా నిష్ప్రయోజనం. గనుక, ఉపాధ్యాయులచే పూర్తి పనిగంటల కాలం బోధన పొందడం విద్యార్థుల హక్కు. ఆ కోణంలో చూసినప్పుడు ప్రాథమిక హక్కుగా ఉన్న విద్యాహక్కును ప్రభుత్వాలు కాలరాసినట్లే... రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లే. అందుకే, సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయులు బోధించడం మా బాధ్యత మాత్రమే కాదు, హక్కు కూడా అని నినదిస్తున్నారు. దీని కోసం మమ్మల్ని పాఠాలు చెప్పనివ్వండి... యాప్‌లకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచండి అంటూ ఒక ఉపాధ్యాయ సంఘం రణభేరి మ్రోగించడం అభినందనీయం. ఉద్యమాలెప్పుడూ వృధా కావన్నది చరిత్ర చెబుతున్న అనుభవం. అలాగే ఈ రణభేరి కూడా త్వరలోనే విజయభేరి మ్రోగించాలని ఆశిద్దాం.

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : K SURESH KUMAR

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ■ | 3 | 4 | | ■ |
| | ■ | | ■ | 5 | ■ | | ■ | 6 |
| ■ | 7 | ■ | 8 | | ■ | | ■ | |
| 9 | | | ■ | 10 | | ■ | ■ | |
| | ■ | ■ | 11 | | ■ | 12 | | |
| 13 | | | ■ | ■ | 14 | | ■ | |
| ■ | ■ | ■ | 15 | ■ | ■ | 16 | | ■ |
| 17 | | 18 | | | ■ | ■ | ■ | 19 |
| ■ | ■ | | ■ | ■ | 20 | | | |

### ఆధారాలు

– యం. జోగిరాజు

**అడ్డం**

1. స.భ.ర.స.మ.య.వ.తో పద్య వృత్తం
3. పరేడ్, సైన్యం నడక
8. ఒక ఆయుధం
9. విప్లవ రచయితల సంఘం
10. ముని
11. ముఖము
12. పాడే పక్షి
13. బొట్టు
14. సంపద, డబ్బు
16. కోతి
17. మష్ రూమ్
20. గరిమెళ్ళ వారి రచన మా కొద్దీ తెల్ల ..............................

**నిలువు**

1. యంత్రం
2. ఈ పేరుతో ఉద్యమం జరిగింది
4. కాకి
5. గుండె
6. హడావుడి
7. వెల
9. ప్రకృతికి వ్యతిరేకం
12. ఆకాంక్ష
15. మొర, బాధ
18. పాత కాలం తలుపులకు ఉండేది
19. అడవి

....(సమాధానాలు వచ్చే సంచికలో..)

## గత సెప్టెంబర్ నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 సీ | 2 స | ము | ■ | 3 కే | 4 ర | ళ | ■ |
| 5 రాం | ■ | రి | ■ | 6 తి | ■ | ణం | ■ | 7 లో |
| 8 చి | రు | ■ | 9 అ | కృ | ర | ■ | 10 ఓ | టు |
| ■ | ■ | 11 ఆ | ■ | న | ■ | 12 ఘ | ■ | ■ |
| 13 ప | డ | మ | ర | ■ | 14 క | ర్ష | కు | డు |
| ■ | ■ | డ | ■ | 15 రే | ■ | ణ | ■ | ■ |
| 16 కు | శ | ■ | 17 ఆ | వ | డ | ■ | 18 చై | 19 నా |
| డి | ■ | 20 అ | ■ | తి | ■ | 21 చే | ■ | తి |
| ■ | 22 ప్ర | తి | మ | ■ | 23 పా | దు | పు | ■ |

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2025 అక్టోబర్ 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పద వికాసం మే నెల విజేతలు

1. **ఎం. శ్రీహరిబాబు,** పి.సి.పల్లి, ప్రకాశం జిల్లా
2. **జి. విశాలి,** ఎన్.సి.ఆర్.నగర్, కోట, నెల్లూరు జిల్లా
3. **షేక్ ఎ.కె. జిలానీ,** హనుమంతునిపాడు, ప్రకాశం జిల్లా
4. **షేక్ షావలీ,** విడవలూరు, నెల్లూరు జిల్లా
5. **షేక్ ముజీబ్ అహమద్,** కావలి, నెల్లూరు జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయబడుతుంది.

## రణమా - శరణమా

– సూర్య

ప్రకృతితో రణం ... మనిషికీరూపం
పరిసరాలతో సంఘర్షణ .... నూతన ఆవిష్కరణలు
చెమట చుక్కల ఘర్షణ ఉత్పత్తికి కారణం
నది, సముద్రాల శోధనే పడవ, ఓడల రూప కల్పన
ఆవిరితో ఘర్షణే ... స్టీమ్ ఇంజన్ పుట్టుకకు కారణం
భూమి ఆకర్షణతో ఘర్షణే .. రాకెట్ ప్రయాణానికి మార్గం
అందుకే రణంకే మా ఓటు ... శరణంకు లేదు మా డిస్టనరీలో చోటు
గురజాడ శరణం అంటే కన్యాశుల్కం పోయేదా!
కందుకూరి శరణం అంటే వితంతు వివాహాలు జరిగేవా!
జ్యోతిబా, సావిత్రి పూలే శరణం అంటే స్త్రీ విద్య సాధ్యమయ్యేనా!
దురాచారాలపై రణం ఆధునిక భావాల వ్యాప్తికి కారణం కాలేదా...
బ్రిటీష్ వారికి శరణం అయితే స్వాతంత్ర్యం వచ్చేదా!
రైతాంగసాయుధపోరాటం చేయకుంటే భూసంస్కరణలు అమలయ్యేవా!
రాజ్యాంగం లేకుంటే భిన్నత్వంలో ఏకత్వం నిలబడేదా!
అందుకే రణంకే మా ఓటు ... శరణంకు లేదు మా డిస్టనరీలో చోటు
శ్రామికవర్గ విప్లవం రాకుంటే సమానత్వ భావన పుట్టేదా!
పోరాటం చేయకుంటే పని గంటలు తగ్గేవా!
ప్రశ్న సంఘర్షణ లేకుంటే సైన్స్ ఉద్భవించేదా!
భూమిని దున్నకుంటే ఆకలి దప్పులు తీరేవా
పోరాటం చేయకుంటే అప్రంటీస్ రద్దు అయ్యేదా
పోరాటం చేయకుంటే డిఏ, పిఆర్‌సిలు వుండేవా!
పోరాటం చేయకుంటే - కౌన్సిలింగ్ విధానం వచ్చేదా!
అందుకే రణంకే మా ఓటు ... శరణంకు లేదు మా డిస్టనరీలో చోటు
రణం చేయకుంటే కులం, మతతత్వాలు పోతాయా!
రణం చేయకుంటే పని గంటలు తగ్గుతాయా!
రణం చేయకుంటే కార్మిక హక్కులు కాపాడబడతాయా!
రణం చేయకుంటే ప్రభుత్వ రంగాలు నిలబడతాయా!
రణం ద్వారానే ప్రభుత్వ బడి రక్షణ
రణం ద్వారానే బడి పంతుళ్ళ హక్కుల రక్షణ
రణం ద్వారానే పిఆర్‌సి, డిఏల సాధన
రణం ద్వారానే ఓపిఎస్ సాధన
అందుకే రణంకే మా ఓటు ... శరణంకు లేదు మా డిస్టనరీలో చోటు

పుస్తక సమీక్ష




ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

జాతీయ సాక్షరతా మిషన్ సహాయంతో భారత జ్ఞానవిజ్ఞాన సమితి, న్యూఢిల్లీ, ప్రజల చదువుల ఉద్యమం (జనవాచన్ ఆందోళన్) పేరుతో బాలల పుస్తకమాలగా దాదాపు 60 పుస్తకాలు ప్రచురించింది. గ్రామీణ ప్రజలు, పిల్లల్లో చదవటం పట్ల ఆసక్తి కలిగించటం ఈ పుస్తకాల ఉద్దేశం. వాటిల్లో నుంచి చదువులు, విద్యావేత్తలు, కొన్ని ప్రయోగాత్మక బడుల గురించిన ఆరు పుస్తకాలను ఎంపిక చేసి 'చదువులు – కొత్తదారులు ' పేరుతో ప్రచురించారు. ఈ ఆరు పుస్తకాలు ప్రత్యేకించి 'చదువు'కి సంబంధించి ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, తత్వవేత్తలు, కార్యకర్తలు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రచురించటం జరిగింది. హిందీ మూలం నీల్‌బాగ్ కే డేవిడ్ అరవింద గుప్తా కాగా తెలుగు అనువాదం టి.నర్సింహులు, యస్. ఆనంద లక్ష్మి, రోజా లిండ్ విల్సన్‌లు.

పిల్లలకు రోజువారీ జీవితంలో అర్థం కాని విషయాలను తెలియజేయడం విద్యయొక్క ప్రాథమిక ఉద్దేశమనే దృక్పథం ఒకటి ఉంది. తక్కువ వసతులు, అవకాశాలున్న గ్రామీణ విద్యార్థిని ముందుకు తీసుకుపోవడంలో సహాయం చేకూర్చేదిగా చదువు ఉండాలి. సౌకర్యాలు ఉన్న, లేని విద్యార్థులకు సమాన అవకాశాన్ని కలిగించేదిగా విద్య ఉండాలని ఈ ఆలోచనను సమర్థించే వాళ్ళ అభిప్రాయం. మంచి విద్య ద్వారానే సమాజంలో వ్యాపించి ఉన్న అసమానతల నుండి ముక్తిని పొందగలం. డేవిడ్ హార్స్ బరో నడిపిన నీల్ బాగ్ ఈ ఉద్దేశానికి అంకితమైంది. ఇటువంటి స్థితిలో సెప్టెంబర్ 5 అధ్యాపకదినం సందర్భంగా అనన్యసామాన్యుడైన అధ్యాపకుడు ఈ డేవిడ్ హార్స్ బరోను స్మరించడం కన్నా గొప్ప విషయమేముంటుంది?

నీల్‌బాగ్ హిందీ మూలం రచించిన అరవింద గుప్తా తాను స్వయంగా చూసిన అనుభవాలనే తొలి పలుకులుగా వర్ణించటంతో మొదలవుతుంది ఈ పుస్తకం.

**ఒక మంచి ఉపాధ్యాయుని ప్రయోగాలు:-**

గడచిన దశకంలో బడికి వెళ్ళే వయసున్న పిల్లలందర్నీ బడిలో చేర్పడానికి విస్తృత ప్రచారం జరిగింది. 'అందరికీ చదువు' అనే ప్రభుత్వ నినాదాలను కూడా ఈ ప్రచారంలో భాగంగా వాడుకున్నారు. పిల్లలందరికీ తప్పనిసరిగా అక్షర జ్ఞానం, గణితజ్ఞానం, వృత్తిపరమైన దక్షత అందించాలనే ప్రయత్నానికి పెద్ద ఎత్తున ప్రజా మద్దతు లభించింది. 'అందరికీ విద్య అందుబాటులో ఉండాలి' అనే విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమే అయినప్పటికీ దీనిని అమలుపరిచే విధానాలలో చాలామందికి అభిప్రాయ బేధాలున్నాయి.

ప్రస్తుతం ఉన్న అన్ని పాఠ్యక్రమాలు గ్రామీణ విద్యార్థుల దృష్టిలో చాలా వరకు పరిచయంలేని (పరాయి), అసందర్భమైన, ఉపయోగంలేనివనే అభిప్రాయముంది. వాళ్ళు చదివే పుస్తకాలు, లేదా వాళ్ళను ఏదైనా వ్యాసం రాయమన్నప్పుడు వారి జీవితానుభవాలు ఎక్కడా ప్రతిబింబించవు. ఇటువంటి పరి స్థితుల్లో గ్రామీణ పిల్లలు ప్రాథమికస్థాయి పరీక్ష ఉత్తీర్ణులై మొదటి గండం గట్టెక్కినప్పుడు తమ కుటుంబంనుండి, సమాజంనుండి వేరుపడిపోతారు. చాలామంది అధ్యాపకులు నగర వాసులైనందున గ్రామీణ పిల్లలపట్ల వారిలో ప్రేమ, వాత్సల్యం, ఆదర భావాలుండవు. ఇటువంటి స్థితిలో గ్రామీణ విద్యార్థుల విద్యా అనుభవాలు ఆనందం గా ఉండే అవకాశాలు చాలా తక్కువ.

నిరాశాపూరిత స్థితే నీల్‌బాగ్ గురించి ఆలోచించడానికి, దానికి సాకారం చేసే దిశగా ముందడుగు వేయటానికి ఆయనను ప్రోత్సహించింది. ఈ బడికి మూల సిద్ధాంతాన్ని, విశిష్టరూపాన్ని ఇచ్చింది సాటి లేని డేవిడ్ హార్స్ బరో వ్యక్తిత్వమే.

డేవిడ్ హార్బర్ పుట్టుకతో బ్రిటిష్ జాతీయుడు, వర్ణం ప్రకారం భారతీయుడు మరియు స్వభావరీత్యా ప్రపంచపౌరుడు. 40వ దశకంలో హైస్కూల్లో చదువు పూర్తిచేసిన తర్వాత, రెండవ ప్రపంచ యుద్ధం చివరి దశలో డేవిడ్ రాయల్ వైమానిక దళానికి ఎంపిక అయి భారతదేశం వచ్చాడు. అప్పట్లో ఆయన భారత్ లో ఇప్పటి బంగ్లాదేశ్ ప్రాంతంలో ఉండేవాడు. భారత గ్రామీణ జీవనం, ప్రజలు, సంగీతంపట్ల ఆయన ప్రేమానురాగాలు ఆగస్టు 1984లో ఆయన చనిపోయేవరకు కొనసాగాయి.

యుద్ధం సమాప్తం అయిన తర్వాత డేవిడ్ లండన్ విశ్వ విద్యాలయంలోని భారతీయ చరిత్ర, సంస్కృతికి సంబంధించిన చదువులో ప్రవేశం పొందాడు. భారతదేశం తిరిగి రావాలన్న తన లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని సంస్కృతం, హిందీ, ఉర్దూ భాషలను

నేర్చుకున్నాడు. లండన్ విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందిన తర్వాత డేవిడ్ తిరిగి భారతదేశం వచ్చాడు. అధ్యాపకుడు కావాలని ఆయనకున్న ప్రబలమైనకోరిక ఆయన్ను జిడ్డు కృష్ణమూర్తి స్థాపించిన రుషివ్యాలీ స్కూల్ వైపు నెట్టింది.

కొన్ని సంవత్సరాలు అక్కడ పనిచేసిన తర్వాత డేవిడ్ నీలగిరి, బ్లూ మౌంటేన్ తదితర బడులకు వెళ్ళాడు. తరువాత మైసూర్ వచ్చి క్షేత్రీయ ఆంగ్ల మహావిద్యాలయాన్ని స్థాపించడమేకాక కొంతకాలం పాటు దాని అత్యున్నత బాధ్యతలను కూడా చేపట్టాడు.

తరువాత ఆయన ఇంగ్లీష్‌ను ద్వితీయ భాషగా బోధించాలనే బ్రిటీష్ కౌన్సిల్‌లోని దళంలో చేరాడు. ఈ దళంలో ఈయనకు మద్రాసు కార్పోరేషన్ లోని ఒక బడిలో పేద పిల్లలకు పుస్తకాలు తయారుచేసే బాధ్యత అప్పగించారు. ఇక్కడ ఆయనకు భారతీయ విద్యార్థుల అవసరాల కనుగుణంగా పుస్తకాలను, కార్య-పుస్తకాల (వర్క్‌బుక్స్)ను తయారుచేసే అవకాశం లభించింది. నిరాడంబరత, చలోక్తులతో కూడిన ఆయన స్వభావం ఈ పుస్తకంలోని ప్రతి పుటలోనూ గమనించగలం.

నీల్‌బాగ్ ఒక విలక్షణ మైన బడి. ఇది పల్లె పిల్లల కోసం ఉద్దే శించినది. బహుశా ప్రపంచంలో కెల్లా ఈ బడి ఆసక్తికరమైన ప్రదేశం కావటం వల్లనేమో పిల్లలు ఇక్కడికి ఆనందంగా వస్తుంటారు అని చెప్పగలం. పిల్లలు తమ గ్రామాలలోనే ఉండాలని డేవిడ్ కోరిక. బహుశా అందుకేనేమో ఆయన పిల్లల కోసం నీల్‌బాగ్‌లో హాస్టల్ తెరవలేదు. అలా హాస్టల్ లో ఉంటే పల్లెకు దూరం అయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం. సాయంత్రం బడి అయ్యాక కూడా పిల్లలు ఇంటికెళ్లేవారు కాదు. వాళ్ళు బడిలోనే ఉండేవారు. చాలా రాత్రయిన తర్వాత డేవిడ్ వాళ్ళను ప్రేమగా “పగలంతా నా మెదడు తినేశారు. కనీసం ఇప్పుడైనా ప్రశాంతంగా ఉండనివ్వండిరా బడుద్దాయిల్లారా” అని మందలించేవారు.

ఆ తర్వాత డేవిడ్ పైడ్-పైపర్ లా పాటపాడుతూ ఆ చీకటిలోనే పిల్లలను గ్రామం వరకు తీసుకెళ్ళి విడిచి వచ్చేవాడు.

నీల్‌బాగ్ బడి ఒక పొడవాటి గదిలో నడుస్తుండేది. గదిలోని ఓ గోడకు రాళ్ళతో చేసిన తలుపులేని అలమరా ఉంది. అలమర అరలలో రకరకాల పుస్తకాలు, ఇతర శిక్షణ సామగ్రి ఉండేవి.. దీనిలో చాలా వరకు పిల్లలు, అధ్యాపకులు తయారు చేసినవే. ఒకటి నుండి 10వ తరగతి వరకు పిల్లలు ఒకే చోట చదువుకుంటూ ఉండేవారు. తరగతిలో ఎటువంటి ఉపన్యాసం (లెక్చర్) ఉండేది కాదు. తమ స్థాయికి తగిన భిన్న-భిన్న విషయాలకు సంబంధించిన పుస్తకాలను పిల్లలు ఎంపిక చేసుకుని వాటిని తమకు నచ్చిన రీతిలో చదువుతూ ఉండేవారు. ఏదైనా పుస్తకం చదవడం పూర్తయిన తర్వాత అదే విషయానికి సంబంధించిన ఇంకో పుస్తకం అరనుండి తీసుకుని పని మొదలు పెడతారు. ఏదైనా కుటుంబంలో పెద్ద పిల్లలు తమ తమ్ముళ్ళు, చెల్లెళ్ళకు ఏవిధంగా నేర్పిస్తారో బడిలో కూడా అదేవిధంగా ఉంటుంది. ఒక వేళ ఎవరైనా పిల్లవాళ్ళకు అర్థం కానపుడు వారు తమ కంటే పెద్దపిల్లల నుంచి ఆ విషయం గురించి తెలుసు కుంటారు. వాస్తవానికి తరగతిలో పిల్లలకు సహాయం చేయడం కోసం ఎవరో ఒక అధ్యాపకుడు ఉండే ఉంటాడు. తమకు నచ్చిన రీతిలో చదువుకునే స్వేచ్ఛ పిల్లలకు ఉంది. ఇక్కడ ఏదైనా పిల్లవాడికి ఒక సమయంలో మూడవ తరగతి తెలుగు, ఎనిమిదవ తరగతి గణితం, ఆరవ తరగతి ఇంగ్లీషు చదివేందుకు వీలుండేది.

ఇక్కడ గ్రామీణ ప్రాంత పిల్లలకు కన్నడ,తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్ భాషలు తెలుసు. ప్రపంచంలోని 10 భాషలకు చెందిన 150 పాటలు ఈ బడి పిల్లలు పాడగలరు.

ఈ పిల్లల్లో ఎంతోమంది తర్వాత డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు.

ఇలా డేవిడ్ ప్రారంభించిన ఈ బడి 1984వ సంవత్సరంలో ఆయన చనిపోయేవరకు అద్భుతంగా నడిచింది.

వారి నిష్క్రమణ అనంతరం ఆయన భార్య, కొడుకులు రెండు మూడేళ్లు నడిపి మధ్యలో ఆపివేయటం జరగగా కృష్ణమూర్తి ఫౌండేషన్ వారు దానిని కైవసం చేసుకోవటం జరిగినది. కృష్ణ మూర్తి ఫౌండేషన్ వారు నీల్ బాగ్ వైభవాన్ని పునరుద్ధరించటానికి ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికి వారు విజయం సాధించలేక పోయారు అనే కంటే డేవిడ్ గారికి ఎటువంటి ప్రత్యామ్నాయం కనుక్కో లేకపోయారు అనవచ్చేమో.

డేవిడ్ హార్స్ బరో తనకు నచ్చిన విధంగానే జీవితం గడిపాడు. ఆయన ఒక అద్భుత ప్రతిభా సంపన్నుడు. డేవిడ్ తన చిరకాల స్వప్నమైన నీల్‌బాగ్‌ను నడపగలగడానికి కారణం బహుశా డబ్బుకోసం ఆయన ఎవరినీ యాచించకపోవడమే. డేవిడ్, నికోలస్ లు కలిసి రాసిన వందకుపైగా పుస్తకాలలో చాలా వాటిని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, ఓరియంట్ లాంగ్మాన్ లాంటి సంస్థలు ప్రచురించాయి. ప్రతి సంవత్సరం ఈ పుస్తకాలపై వారికి భారీ రాయల్టీ లభిస్తుండేది. ఈ రాయల్టీతో బడి ఖర్చులు చాలా వరకు జరిగేవి. ఈనాటికీ నీల్‌బాగ్ ట్రస్ట్‌కు వస్తున్న రాయల్టీతో ఎన్నో బడులకు సహాయం అందుతోంది.

ఈ మధ్యనే కొన్ని సంవత్సరాల క్రితం కృష్ణమూర్తి ఫౌండేషన్ వారు నీల్‌బాగ్‌ను బెంగుళూర్‌కు చెందిన ఒక సంస్థకు అప్పగిం చారు. ఈ సంస్థ వికలాంగులకు సంబంధించిన సహాయ కార్యక్రమా లలో పాలుపంచుకుంటోంది.

## ఐక్యఉపాధ్యాయ

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 200.00 |
| 2 సం॥ల చందా | రూ. 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | |
|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. 15,000.00 |




ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ తలపెట్టిన "రణభేరి" రాష్ట్రస్థాయి బహిరంగ సభ సెప్టెంబర్ 25న గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆవరణలో జరిగింది. రణభేరి సభకు హాజరయ్యేందుకు రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిమంది ఉపాధ్యాయులు కదం తొక్కారు. గుంటూరు నగరమంతా యుటియఫ్ అరుణ పతాకాలతో ఎరుపెక్కింది.

ముందుగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్. ప్రసాద్, పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి, పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, రాష్ట్ర ఏపి జెఏసి చైర్మన్ విద్యాసాగర్ రణభేరి మ్రోగించి సదస్సు ప్రారంభించారు. 'విద్యారంగాన్ని కాపాడుకుందాం', 'రాజ్యాంగ విలువలు కాపాడుకుందాం', 'ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించు కుందాం', 'ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలు పరిష్కరించాలి', 'పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి' అంటూ అడుగడుగునా నినాదాలు మార్మోగాయి.



## రణమా – శరణమా?

రణభేరి సభకు అధ్యక్షత వహించిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ప్రారంభోన్యాసం చేస్తూ ప్రపంచ బ్యాంకు ఒప్పందంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న సాల్ట్ పథకము ప్రభుత్వరంగ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందం ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని, భారతదేశంలో ఉప్పు మీద పన్నుని వ్యతిరేకిస్తూ ఆనాడు గాంధీజీ ఎలా సత్యాగ్రహ ఆందోళన చేశారో, ఈనాడు ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ సాల్ట్ పథకాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టాలన్నారు. పాఠశాలల్లో పూర్తి సమయాన్ని బోధన కేటాయిస్తూ, బోధనేతర పనులకి స్వస్తి చెప్పేందుకే రణభేరి మ్రోగిస్తున్నామన్నారు. గత నాలుగు రోజులుగా రాష్ట్రాన్ని వరుణుడు వణికిస్తూ మన సభకు ఆటంకం కలిగించేందుకు ప్రయత్నించాడని, కాని ఈ రోజు మన సభకు ఆటంకం కలిగించకుండా జయప్రదం చేయడానికి ఎర్ర జెండాను పట్టుకుని సూర్యుడు వచ్చాడని చమత్కరించారు.

పెన్షన్ అనేది ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే భిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అని గతంలోనే సుప్రీంకోర్టు తీర్పిచ్చిందని, కాని ఈ ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షన్ లేకుండా చేయాలని చూస్తున్నదని అన్నారు. 2008,1998 ఎం.టి.ఎస్. టీచర్లను రెగ్యులర్ చేయాలని వారి సర్వీసును కూడా 62 ఏళ్లకు పెంచాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను తొమ్మిది కేటగిరీలుగా మార్చి విద్యార్థులను అయోమయాన్ని గురి చేయడం వల్ల ప్రభుత్వ పాఠశాల్లో చేరే విద్యార్థుల సంఖ్య రోజు రోజుకి తగ్గిపోతోందన్నారు. ప్రభుత్వం ఇదే వైఖరి కొనసాగిస్తే భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.

యుటిఎఫ్ చేసే పోరాటాలన్నీ కేవలం ఉపాధ్యాయుల కోసమే కాదని సమాజంలో పేద పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించడం కోసమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునేందుకు, హక్కుల సాధనకు రణమా? శరణమా అంటే తాము రణానికే సిద్ధమన్నారు.

రాష్ట్రంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ కాక నలుగురు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఐదుగురు పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఉన్నారని ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యా, కార్మిక, మహిళా సమస్యల పరిష్కారాల్లో, పోరాటాలు, ఉద్యమాలలో వీరి పాత్ర ఎక్కడా అని ప్రశ్నించారు. అధికారులు నిర్బంధం చేస్తే కాదు, స్వచ్ఛందంగా పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైతే ఒక గంట అదనంగా పని చేస్తామని చెప్పారు. మాటమాటికి పాలసీలు మారుస్తూ, ఉపాధ్యాయులపై పని భారాన్ని నెడుతున్న అధికారులు పాఠశాలలకు వచ్చి ఒక వారం రోజులు తరగతుల్లో పాఠం చెప్పి అప్పుడు మాట్లాడాలని హితవు పలికారు.



## చంద్రబాబు మారలేదు :

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి రణభేరి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఒక్క ప్రక్క సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం కావాలని పట్టించు కోకుండా కార్పొరేట్లకు కారుచౌకగా సమాజ ఆస్తులను కట్టబెట్టేందుకు శాసనమండలిలో తీర్మానాలు చేస్తోందన్నారు. పిపిపి విధానము ద్వారా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తోందన్నారు. తమ

రక్తాన్ని, ప్రాణాలను అర్పించి కార్మికులు ఎనిమిది గంటల పని విధానాల్ని అమల్లో తెచ్చుకుంటే, దాన్ని 10 గంటలకు మారుస్తూ, మహిళలు రాత్రి వేళల్లో సైతం పనిచేసే బిల్లులు తీసుకొచ్చారు అన్నారు.

జూలై 2023 నుంచి కొత్త పిఆర్‌సి కమిటీ వేయాల్సి ఉండగా ఈ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అన్నారు.గత ఎన్నికలో ఉద్యోగ ఉపా ధ్యాయులు తనకు పెద్ద సంఖ్యలో ఓట్లు వేశారని కడుపు నిండి పోయిందని చంద్రబాబు నాయుడే స్వయంగా ప్రకటించారని, అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 15 నెలలు కావస్తున్నా ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు ఒక్కటీ పరిష్కరించలేదన్నారు. చంద్రబాబు నాయుడు కడుపు నిండితే సరిపోతుందా? ఉద్యోగ ఉపాధ్యాయుల కడుపు నిండనవసరం లేదా?అని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు మారిన మనిషి అని, ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉంటారని అనుకున్నామని, కానీ చంద్రబాబు మారని మనిషేనని ఆయన ఎద్దేవా చేశారు.

ఉపాధ్యాయులు ఆర్థికంగా, మానసికంగా ప్రశాంతంగా ఉండి బోధన చేసినప్పుడే తరగతి గదిలో మంచి బోధనతో మంచి పౌరులు తయారవు తారని కొఠారి కమిషన్ ఏనాడో చెప్పిందన్నారు. ఈరోజు ప్రభుత్వం ఉపాధ్యాయులకు తమ వైఖరితో ఆర్థిక, మానసిక ప్రశాంతత లేకుండా చేస్తోందన్నారు. పిఆర్‌సి, డి.ఏ.లు, ఐ.ఆర్, ఇతర విద్యారంగ సమస్యల గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు ప్రాతినిధ్యం చేసినా స్పందన లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులలో ఉద్యమ స్ఫూర్తిని మరింత రగిలించి మన సమస్యలు సాధించు కుందాం అన్నారు. 'పోరాడితే పోయేది లేదని బానిస సంకెళ్లు తప్ప' అనే నినాదం యుటిఎఫ్ పోరాటానికి ఎప్పుడు ఊతమేనన్నారు.

## సాంకేతికత ఉపాధ్యాయుడికి సాటిరాదు



మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పెన్షన్ ప్రభుత్వాల బిక్ష కాదని ఉద్యోగుల హక్కు అని 1980ల్లోనే సుప్రీంకోర్టు జస్టిస్ చంద్రచూడ్ తేల్చి చెప్పారన్నారు. 2020లో వచ్చిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ప్రభుత్వ విద్యను ప్రైవేటు పరం చేసేలా ఉందన్నారు. అందుకే కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం లేదన్నారు. కానీ మన రాష్ట్రంలో గత ప్రభుత్వం అందరికంటే ముందు అత్యుత్సా హంతో అమలు చేసి విద్యా వ్యవస్థను పాడుచేసిందన్నారు. జీవో నెంబర్ 117 ప్రవేశపెట్టి గత ప్రభుత్వం మూడు కిలోమీటర్ల లోపు ఉన్న 3,4,5 తరగతులను సమీప హైస్కూళ్ళలలో కలిపేందుకు రంగం సిద్ధం చేసినప్పుడు పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా తాము రాష్ట్రమంతా బడి కోసం బస్సు యాత్ర చేపట్టామని దాని పర్యావసానమే ఆ నిబంధనను ఒక కిలోమీటర్ లోపుకి ప్రభుత్వం కుదించిందని లక్ష్మణరావు పేర్కొన్నారు. అక్టోబర్ ఐదు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సాన్ని పురస్కరించుకొని యునెస్కో ఇటీవల ఒక ప్రకటన విడుదల చేసింది అన్నారు.

ఏఐ, గూగుల్,ఇతర సాంకేతికత ఎన్నటికీ బోధనలో ఉపాధ్యా యుల సాటి రావని పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు ఎప్పుడూ కార్పొరేటీకరణ, వ్యాపార దృక్పథం, కమ్యూనైజేషన్ చేసేందుకు ప్రయత్నిస్తాయని ఇటీవల ఐఎంఎఫ్ ప్రభావంతో బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక ఏమయ్యాయో మనం చూసామన్నారు. ప్రాథమిక స్థాయిలో తెలుగు మాధ్యమంలో బోధన ఉండాలన్నారు. ప్రతి వ్యక్తి మీద అంతర్జాతీయ పరిణామాల ప్రభావం ఉంటుందని వాటి గురించి మనం విస్తృతంగా తెలుసుకోవాలన్నారు. ఇటీవల ట్రంప్ నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్‌లో రొయ్యల రైతాంగానికి, పరిశ్రమలకి దాదాపు 20 వేల కోట్ల మేర నష్టం వాటిల్లబోతోం దన్నారు. 2003లో ఉద్యోగ అర్హతలు సాధించి 2004 సెప్టెంబర్ తర్వాత ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు పాతపెన్షన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 విడుదల చేసింద న్నారు. దీని మేరకు చాలా రాష్ట్రాలు వీరికి ఓపీఎస్ అమలు చేస్తున్నాయని, కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీరికి ఇంకా సిపిఎస్ అమలు చేయటం ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు.

పెన్షనర్లకు పి ఆర్ సి లు, డి ఏ లు పెరిగినప్పుడు వారి పెన్షన్ పెరగకుండా ఇటీవల కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ప్రస్తుతానికి ఇది అమలు చేయనని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ పెన్షన్ తీసుకుంటున్న ఓ.పి.ఎస్. ఉద్యోగులకి ఇది ఎప్పటికైనా ప్రమాదమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రణభేరి కార్యక్రమం లో ఉపాధ్యాయ నేతలు లేవనెత్తిన సమస్యలు పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు.



## ఉద్యోగుల సమస్యలపై పోరాటానికి సిద్ధం :

జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ కేవలం ఆర్థిక సమస్యలే కాకుండా విద్యా విధానాన్ని బలోపేతం చేయాలి, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి అనే డిమాండ్ తో రణభేరి కార్యక్రమాన్ని చేపట్టిన యుటిఎఫ్ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల మొండి వైఖరితో వ్యవహరిస్తోందని వాటి సాధన కోసం యుటిఎఫ్ చేసే అన్ని ఆందోళన కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుంద న్నారు. ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా ఇంతవరకు పిఆర్‌సి కమిటీ వేయలేకపోవటం దారుణం అన్నారు. 2023 జూలై నుంచి 12వ పిఆర్‌సి కమిటీ వేయాలని, ఉద్యోగులకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతోందన్నారు. గతంలో ప్రభుత్వాలు డిఏలు ఏ సంఘాలు అడక్కుండానే సమయానికి ఇచ్చేసేవని, ఇప్పుడు వాటికోసం కూడా ఉద్యమాలు, పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.

నెల నెలా ప్రీమియం చెల్లిస్తున్నా హెల్త్ కార్డుల ద్వారా ఉద్యో గులకు సరైన వైద్య సేవలు అందట్లేదని ప్రభుత్వం ఈ విషయంలో కూడా చాలా నిర్లక్ష్యం వ్యవహరిస్తోందన్నారు. కేరళ, రాజస్థాన్, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఇన్సూరెన్స్ వైద్య సేవలు చాలా చక్కగా అందుతున్నాయి అన్నారు. వాళ్లు కూడా ఇంతే

ప్రీమియం చెల్లిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ రాష్ట్రంలో కూడా ఇన్సూరెన్స్ ద్వారా వైద్య సేవలు అందిస్తే 12 లక్షల మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు కలిసి 40 లక్షల మందికి మంచి వైద్య సేవలు అందుతాయి అన్నారు. ఉద్యోగులు జమ చేసిన వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వం తమ దగ్గర పెట్టుకుని చిన్న మొత్తాల్లో చెల్లించాల్సి వచ్చిన జిపిఎఫ్, ఏపిజిఎల్ఐ వంటివి చెల్లింపులో ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. దీనిపైనా ఉద్యోగ ఉపాధ్యాయులు గట్టిగా స్పందించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ ముందు ఉద్యోగాలు పొంది తర్వాత అపాయింట్ అయిన 11 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్రం మెమో నెంబర్ 57 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఓ పి ఎస్ ఇవ్వాలని, వాటిని ఇప్పించి తీరుతామని చెప్పారు. ఇవాళ రాష్ట్రంలో 120 గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు ఉండగా వాటిలో 90 శాతం సంఘాలు జేఏసీలో సభ్యులుగా ఉన్నాయన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రస్తుతం రాష్ట్ర జేఏసీకి సెక్రటరీ జనరల్‌గా ఉన్నారని, అక్టోబర్ చివరిలో తామంతా కలిసి జేఏసీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకటిస్తామన్నారు. కార్మికులను ఇబ్బంది పెట్టే కొత్త చట్టాలు 'అదనపు పని గంటలు' వాటిపైనా స్పందిస్తామన్నారు. ఉద్యోగులపట్ల ప్రభుత్వ ఆలోచన విధానాన్ని మార్చడానికి మనమందరం నడుం కట్టాలన్నారు.

### సమస్యలు పరిష్కరించకుంటే తీవ్ర ఉద్యమమే :



గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు దగ్గర 1750 కోట్లు అప్పు తెచ్చి దానిలో భాగంగా సాల్ట్ పథకాన్ని ప్రవేశపెట్టి జీవో నెంబర్ 117 అమలుచేసి ప్రాథమిక విద్యారంగాన్ని విధ్వంసం చేసిందన్నారు. మూడు రకాలుగా ఉండే పాఠశాలలను ఆరు రకాలుగా మార్చేసింది అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను పేర్కొంటూ కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసిందని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లిపోయారని శ్వేత పత్రంలో ప్రస్తుత ప్రభుత్వం తెల్చిందన్నారు. తాము విద్యారంగాన్ని పటిష్టం చేస్తామని, గత ప్రభుత్వ నష్టాలను భర్తీ చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం పేరుకుందని చెప్పారు.

జీవో నెంబర్ 117 రద్దుచేసి జీవో నెంబర్ 21 తీసుకొచ్చిందన్నారు. ఈ కొత్త జీవో 'కొత్త సీసాలో పాతసారా' అని ఆయన ఉద్ఘాటించారు. సాల్ట్ పథకాన్ని కొనసాగించడంతోపాటు ఈ ప్రభుత్వం ... గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పాఠశాలలను 9 పాఠశాలలుగా మార్చేసిందన్నారు. ఎంతో అట్టహాసంగా ఏర్పాటుచేసిన 9,600మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పిందన్నారు. కానీ కనీసం పదిహేను వందల పాఠశాలలో కూడా ఐదు తరగతులకు ఐదుగురు టీచర్లను నియమించలేదన్నారు.

ఈ ప్రభుత్వం రికార్డుల కోసం చేపడుతున్న మెగాపిటీఎం సదస్సులు, యోగా కార్యక్రమాలు, గ్రీన్ పాస్పోర్ట్ లు వంటి బోధనేతల కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మరింత పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో పది లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గితే ఈ ప్రభుత్వ హయాంలో ఒక ఏడాదిలోనే మూడు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు తరలిపోయారన్నారు. ఒకప్పుడు మన రాష్ట్రంలో ప్రైవేట్ రంగం కంటే ప్రభుత్వ రంగంలో చదివే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేదని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువమంది విద్యార్థులు ఉండే మొదటి మూడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉండే దని, ఇప్పుడు అది కాస్తా పోయి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకంటే ప్రైవేటు పాఠశాలలో ఉండే విద్యార్థుల సంఖ్య పెరిగిపోయిందన్నారు. ప్రస్తుతం అవలంబిస్తున్న అసెస్‌మెంట్ బేస్డ్ పరీక్షల వల్ల బోధన సమయం తగ్గిపోవడం తప్ప, విద్యార్థులకు ఏమాత్రం ప్రయోజనం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాతీరు ఇలాగే కొనసాగితే రానున్న 5 ఏళ్లలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు అక్కడ అక్కడా మాత్రమే కనిపిస్తాయి అన్నారు. రాష్ట్రాన్ని ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 ప్రకటిస్తూ విద్యా విధానం మాత్రం తిరోగమనంలో ఉంది. విద్యామంత్రి తక్షణం స్పందించి తమ విద్యా విధానం ఏమిటో చెప్పాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం ఉంటుందా? లేక ప్రపంచ బ్యాంకు షరతులతో సాల్ట్ పథకం ప్రకారమే నడుస్తుందా? లేదా ముఖ్యమంత్రి 2047 విజన్ ప్రకారం ఉంటుందా? అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ నూతన విద్యా విధానంలో పాఠశాలలను వేగంగా ప్రైవేటీకరణ చేయాలని ఒక మాట ఉందని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం దాన్నే అమలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. అందుకే 2020లో ప్రభుత్వ పాఠశాలల్లో 46 లక్షల మంది విద్యార్థులు ఉంటే అది కాస్తా ఇప్పుడు 30 లక్షలకి పడిపోయింది అన్నారు. రాష్ట్రంలో చాలా పాఠశాలల్లో నాడు నేడు పనుల్లో భాగంగా పాఠశాల భవనాలు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. వాటిని పూర్తి చేయడానికి 1802 కోట్లు రూపాయలు ఖర్చవుతుందని ఈ ప్రభుత్వం అంచనాలు వేసింది అన్నారు. వాటిని పిపిపి పద్ధతిలో దాతలతో చేయిస్తానని ప్రభుత్వం అంటోందని అవి ఎప్పుడు మొదలు పెడతారు, ఎప్పటికీ పూర్తవుతాయని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వానికి విద్యా విషయాల పట్ల ఇంత ఉదాసీన వైఖరి పనికిరాదన్నారు. రాష్ట్ర యుటిఎఫ్ సంఘం తీసుకున్న నిర్ణయాలు డిమాండ్లను ఈ సభ ద్వారా ప్రభుత్వం ముందుంచారు.

ప్రభుత్వం పిఆర్‌సి కమిషన్ ఎప్పుడు వేస్తారు? విద్యాశాఖ అధికారులకు వెంటనే చెప్పాలి. ఈ దసరాకి డి.ఏ.లు ఇస్తారా? ఉపాధ్యాయ, ఉద్యోగుల బకాయిలు, సరెండర్ లీవులు ఎప్పటి లోగా చెల్లిస్తారు? పెన్షనర్లకు రావలసిన గ్రాట్యుటీ, ఇతర అలవెన్స్‌లు ఎప్పుడులోగా చెల్లిస్తారు, ఎన్నికల ముందు 10,117మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారు,కానీ మూడువేల పైచిలుకు మాత్రమే చేశారు మిగతా వారిని ఎప్పటిలోగా పర్మినెంట్ చేస్తారు చెప్పాలి. కోవిడ్ లో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలి. దాదాపు వెయ్యి కుటుంబాలు దీని కోసం ఎదురుచూస్తున్నాయి. సాంకేతిక అడ్డంకులు తొలగించి వారికి వెంటనే ఉద్యోగాలు ఇప్పించాలి. విద్యాశాఖ పై అసలు ప్రభుత్వ వైఖరి ఏమిటనేది స్పష్టంగా ప్రకటించాలి. ప్లస్ టు హై స్కూల్స్ పరిధిలోని ఉంచి బలోపేతం చేయాలి. దానికి అర్హులైన ఉపాధ్యాయులను ప్రమోషన్ ద్వారా బోధకులుగా నియమించాలి. మోడల్ స్కూల్స్ టీచర్లకు ఎప్పుడు మోక్షం కల్పిస్తారో చెప్పాలి.

రాష్ట్రంలో ఉన్న 9600 మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వం చెప్పినట్లు 5 తరగతులకు, ఐదుగురు ఉపాధ్యాయులు ఎప్పటిలోగా పూర్తిస్థాయిలో నియమిస్తారో చెప్పాలి. 1998,2008 ఎం టి ఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి. అంతర్ జిల్లాల బదిలీ కోసం అప్లై చేసుకున్న టీచర్లు అందరికీ బదిలీల అవకాశం కల్పించాలి. అన్ని మేనేజ్మెంట్లో పనిచేసే ఉపాధ్యాయులకు అర్హతలు ఎంఈఓ, డివైఈవో, డీఈవోగా నియమించేందుకు కామన్ సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయించడం ప్రభుత్వ వైఖరి ఏమిటి? అక్టోబర్ 3న జరిగే క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ ప్రయోజనాల కోసం, విద్యారంగ మార్పుల కోసం ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసు కోబోతోంది? వీటిపై ప్రభుత్వం స్పష్టంగా స్పందించకుండా ఉదాసీన వైఖరి ఇంకా కొనసాగిస్తే పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. ఈ ప్రభుత్వం ఎలా అధికారంలోకి వచ్చిందో ఒకసారి ఆలోచించు కోవాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ నెలలోపాఠశాల, మండల, తాలూకా, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాల్ని ఉధృతం చేస్తామన్నారు. రణభేరి హోరు ప్రభుత్వం చెవులు..... దాకా తీసుకెళ్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో సంఘం కార్యదర్శి టీవీ రమణ, రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షులు జి. ప్రభుదాస్, యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఎ.ఎన్.కుసుమ కుమారి, కోశాధికారి ఆర్. మోహనరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు, 26 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వేలాదిమంది కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కనుమరుగయ్యే

**సెలవు.. ఇక సెలవు అంటున్న ఉత్తరాల ఎర్ర డబ్బా...**

దశాబ్దాలుగా నిస్వార్థంగా నిశ్శబ్దంగా నిశ్చలంగా విశ్వసనీయంగా సేవలు అందించిన భావోద్వేగాల నేస్తం ఇక కనిపించదు. మన ముత్తాతలు, తాతలు, నాన్నల కాలం నాటినుంచి మన ఇళ్లకు దగ్గరలోనో, వీధి చివర్ల లోనో,పోస్ట్ ఆఫీస్ దగ్గర అభిమానంతో ఎదురు చూసిన నెచ్చెలి. ప్రేమలు ఆత్మీయత తో కూడిన వార్తలు మోసుకొస్తూ, తీసుకు వెళ్తూ సంధాన కర్తగా, సేవలు అందించిన స్నేహశీలి . ఆశల కబుర్లు మోసుకు వచ్చి మనస్సుల్లో సంతోషాల పంచిన మిత్రుడు నేను.. ఇక కనిపించను అంటే ఎలా ఉంటుందో ఊహించటం కష్టం. అది తెలియని, చెప్పలేని బాధ. ఒకటా, రెండా చెప్పటానికి...

సుదూర తీరాలలో ఉన్న బంధువు లు, మిత్రులకు మన ఇంటిల్లిపాది విషయాలను మోసుకు వెళ్ళింది. అలాగే తీసుకు వచ్చింది. శుభవార్తలు, పెళ్లి శుభలేఖలు, పరీక్షా ఫలితాలు, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగం వచ్చిం దనే తియ్యని కబురు ఇలా ఎన్నో మోసిన సమ్మోహన పెట్టె ..ఎర్ర డబ్బా..కాదు కాదు..మన జీవనంకు లింకే.. కదా... ప్రేమికులకు హృదయ స్పందన... సరిహద్దు సైనికులకు తమ వారి నుంచి వచ్చే ఒక శ్వాస అయింది కదా. అప్పుడప్పుడు కన్నీటి వార్తలను కూడా దిగమింగి చేర్చింది. ఒక్కసారి చేతి ముని వేళ్ళతో తనలో జార విడిచిన తరువాత, తిరుగు సమాధానం వచ్చే వరకు వేచి చూడని వారు ఉ ఒడరు కదాలి

బాబూ వీధి మూలన ఉన్న డబ్బాలో ఈ ఉత్తరం కాస్త వేసి రామ్మా ..అల్లుడు దగ్గర నుంచి ఉత్తరం ఏమైనా వచ్చిందా... అబ్బాయి ఏమన్నా ఉత్తరం రాశాడా..ఈ మాటలు పాత సినిమాల్లోనే వినిపిస్తాయి. కనిపి స్తాయి. అంతే కదా.

ఇక ఆకాశవాణి, దూరదర్శన్, దిన, వార పత్రికలు అన్నీ తమ శ్రోతలు, ప్రేక్షకులు, పాఠకులకు కూడా జాబులు.. జవాబులు కార్యక్రమాలు, శ్రోతల ఉత్తరాలు వంటి శీర్షికలుకు పేర్లు మార్చుకోక తప్పదు మరి.

కాలం మారి కార్డు, ఇన్‌లాండ్ లెటర్, కవర్ అన్నీ మాయం. ఇవి లేకపోతే ఇక అవి వేసే ఎర్ర డబ్బా అవసరం పోయింది. అంతే ఇప్పుడు ఈ డబ్బా మాయం. మనము మరచిపోవటం కష్టమే. ఎందుకంటే ఇది మన హృదయ స్పందనగా ఉండేది కదా...లోహపు పెట్టే కానీ మనిషి తనం నింపుకున్నది. పైగా అందరి కష్టసుఖాలు, సంతోషాలు, అభిప్రాయాలు అత్యంత గోప్యంగా మోసిన పెట్టె . మామూలిది కాదు.. కవుల కలాల్లో, సినిమాల్లో, సాహిత్యంలో భాగమైంది కదా. ఇక అన్నీ పోస్ట్ చేయని ఉత్తరాలే.. జీవన ప్రయాణంలో భాగమైన పెట్టే కదా...ఎలా మరచి పోగలం.. సాధ్యమా.. సెప్టెంబర్ ఒకటి నుంచి కంటికి కనిపించక పోవచ్చు కానీ మన తరం జీవించినంత కాలం మన హృదయాల్లో మాత్రం పదిలం కదా.లి

ఏ సృజన శీలి సృష్టించారో తెలియదు కానీ...చుక్క నీరు లోపలికి పోదు. గాలివాన కదపలేదు. కుంభవృష్టి అయినా, జోరు వర్షం అయినా, ముసురు పట్టినా, కొద్దిచెమ్మ కూడా తగల నివ్వదు. తల్లి సంకన చంటిపిల్లలు ను పెట్టుకుని కాపాడినట్లు చూస్తుంది. గాలికి బెదరదు.ఎగరదు. దానిలో కార్డు, ఇన్లాండ్ లెటర్, కవర్ వేయటం ఒక సరదా. వాటిని తీస్తున్నప్పుడు చూడటం అదో సరదా.

**– టి. శ్రీనివాసరావు,** ప్రకాశం జిల్లా (ఫేస్ బుక్ పోస్టింగ్)

# ఉప్పు (సాల్ట్) పేరేదైనా ప్రమాదమే...



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

ఆహార పదార్థాలలో అన్నివేసి చూడు నన్నేసి చూడు అంటుందంట ఉప్పు. ఉప్పు యొక్క రసాయన నామం సోడియం క్లోరైడ్. ఏ ఉప్పు అయినా మితంకాకపోతే ప్రమాదమే. ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు...అని ఆనాడే వేమన చెప్పారు. మీ ఉప్పులో అయోడిన్ ఉందా అని వ్యాపార ప్రకటన. ఈ వ్యాపార ప్రకటనలు కార్పొరేట్లకు, వ్యాపార సంస్థలకు లాభం తప్ప మనకేం పెద్ద లాభమేమి లేదు. ఆ మాటకొస్తే ఉప్పులో మాత్రమే కాదు కాయలు, పండ్లు, చేపలు, గుడ్లలో కూడా అయోడిన్ ఉంటుంది.

ఏ మాటలు వెనక ఏ అర్థముందో తెలుసుకోకపోతే పదే పదే మోసపోతాము అని చెప్పిన సామాజిక తత్వవేత్త పదాల్ని మరొకసారి గుర్తుకు తెచ్చుకోవాలి.

**ఉప్పుపై పోరాటం :**

ఉప్పుని స్వేచ్ఛగా వాడుకుంటున్న ప్రజలపై ఉప్పు మీద పన్ను వేసి ఇబ్బంది పెట్టినటువంటి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 1930 మార్చి 12న మహాత్మా గాంధీ గారి నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం చేశారు. మహాత్మా గాంధీ గారు ఉప్పు పన్నుని కట్టవద్దని సహాయ నిరాకరణ చేయడంతో పాటు, ఉప్పును సొంతగా తయారు చేసుకొందాం అని పిలుపునివ్వడంతో పాటు తను వ్యక్తిగతంగా సబర్మతి ఆశ్రమం నుంచి దండి వరకు సముద్ర ఒడ్డున ప్రయాణం చేసి ప్రజలను చైతన్యం చేశారు. బ్రిటిష్ వాళ్ళని గడగడలాడించి ఉప్పు మీద పన్నుని రద్దు చేయించారు.

**ఉప్పుమడులు ధ్వంసం :**

సముద్రపు నీటిని చేనుకు మళ్లించి మడులు కట్టి నీటిని ఎండగడితే ఒక వారం రోజుల తర్వాత ఉప్పు ఏర్పడుతుంది. కాని, కొన్ని లక్షల ఎకరాల ఉప్పు మడులను, వ్యవసాయ భూమిని చేపల రొయ్యల సాగుల కోసం వినియోగిస్తున్నారు. ఇలా తయారైన రొయ్యలు 99% విదేశాలకు ఎగుమతి చేయడానికి మాత్రమే ఉప యోగిస్తున్నారు. ప్రారంభంలో లాభాల మీద లాభాలు వచ్చాయి. విపరీతంగా పంట దిగుబడి వచ్చింది. తరువాత రొయ్యలకు జబ్బులు రావటం, కౌంట్ తగ్గిపోవడం కొనసాగుతుంది. ఇప్పుడు ట్రంప్ పరిపాలనలో అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువులపై 50% సుంకాలు విధించారు. మన పాలకులు మౌనంగా ఉన్నారు. ట్రంపు మాత్రం రెచ్చిపోతున్నాడు. భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే 40% రొయ్యలు అమెరికాకే పోతున్నాయి. ఇప్పుడు ఈ సుంకాల వల్ల రొయ్యల రైతులు కుదేలు అవుతున్నారు. ఇప్పుడు రొయ్యలు పండించలేం ఉప్పుసాగు చేయలేం. పంట పొలాలు సాధ్యం కాదు. అందుకని ఉప్పు పోయే, పంట పోయే, రొయ్యబోయే... చౌడు భూములుగా మారిపోయాయి.

**ఉప్పు పథకం :**

విద్యారంగంలో 2021లో 5సంవత్సరాల కాలానికి ప్రపంచ బ్యాంక్‌తో సాల్ట్ పథకం (ఆంధ్ర సపోర్టింగ్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్) ఒప్పందం చేసుకుని 1860 కోట్ల రూపాయల అప్పు తీసుకున్నారు. ఈ పథక లక్ష్యం ఆంధ్ర రాష్ట్ర విద్యార్థిని అంతర్జాతీయ విద్యార్థిగా తయారు చేయడం, నాణ్యమైన విద్య అందించడం, పునాది విద్యను బలోపేతం చేయడం... లక్ష్యాలు బాగానే ఉన్నాయి. అసలు చిక్కంతా ఏమంటే ఈ సాల్టు పథకం వచ్చిన తర్వాతే నాణ్యమైన విద్య అందించే పాఠశాలలను కూడా గణాంకాలను, ఆన్ లైన్‌లో సమాచారాన్ని పంపించే పాఠశాలలుగా మార్చేశారు. విద్యకు బడ్జెట్‌లో కోత, విద్యార్థుల సంఖ్య తగ్గడం, పాఠశాలల సంఖ్య తగ్గడం, విద్యార్థుల్లో సామర్థ్యాలు బలహీనంగా మారిపోయాయి.

ప్రాథమిక పాఠశాలలను ఒకటి రెండు తరగతులుగా మార్చేసి 3,4,5 తరగతులను హైస్కూల్‌లోకి మార్చటం... అలాకాదు 3,4,5 తరగతులను వెనక్కి తెచ్చి మోడల్ ప్రైమరీ పాఠశాలను పెట్టడం, 3 రకాల పాఠశాలల స్థానంలో 6 రకాలు, 6 రకాల స్థానంలో 9 పాఠశాలలుగా మార్చు చేశారు.

నేను మా మేనమామ ఇంటి దగ్గర చదువుకున్నాను. నేను అన్నం తినే ప్రతి సందర్భంలోనూ మా మేనత్త మా మేనమామతో గొడవ పడుతూ ఉండేది. మొదట్లో అర్థమయ్యేది కాదు ఎందుకు వారిద్దరు గొడవ పడుతున్నారో. కొద్ది కాలం గడిచిన తర్వాత అర్థమైంది నన్ను ఆ ఇంట్లో భారంగా చూస్తున్నారని. ఇక ఇంట్లో ఉండటం ఇష్టం లేక హాస్టల్‌కి మారిపోయాను. ఇప్పుడు ఈ విషయాన్ని ఎందుకు చెప్పానంటే ఆంధ్ర రాష్ట్రంలో బడి-ఈడు కలిగిన పిల్లలు ఎక్కడ చదువుకోవాలనే దానిమీద ప్రపంచ బ్యాంకు అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు చర్చలు, సమావేశాలు నడుపుతూ ఉంటే ప్రభుత్వ బడిలో ఉన్న పిల్లలు ఒక స్థిర బడి కోసం ప్రైవేట్ పాఠశాలలవైపు వెళ్ళిపోతున్నారు. ఒకటి మాత్రం వాస్తవం పిల్లలు గత అకడమిక్ ఇయర్ కంటే ఈ అకాడమిక్ ఇయర్‌లో విద్యార్థులు తగ్గారు. ఇది ఒప్పుకు తీరాల్సిందే. అక్షరాలు చెప్పడం బదులు అంకెలు సాల్టు పథకానికి ఇవ్వటంగా విద్య మారిపోయింది.

**ఏమి చేయాలి :**

105 సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రవేశపెట్టిన ఉప్పు పన్నుకు వ్యతిరేకంగా ఐక్యంగా ప్రజానీకం పోరాడిన పద్ధతిలోనే నేడు ప్రభుత్వ పాఠశాలలను బతికించు కోవడం కోసం ప్రపంచ బ్యాంకు సాల్టు పథకాన్ని రద్దు చేయించుకునే ఒక సామాజిక పోరాటం చేయాలి.

ఉపాధ్యాయులను పిల్లలకు పాఠాలు చెప్పనివ్వకుండా చేస్తున్న ఈ సాల్ట్ పథకం ఇబ్బందుల్ని ప్రజానీకానికి, మేధావులకి, విద్యారంగ శ్రేయోభిలాషులకు విడమరిచి చెప్పి, దీనికి వ్యతిరేకంగా మరో ఉప్పు సత్యాగ్రహ పోరాటాన్ని చేయాలి.

లేకుంటే ఉప్పు బీపీని పెంచి, కిడ్నీలని పాడుచేసి, మనిషిని కనుమరుగు చేసినట్లే ఉప్పు పథకం ప్రభుత్వ బడిని బలహీనపరిచి ఉపాధ్యాయులను దొంగలుగా చిత్రీకరించి, పిల్లలకు అక్షరాలు రాకుండా చేసి, ప్రభుత్వ పాఠశాల వ్యవస్థని ప్రవేటు వైపు, తద్వారా కార్పొరేటీకరణ వైపు మరలించి ప్రభుత్వ బడిని కనుమరుగు చేస్తుంది.

(చిన్న కథ)

# పెద్ద మనసు



ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

అది కృష్ణా జిల్లా మైలవరం ఉన్నత పాఠశాల ఉదయం తొమ్మిది గంటలు కావొస్తోంది. ఇంతలో డివైఇఓ గారు స్కూల్ విజిట్‌కి వచ్చారు. కారులో నుంచి దిగుతూనే నేరుగా హెడ్ మాస్టారి గదిలోకి వెళ్లారు. ప్రార్ధన సమయం కదా మీరు కాసేపు ఇక్కడ ఉండండి నేను ప్రార్ధన పూర్తి అయ్యాక వస్తాను సార్ అంటూ హెడ్ మాస్టారు అసెంబ్లీకి వెళ్తుండగా నేనూ వస్తాను, అసెంబ్లీ అంటే నాకు కూడా ఇష్టం అంటూ డివైఇఓగారు అడుగులు వేశారు.

అందరు పిల్లలు అసెంబ్లీకి వచ్చేసినా హెడ్‌మాస్టారు ఎవరి కోసమో ఎదురు చూస్తున్నట్లుగా గేటు వేపు చూడసాగారు. ఆయన ఎవరికోసం ఎదురు చూస్తున్నారా అని ఆరా తీశారు డివైఇఓ గారు.

కాసేపయ్యాక ఒక అమ్మాయి తలకి స్కార్ఫ్ కట్టుకుని వస్తుండగా చూసి హెడ్‌మాస్టారి మొహంలో చిరునవ్వు కనబడింది. ఎందుకు ఆయన ఆ అమ్మాయి కోసం ఎదురు చూసారో డివైఇఓ గారికి అర్ధం కాలేదు. ప్రార్ధన అయ్యాక పిల్లలు అందరూ క్లాసులకి వెళ్ళాక హెచ్.ఎం. గారు ఎపుడు అయన రూమ్‌కి వస్తారా అని ఎదురు చూడసాగారు. హెడ్‌మాస్టారు రాగానే "ఎవరా పాప... ఈ ఊరి పెద్ద కూతురా... ఆమె రాకుండా అసెంబ్లీ నిర్వహిస్తే ఏమైనా సమస్యా.. వాళ్ళ వాళ్ళు ఏదైనా అంటారా.., అంటూ రకరకాలుగా ప్రశ్నించసాగారు. మీరు ఓపికగా వింటానంటే ఆ పాప గురించి చెప్తాను సార్ అన్నారు హెడ్‌మాస్టారు.

చెప్పండి అంటూ కుతూహలంగా చూసేసరికి "ఆ అమ్మాయి పేరు సుహాసిని. పదో తరగతి చదువుతోంది. ఇదే తరగతిలో సుమంత్ అనే అబ్బాయి కూడా చదువుతున్నాడు. ఇద్దరికి చదువులో పోటీ. పరీక్షల్లో ఫస్ట్, సెకండ్ కోసం పోటీ పడుతుంటారు.

ఒక రోజు ఈ అమ్మాయి ఇంటికెళ్లి అన్నం తినను అని గట్టిగా మారాం చేసిందంట. తల్లీ, తండ్రీ, ఇంట్లో వాళ్ళు ఎంత చెప్పినా వినలేదంట. నాన్నా నేను చెప్పిన పని చేస్తాను అని ఒట్టు పెడితేనే అన్నం ముట్టుకుంటాను అని ఒక మిష పెట్టిందట.

చిన్న పిల్ల కదా ఏ బొమ్మలో, పట్టు పరికిణి నో అడుగుతుందిలే అని అనుకుని పిల్ల తండ్రి వసంతరావు ఒట్టు పెట్టారంట. ఆ తర్వాతే అన్న తిన్నదట. తెల్లవారగానే తండ్రి నిద్ర లేస్తూనే చిట్టి తల్లీ ఈరోజు ఆదివారం కదా పదా అలా బజారు కెళ్ళొద్దాం నీకు కావాల్సింది కొనుక్కుందాం అని అన్నారు. నాకు ఏమి వద్దు నాన్నా! మీ మాట మీరు నిలబెట్టుకోండి ఇచ్చిన మాట తప్పకండి. ఒట్టు పెట్టారు మీరు అంది సుహాసిని.

సరే అమ్మా ఏమి చేయమంటావు చెప్పు నీ కోసం అన్నారు తండ్రి వసంతరావు.

"మన ఊరి వెంకన్న గుడిలో నాకు గుండు చేయించండి నాన్నా" అని అడిగింది సుహాసిని. వెంటనే ఆ తండ్రికి నోట మాట రాలేదు. "ఇదేం పిచ్చి కోరిక రా తల్లీ. నువ్వు ఆడపిల్లవి,అందరూ నిన్ను చూసి ఈర్ష్య పడేలా పొడవాటి రెండు జడలు. రేపొద్దున నువ్వు గుండుతో బడికి పోతే అందరూ నిన్ను వెక్కిరిస్తారు. వద్దు తల్లీ వద్దు. ఆ పని నేను చెయ్యను చెయ్యలేను అన్నాడు. నాన్నా మీరు నాకు ఒట్టు పెట్టారు. మన ఊరి కట్టుబాట్లు అని మీరే చెప్పారు. ఇప్పుడు ఇచ్చిన మాట తప్పుతారా మీరే. మీరు మాట తప్పితే నేను అన్నం ముట్టను" అంది సుహాసిని.

చేసేదిలేక బరువెక్కిన గుండెతో ఇచ్చిన మాట ఒకవైపు, కన్న కూతురు ఇంకోవైపు. మరో దారి లేక పిల్లని తీసుకెళ్లి గుండు చేయించాడా తండ్రి. ఎందుకు ఇలాంటి పిచ్చి కోరిక కోరుకుందో తెలియక జుట్టు దేముందిలే నెలా రెండు నెలల్లో వచ్చేస్తుంది పిల్ల అన్నం తినక పోతే బ్రతికేదేలా అనుకుని స్వాంతన పొందాడు.

అసలు విషయం ఏమై ఉంటుందో తెలుసుకుందామని పిల్లతో పాటుగా బడికి వచ్చాడు, వచ్చి జరిగిన విషయం అంతా చెప్పు కొచ్చాడు నాతో. ఆరా తియ్యమని.

ఆరోజు మధ్యాహ్నం సుహాసిని ని పిలిచి ఏమిటమ్మా ఇది అని అడిగాను అన్నారు హెడ్‌మాస్టారు. ఎందుకలా పిచ్చి పని చేసింది సార్ ఆ పిల్ల అని అడగసాగారు ఈ పెద్దమనుషులు.

ఆ అమ్మాయి చెప్పిన సమాధానం ఏమిటంటే క్లాస్‌లో తనతో పోటీపడి చదివే సుమంత్‌కి క్యాన్సర్ వచ్చింది. ట్రీట్‌మెంట్ కోసమని చాలా రోజులు బడికి రాలేదు. వచ్చాక జుట్టంతా ఊడిపోయి చాలా నీరసంగా కనపడ్డాడు. విషయం తెలియని పిల్లలందరూ గుండూ గుండూ అని ఏడిపించడంతో బడి మానేస్తానని ఏడ్చాడు.

పదవ తరగతిలో చదువు మానేస్తే అతని భవిష్యత్ పాడైపోతుంది. అదీగాక క్లాస్‌లో మరెవరు నాకు పోటీగా ఉంటారు. నేను కూడా గుండు చేయించుకుంటే అప్పుడు అతనిని ఎవ్వరూ ఏడిపించరుకదా. అప్పుడు బడి మానెయ్యడని, చదువులో కూడా పోటీ పడతాడని ఈ పని చేశాను మాస్టారు అనేసరికి నాకు కన్నీళ్లు ఆగలేదు. ఇంత చిన్న మనసులో ఎంత పెద్ద ఆదర్శం అనుకుని అలాంటి అమ్మాయిని కన్న తల్లి తండ్రులకంటే చదువు చెప్పే గురువులుగా మనం ఎంత ధన్యులం అనుకున్నాను.

ఆ అమ్మాయి చెప్పిన విషయం అంతా ఆ తల్లి తండ్రులని పిలిచి చెప్పగానే వాళ్ళు ఎంత పొంగిపోయారో మాటల్లో చెప్పలేను. ఇప్పుడు చెప్పండి ఇలాంటి పిల్లలు ఈ రోజుల్లో ఉండటం ఎంత ఆశ్చర్యం? వీళ్ళకోసం ఒక 5 నిమిషాలు అసెంబ్లీ లేటుగా నిర్వహిస్తే తప్పేమిటి సార్ అన్నారు హెడ్‌మాస్టారు.

విషయం అంతా విన్న డివైఇఓ గారు ఆ అమ్మాయిని అభినందించకుండా ఉండలేకపోయారు. వెంటనే క్లాస్‌కు వెళ్ళి సుహాసినిని మనస్ఫూర్తిగా అభినందించి మరో పాఠశాలకు బయలుదేరారు.

(యదార్ధ సంఘటనకు కథా రూపం.)

అలాంటి చిన్న పిల్లల పెద్ద మనసులకు నమస్సులు.



సెప్టెంబర్ 27 భగత్ సింగ్ జయంతి సందర్భంగా...

## యువతకు ఆదర్శం

# షహీద్ భగత్ సింగ్

భగత్ సింగ్...
ఒక మండే అగ్నిగోళం...
జ్వలించే నిప్పు కణిక...
రెపరెపలాడే విప్లవ పతాక..

**భగత్ సింగ్......** ఆ పేరు వింటేనే ప్రతి భారతీయుడి రోమాలు నిక్కబొడుచుకుంటాయి. భారత స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు పోరాడారు. వారందరిలో భగత్ సింగ్ ప్రత్యేకం. ఉరి తీసే చివరి క్షణంలో కూడా **"నన్ను ఉరికంబం నుంచి తప్పించడానికి మీరు పడుతున్న తపనకు ఒక కొడుకుగా సంతోషపడతానేమో... కానీ, ఒక భారతీయుడిగా సిగ్గుపడుతున్నాను"** అని తన తండ్రికి లేఖ రాసిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్. దేశ స్వాతంత్ర పోరాటంలో అనేకమంది ఉద్యమకారులు ఈ దేశానికి కొన్ని పరిమితులతో కూడిన స్వాతంత్ర్యం వస్తే చాలనుకున్నారు. కానీ, భగత్ సింగ్ మాత్రం సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలనుకున్నాడు. కుల,మత, జాతి, వర్గ, వర్ణ వివక్ష లేని, మతాల పేరుతో కొట్టుకు చావని, పేదరికంతో అలమటించని, దోపిడీ లేని సమ సమాజం కావాలనుకున్నాడు. అందుకే **"ఇంక్విలాబ్ జిందాబాద్"** అని నినదించాడు.

**"ఈ దేశం కోసం జీవించడాన్ని ఎంత ప్రేమిస్తానో, మరణించడాన్ని అంతే ప్రేమిస్తానన్న"** భగత్ సింగ్ తన చివరి మాటగా **"మీ బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు బ్రతికున్న భగత్ సింగ్ కన్నా చనిపోయిన భగత్ సింగ్ మరింత ప్రమాదకారి"** అంటాడు. అంటే మీరు నన్ను చంపవచ్చు, కానీ, నా ఆశయాలను చంపలేరు. ఈ దేశ యువతలో నేను పుట్టించిన, రగిల్చిన స్వతంత్ర కాంక్షను చంపలేరు. నా ఆశయాల సాధనకై లక్షలాది భగత్ సింగ్ లు పుట్టుకొస్తారు అని. అందుకే నేటి యువత భగత్ సింగ్ ఆకాంక్షించిన వివక్ష లేని, మతమౌఢ్యం లేని, పేదరికం లేని సమ సమాజం వైపు, సామ్యవాద సమాజం వైపు అడుగులు వేయాలి.



**కె. కమల్ కుమార్**
**యుటియఫ్ ఏలూరు జిల్లా కార్యదర్శి**

కానీ ఈనాటి సమాజంలో యువత అనేక అవలక్షణాలకు కేంద్రంగా మారుతుంది. తమ శక్తి సామర్థ్యాలను తాము తెలుసుకోక హింస, అసూయ, ద్వేషం, మాదక ద్రవ్యాలకు, సోషల్ మీడియాకు బానిసగా మారడం, అవినీతిని ప్రోత్సహించడం, అక్రమాలను అనుకరించడం, బాధ్యతారాహిత్యంగా తయారు కావడం జరుగుతుంది. యువతకు సరైన మార్గం, ఉపాధి చూపలేని ఈ ప్రభుత్వాలే వారు వక్రమార్గం పట్టేందుకు కారణం. కేవలం పాలకుల నిర్లక్ష్య ధోరణి కారణంగానే ఉపాధి లేని, భద్రతలేని, అపనమ్మక జీవితాన్ని యువత జీవించాల్సి వస్తుంది. అంతులేని నిరాశ, నిస్పృహలు యువతను వెంటాడి తరుముతున్నాయి. వారికి ఒక లక్ష్యం లేకుండా చేసి వారిని అస్తిత్వం వైపు తీసుకు వెళ్తున్న ఈ పాలకులు దాన్ని కప్పి పుచ్చుకోవడానికి పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి యువత చెడిపోతుందని గగ్గోలు పెడుతున్నారు.

18 ఏళ్లకే భారత స్వాతంత్ర ఉద్యమానికి అంకితమై, **"నా మరణం మరింత మంది భారతీయుల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలిస్తే చాలు"** అని 23 ఏళ్ల చిరుప్రాయంలో ఉరికంభంపై చిరునవ్వుతో తృణప్రాయంగా ప్రాణాలు వదిలిన భగత్ సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దేశాభివృద్ధిలో తమ పాత్ర ఏమిటని యువత తమను తాము ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. పాలకులను నిలదీయాల్సిన అవసరం ఉంది. సాటి మనిషి కష్టంలో ఉంటే చలించిపోయే మానవత్వం, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, తిరగబడే తెగువ, దేశం పట్ల ప్రేమ, దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడేంత త్యాగం భగత్‌సింగ్ సొంతం. ఆయన బాటలో నేటి యువత సైతం అధ్యయనం, అంకితభావం, అభ్యుదయం, మతసామరస్యం వంటి లక్షణాలను వారి జీవితాల్లో ఇనుమడింప జేసుకోవాలి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను సమాజానికి ఉపయోగపడే వనరులుగా కాకుండా కార్పొరేట్ సంస్థలకు తక్కువ కూలికి పోయే మానవ వనరులుగా తయారు చేసే ప్రణాళికలు అవలంభిస్తున్నాయి. విద్యారంగ, ఆర్థిక రంగ సంస్కరణల పేరుతో నేడు కేంద్ర ప్రభుత్వం లోనూ రాష్ట్ర ప్రభుత్వంలోనూ అధికారంలో ఉన్న పాలక పక్షాలు ఈ దేశ యువత ఆలోచనలను మరింత మొద్దుబార్చేందుకు చూస్తు న్నాయి. ఎందుకంటే యువత వారి మేధస్సును మెరుగుపరచు కోవడం జరిగితే పాలక వర్గాలను ప్రశ్నిస్తారు. ఇది దోపిడీ వర్గాల పీఠాలకు ప్రమాదకరం.

అందులో భాగంగానే జాతీయ విద్యా విధానం 2020 అమలు చేయడం, ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లను తీసుకు రావడం, యూజీసీ గ్రాంట్‌లను రద్దు చేయడం లాంటి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి నియంతృత్వ చర్యలను ఎదుర్కోవడానికి భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత నిరంతరం సిద్ధంగా ఉండి తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి.

**యువతలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించే బృహత్తర బాధ్యత ఈ దేశంలో ఉన్న అభ్యుదయ వాదులు, కవులు, కళాకారులు, చరిత్రకారులు, ఉపాధ్యాయులు అందరి మీద ఉంది.** సమ సమాజాన్ని ఆకాంక్షించే వారందరూ కూడా ఆ దిశగా చైతన్యవంతం కావడం వల్ల మాత్రమే భగత్ సింగ్ కలలు కన్న సమ సమాజం సాకారం అవుతుంది.

# పోరాట దిశగా అడుగులు వేస్తున్న ఏపిజెఏసి

రాష్ట్ర పురోభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, అభివృద్ధి వంటి అంశాల్లో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అయితే వారి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ఏపీ జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ అన్నారు.

సెప్టెంబర్ 24న జరిగిన జెఏసి సెక్రటేరియేట్ సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగులు అనేక విధాల నష్టపోయారని, ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వానికి ఏడాదిన్నర కాలం సహకరించినప్పటికీ సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు.

గత ప్రభుత్వం రూ.27,000 కోట్ల బకాయిలు ఉంచిందని నూతన ప్రభుత్వం కొంత బకాయిలు చెల్లింపు జరిపినప్పటికి ఉద్యోగులకు సంబంధించిన సమస్యల్లో సింహభాగం అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు.

ప్రస్తుతం నాలుగు డి.ఏలు పెండింగ్‌లో ఉండగా తక్షణమే దసరా పండుగ సందర్భంగా కనీసం 2 డి.ఏ.లు ప్రకటించి ఉద్యోగులకు తాత్కాలిక ఉపశమనం కల్పించాలన్నారు.

జెఏసి సెక్రటరీ జనరల్ కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ 25 నెలల కాలం గడిచినప్పటికీ పి.ఆర్.సి కమిషనర్‌ని నియమించక పోవడం శోచనీయమని, ఇంతవరకు రాష్ట్ర చరిత్రలో ఇటువంటి సందర్భం తలెత్తలేదన్నారు. ఎప్పుడైనా పిఆర్సి ఫిట్మెంట్ కోసం పోరాడిన సందర్భాలు ఉన్నాయి, కానీ పిఆర్సి కమిటీ ఏర్పాటు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. హెల్త్ కార్డులతో సక్రమంగా వైద్యసేవలు అందట్లేదని దాని విషయంలోనూ 15 నెలల కాలం గడిచినప్పటికీ సేవలు సరైన విధంగా అందకపోవటం విచారకరమన్నారు.

ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి జెఏసి జరిపిన కృషి రిపోర్టు వివరించారు. ఇప్పటికే ప్రభుత్వానికి 15 నెలల గడువు ఇచ్చామని, ఇక పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ నెలాఖరులోగా జిల్లా, తాలూకా స్థాయిల్లో జెఏసి కమిటీల పున:వ్యవస్థీకరణ చేసి నవంబర్ నెల నుండి ఉద్యమ కార్యాచరణ చేపట్టేలా సెక్రటేరియట్ ముందు ప్రవేశ పెట్టిన ప్రతిపాదనను జెఏసి భాగస్వామ్య సంఘాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి.

### పని గంటల పెంపుకు జెఏసి వ్యతిరేకం

రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనికి బదులుగా 10 గంటల పని విధానం ప్రవేశ పెట్టడాన్ని, ముఖ్యంగా మహిళలు రాత్రి వేళల్లో సైతం పనిచేయాలని బిల్ ప్రవేశ పెట్టడాన్ని ఖండిస్తూ జెఏసి ఏకగ్రీవంగా తీర్మానించింది.

### జెఏసి చర్చించి ఆమోదించిన డిమాండ్లు :

- 12వ పి.ఆర్.సి కమిషనర్ ను వెంటనే నియమించాలి
- దసరా పండుగ సందర్భంగా 4 పెండింగ్ డిఏలు ప్రకటించాలి
- ఉద్యోగుల బకాయిలను వేగవంతంగా విడుదల చేయాలి.
- ఎంప్లాయిస్ హెల్త్ కార్డుల అమలులో ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి. నిర్ణీత కాలంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేసేలా చూడాలి.
- పెన్షనర్స్‌కు రావలసిన గ్రాట్యుటీ, ఎరండ్ లీవ్ ఎన్ కాష్మెంట్ జాప్యం లేకుండా చెల్లించాలి.
- పెన్షనర్స్‌కు తగ్గించిన అడిషనల్ క్వాంటం పెన్షన్ పునరుద్ధరించాలి.
- ప్రభుత్వం తెచ్చిన యాక్ట్ 30లో భాగంగా మిగిలిన 7వేలమంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. జూనియర్ కాలేజీలు, డిగ్రీ మరియు టెక్నికల్ కాలేజీలలో పనిచేస్తున్న 4500మంది కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యుల రైజ్ చేయాలి.
- 2004 ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన 11,500 మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.
- ఆర్.టి.సి. ఉద్యోగులకు ప్రమోషన్లు తదితర సమస్యలను పరిష్కరించాలి.
- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్లు కల్పించాలి.
- ప్రభుత్వ రంగ సంస్థలు గురుకుల పాఠశాలలు, 1998 మరియు 2008 డిఎస్‌సి మినిమమ్ టైంస్కేల్ టీచర్ల వయో పరిమితిని 62 సంవత్సరాలు పెంచాలి.
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలలో అర్హులుగా ప్రకటించాలి.
- కోవిడ్ సందర్భంగా మరణించిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలి.

×××××

# సీనియర్ టీచర్లకు TET టెన్షన్ భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

ఐదేళ్ళ తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులందరూ సర్వీసులో కొనసాగాలంటే తప్పనిసరిగా రెండేళ్ళలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (TET) ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్ కావాలని, ఐదేళ్ళ లోపు సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు కూడా ప్రమోషన్ కావాలంటే TET పాస్ కావాల్సిందేనంటూ సెప్టెంబర్ 1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. 2010 ఆగష్టు 23 ముందు నియామకమైన ఉపాధ్యాయుల్లో దాదాపు 25 లక్షల మంది టీచర్ల ఉద్యోగాలకు ప్రమాదం పొంచి ఉంది.

మైనారిటీ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయ నియామకాలకు TET అవసరమా? మైనారిటీ, మైనారిటీయేతర విద్యా సంస్థల్లో ప్రమోషన్ పొందడానికి టెట్ అవసరమా? అనే అంశాలపై ముంబాయి, మద్రాసు హైకోర్టులు ఇచ్చిన వేర్వేరు తీర్పులపై సుప్రీంకోర్టులో వేసిన సివిల్ అప్పీల్స్ అంజుమన్ ఇషాత్-ఎ- తాలీమ్ ట్రస్ట్ వర్సెస్ ద స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర అండ్ అదర్స్ (ఇవన్నీ మైనారిటీ విద్యా సంస్థలకు సంబంధించినవి). తమిళనాడులో స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్స్ నిరాకరించబడిన ఉపాధ్యాయులు NCTE నోటిఫికేషన్ నెం. 61-03/20/2010/NCTE/(N&S) తేదీ 23.08.2010ను సవాలు చేస్తూ వేసిన సివిల్ అప్పీల్స్). వీటిపై విచారణ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో అసలు వివాదం పక్కకు పోయి, మైనారిటీ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులకు TET అవసరమా లేదా అనే అంశంపై నిర్ణయం చేయకుండా ప్రధాన న్యాయ మూర్తితో కూడిన రాజ్యాంగ ధర్మాసనానికి సిఫారసు చేశారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్ కోసమే కాకుండా, సర్వీసులో కొనసాగాలంటే కూడా తప్పనిసరిగా TET పాస్ కావాలని చెప్తూనే రాజ్యాంగం ఆర్టికల్ 142 ప్రకారం మానవతా దృక్పథంతో ఐదేళ్ళలోపు సర్వీసు ఉన్న వారికి TET నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు, మిగిలిన వారికి TET పాస్ కావడానికి తీర్పు తేదీ నుండి రెండు సంవత్సరాలు సమయం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.



చావ రవి
ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ప్రధానకార్యదర్శి

### ఏమిటి వివాదం?

6 నుండి 14 సంవత్సరాల మధ్య వయసు పిల్లలందరికీ నాణ్యమైన ఉచిత విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం 2009 లో విద్యాహక్కు చట్టం (Act No.35/2009) చేసింది. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులందరికీ ఒకేరకమైన విద్యార్హతలు, ప్రమాణాలు ఉండాలని, కేంద్ర ప్రభుత్వంచేత అధికారం ఇవ్వబడిన అకడమిక్ అథారిటీ నిర్ణయించిన కనీస అర్హతలు ఉన్న వారు మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించబడాలని విద్యా హక్కు చట్టం సెక్షన్ 23(1)లో పేర్కొన్నది. ఈ చట్టం చేసేనాటికి కనీస విద్యార్హతలు లేని ఉపాధ్యాయులు ఉంటే వారు 5 సంవత్సరాలలో




సంబంధిత విద్యార్హతలు పొందాలని సెక్షన్ 23(2)లో నిర్దేశించింది. తదుపరి యాక్ట్ 24/2017 ద్వారా ఆ గడువును మరో 4 సం॥లు పొడిగించింది. ఆ గడువు 31.03.2019తో ముగిసింది.

ఉపాధ్యాయులకు కనీస విద్యార్హతలు నిర్ణయించే ప్రాధికార సంస్థగా NCTEని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ నెం. S.O.750(E) తేదీ 31.03.2010 ను విడుదల చేసింది. ఆ మేరకు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (NCTE) 23.08.2010న నోటిఫికేషన్ నెం. 61-03/20/2010/NCTE/(N&S) తేదీ 23.08.2010ను విడుదల చేసింది. ఆ నోటిఫికేషన్‌లో అకడమిక్ విద్యార్హతలతోపాటు ఉపాధ్యాయ అర్హతా పరీక్ష (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) ఉత్తీర్ణత కూడా తప్పనిసరి చేసింది.

పాఠశాలలను పూర్వ ప్రాథమిక, ప్రాథమిక, ప్రాథమికోన్నత, మాధ్యమిక/ఉన్నత, ఉన్నత మాధ్యమిక పాఠశాలలుగా వర్గీకరించి, ఆయా పాఠశాలల్లో నియమించబడే ఉపాధ్యాయులకు ఉండాల్సిన కనీస విద్యార్హతలను పేర్కొన్నది. విద్యాహక్కు చట్టం వర్తించే (1-8 తరగతులకు) ప్రాథమిక (1-5) పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకానికి ఇంటర్మీడియట్, డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, TET పేపర్ 1, ప్రాథమికోన్నత (6-8) పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకానికి డిగ్రీ, బిఈడి, TET పేపర్ 2 ఉత్తీర్ణత తప్పనిసరి చేసింది. NCTEనే TET సిలబసు, పరీక్షా విధానాన్ని నిర్దేశించింది. ఓపెన్ కేటగిరీ అభ్యర్థులకు 60%, ఓబిసిలకు (సి TETలో 55%), స్టేట్ TETలో 50%, ఎస్టీలకు 40% ఉత్తీర్ణత మార్కులుగా నిర్ణయించారు.

నిర్ణీత (అకడమిక్) విద్యార్హతలు లేకుండా నియామకమైన ఉపాధ్యాయులకు అర్హత పొందటానికి RTE act సెక్షన్ 23(2)లో ఇచ్చిన సడలింపు మేరకు NCTE మొదట 5 సంవత్సరాలు గడువు విధించింది. ఆ గడువును 2015 లో మరొక 4 సంవత్సరాలు పొడిగించింది. అయితే NCTE నోటిఫికేషన్ (23.08.2010)

నాటికి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు కూడా టెట్ పాస్ కావాలని NCTE ఎక్కడా చెప్పలేదు. అన్ ట్రైన్డ్, అన్ క్వాలిఫైడ్ టీచర్ల గురించి ఇచ్చిన గడువుగానే అందరూ భావించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2011లో విడుదల చేసిన టెట్ మార్గదర్శకాల ఉత్తర్వులు జిఒ 51 తేది 16.04.2011లోని పేరా 11లోనూ, తదుపరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015లో విడుదల చేసిన TET గైడ్‌లైన్స్ జిఒ 36 తేది 23.12.2015లోని పేరా 12 లోనూ 23 ఆగస్ట్ 2010 కి ముందు నియామకమైన ఉపాధ్యాయులు TET ఉత్తీర్ణత నుండి మినహాయించబడినారని స్పష్టంగా పేర్కొనబడింది. అంతేకాకుండా TET వ్రాయడానికి వయో పరిమితి 18-44 సంవత్సరాలుగా నిర్ణయించబడింది. అందుకే 2010 నాటికి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ప్రత్యక్ష నియామకం ద్వారా మరొక పోస్టుకు డియస్సీ/ టీఆర్టీ వ్రాయాలనుకున్నవారు మినహా ఎవరూ గత 15 సంవత్సరాలుగా TET వ్రాయాలనే ఆలోచనే చేయలేదు.

ప్రత్యక్ష నియామకాలకు మాత్రమే TET ఉత్తీర్ణత తప్పనిసరి అని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కూడా జిఒ నెంబర్ 13 తేదీ. 30.01.2020 ద్వారా తమిళనాడు రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ ప్రత్యేక సర్వీసు నిబంధనలు రూపొందించింది. పదోన్నతులు కూడా నియామకాల క్రిందకే వస్తాయి కనుక పదోన్నతి పొందటానికి TET ఉత్తీర్ణత తప్పనిసరని పేర్కొంటూ కొందరు ఉపాధ్యాయులు మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు.

ఆ సందర్భంగా హైకోర్టు NCTE నోటిఫికేషన్ నాటికి సర్వీసులో ఉన్న వారు టెట్ లేకున్నా సర్వీసులో కొనసాగవచ్చు. ప్రమోషన్ పొందాలంటే టెట్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. GO 13ను కొట్టేసింది. బాధితులు ప్రమోషన్ల రక్షణ కోసం సుప్రీకోర్టును ఆశ్రయించారు. తెలంగాణ రాష్ట్రంలో కొందరు ఉపాధ్యాయులు ప్రమోషన్‌కు TET తప్పనిసరి చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించగా NCTE నిబంధనలు పాటించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ప్రమోషన్లు నిలిచిపోయాయి. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని 2023 నవంబర్ 3న టిఎస్ యుటిఎఫ్ NCTEకి చేసిన ప్రాతినిధ్యానికి సమాధానంగా ఉపాధ్యాయులు ప్రమోషన్ ద్వారా ఒక స్థాయి నుండి మరొక స్థాయికి మార్పు జరిగేటట్లైతే వారి నియామకపు తేదీతో నిమిత్తం లేకుండా టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అని లెటర్ నెం. NCTE Legal 011/105/2023 - Legal Section-HQ/121376 Dt. 11.09.2023 ద్వారా వివరణ ఇచ్చినట్లు NCTE స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రమోషన్లలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకు 2024 మే 3న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో టిఎస్ యుటిఎఫ్‌తోపాటు ఇతర ప్రతినిధులు ఢిల్లీ వెళ్ళి NCTE చైర్మన్, మెంబర్ సెక్రటరీలతో సమావేశమై చర్చించి రాష్ట్ర విద్యా శాఖ కోరిన విధంగా TET ఎవరెవరికి అవసరమో స్పష్టతనిస్తూ వివరణ ఉత్తర్వులు F.No. NCTE/23/2024-Academic Section- HQ/124856 తీసుకు వచ్చారు. ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రమోషన్ ద్వారా పాఠశాల స్థాయి మారిన సమయంలో మాత్రమే TET తప్పనిసరి. పిఎస్, హైస్కూలు ప్రధానోపాధ్యాయుల పోస్టులు TET నిబంధనల పరిధిలో లేవు కనుక ప్రమోషన్లు ఇవ్వడానికి TET అవసరమా లేదా అనే అంశంపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవాలి అని వివరణ ఇవ్వబడింది. అప్పుడు కూడా సర్వీసులో కొనసాగడానికి టెట్ అవసరమని పేర్కొనలేదు.

**విచిత్రమైన తీర్పు:**

డిఎస్‌సి లేదా టిఆర్‌టి పరీక్షలు వ్రాసి తీవ్రమైన పోటీలో నెగ్గి ఉపాధ్యాయులుగా ఎంపికై 30 నుండి 15 ఏళ్ళుగా సర్వీసులో ఉండి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను సర్వీసులో కొనసాగాలంటే ఇప్పుడు ఉపాధ్యాయ అర్హత పరీక్ష వ్రాయాల్సిందే అనడం హాస్యాస్పదంగానూ, అర్థరహితంగానూ అనిపిస్తుంది.

సుప్రీం తీర్పు ప్రకారం 6 సం॥ల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు 2 సం॥లోపు TET పాస్ కాకపోతే ఉద్యోగం నుంచి తొలగించ బడతారు. 5 సం॥ల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు TET మినహా యింపుతో ఆ తర్వాత మూడేళ్ళు సర్వీసులో కొనసాగుతారు. ఇదొక పెద్ద అనామలీ. ఇంకా TET సిలబస్ మరియు అర్హత మార్కుల నిర్ణయం కూడా అశాస్త్రీయంగా ఉన్నాయి. ఎవరికైనా TET కనీస అర్హత మార్కులు 35 లేదా 40% ఉంటే సరిపోతుంది. ఎక్కువ మార్కులు వచ్చిన వారికి డిఎస్‌సిలో ఎలాగూ వెయిటేజి ఇస్తున్నారు కనుక అభ్యర్థులే పట్టుదలతో ఎక్కువ స్కోర్ కోసం చదువుకుంటారు. కానీ ఏ పరీక్షలో లేని విధంగా 60%, 50%, 40% ఉండాలనటం సమంజసం కాదు.

**పరిష్కారం ఏమిటి:**

ఉపాధ్యాయుల్లో నెలకొన్న భయాందోళనలు దూరం చేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. అవి...తక్షణమే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి విద్యాహక్కు చట్టం అమలుకు పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు TET ఉత్తీర్ణత తప్పనిసరి కాకుండా సవరణ ఉత్తర్వులు పొందాలి. ఉపాధ్యాయ అర్హత పరీక్షను ప్రాస్పెక్టివ్‌గా(1.04.2010/ 23.08.2010) అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పార్ల మెంటులో విద్యా హక్కు చట్టం సెక్షన్ 23ను సవరించాలి.

**ఎస్‌టిఎఫ్ఐ కృషి :**

బాధ్యతాయుతమైన అఖిల భారత ఉపాధ్యాయ సంఘంగా స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (STFI) సుప్రీం కోర్టు తీర్పుపై వేగంగా స్పందించింది. విద్యాహక్కు చట్టం అమలుకు పూర్వం నియామకమైన టీచర్లకు రక్షణ కల్పించాలని కోరుతూ ఫెడరేషన్ పక్షాన సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రివ్యూ పిటిషన్లు వేయాలని కోరింది. విద్యా హక్కు చట్టం సెక్షన్ 23ను సవరించాలని ప్రధాన మంత్రి, కేంద్ర విద్యామంత్రికి వినతి పత్రాలు ఇచ్చింది. టెట్ సిలబస్ ను, అర్హతా మార్కులను సవరించాలని కోరుతూ NCTE చైర్మన్, మెంబర్ సెక్రటరీలకు లేఖలు వ్రాసింది. అఖిలభారత స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరిపి ఉమ్మడి కార్యాచరణ ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తూనే, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులందరినీ భాగస్వాములను చేస్తూ క్యాంపైన్ నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నది.

# ట్రంప్ సుంకాలు భారత దేశంపై ప్రభావం




అమెరికాలో ట్రంప్ అధికారంలోకి మొదటిసారి వచ్చిన సందర్భంలో అమెరికా ఫస్ట్ అనే నినాదాన్ని తీసుకొచ్చారు. తర్వాత బైడెన్ సమయంలో ఈ నినాదం మరుగున పడింది. రెండోసారి అధికారంలోకి రావడానికి MAGA (Make America Great Again) ఉద్యమం తోడ్పడింది. ఈ ఉద్యమం రావటానికి ప్రధానమైన కారణాలు... సామ్రాజ్య వాద దేశంగా అమెరికా బలహీనపడటం, అమెరికా చేసే ఎగుమతులు కంటే దిగుమతులు ఎక్కువ కావడం చేత వాణిజ్య లోటు ఏర్పడటం, మ్యానుఫ్యాక్చరింగ్ రంగం పూర్తిగా బలహీనపడటం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోవటం, ఆర్థిక సంక్షోభం ఏర్పడటం. దీని నుంచి అధిగమించడానికి మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అనే నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయి. ఇప్పుడు అమెరికా ఈజ్ ఫస్ట్ అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తూ ఈ రోజు ఇతర దేశాలపై సుంకాల (టారిఫ్‌లు)ను పెంచే ప్రయత్నం చేస్తున్నారు.

**ఏమిటి సుంకాలు :**

ప్రపంచంలో కొన్ని దేశాలు కొన్ని ఉత్పత్తులను ప్రధానంగా చేస్తాయి. ఒక దేశం నుంచి మరొక దేశానికి ఉత్పత్తులు ఎగుమతి దిగుమతి చేసుకుంటూ ఉంటారు. ఎగుమతి దిగుమతులు మీద ఎంత సబ్సిడీలు, సుంకాలు ఉండాలనే అంశాలపై ఐక్య రాజ్య సమితి GATT ఒప్పందం ద్వార తెలియజేసింది. దీనిలో ప్రధానంగా ఒక దేశంలో ఉన్న వస్తువులు నష్టపోకుండా దిగుమతి గానీ ఎగుమతి గాని చేసుకోవచ్చని ప్రొటెక్టనిజం కూడా ఈ యొక్క ఒప్పందంలో భాగం.

1991లో USSR సోషలిస్టు శిబిరం బలహీన పడిన తర్వాత ప్రపంచీకరణ ముందుకు వచ్చింది. ఈ సందర్భంలోనే ఫ్రీ ట్రేడ్ ముందుకు వచ్చింది. ఒక దేశంలో సరుకులు మరొక దేశంలోకి స్వేచ్ఛగా అమ్మకం, కొనుగోలు చేసుకోవచ్చని ఎలాంటి సుంకాలు అవసరం లేదనే పద్ధతిలో స్వేచ్ఛ వాణిజ్యం ముందుకు వచ్చింది. ఇది చూడటానికి బాగుంది అని అనిపించినా ఆర్థికంగా బలంగా ఉన్న దేశాలు, బలహీన దేశాల మధ్య స్వేచ్ఛ వాణిజ్యం బలహీన దేశాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి.

డెంకల్ ప్రతిపాదన ఆధారంగా డబ్ల్యూటీవో 1995లో ఏర్పడింది. దేశాల మధ్య ట్రేడ్ ఎలా ఉండాలనే దానిమీద వివిధ వస్తువుల మీద ఎలా సుంకాలు, ఎంత సబ్సిడీ ఇవ్వాలి అనే మీద కొన్ని ప్రతిపాదనలు ఆధారంగా ఈడబ్ల్యూటీఓ పనిచేస్తుంది.

ఈ ఫ్రీ ట్రేడ్ ఆర్గనైజ్ అంశాన్ని G7 దేశాలు అమెరికా ఫ్రాన్స్ కెనడా ఇటలీ జపాన్ బ్రిటన్ జర్మనీ ముందుకు తీసుకొచ్చాయి సుంకాలు లేకపోవడం వల్ల వస్తు ధరలు తగ్గిపోతాయని చెప్పారు. ఆచరణలో ఇది తప్పు అని తేలింది. ట్రంప్ సుంకాలు MAGA ఉద్యమం ప్రభావంతో అమెరికా ఆర్థిక సంక్షోభం నుంచి బయట పెట్టడానికి ఇతర దేశాల నుంచి తయారై అమెరికా దిగుమతి చేసుకొంటున్న వస్తువులపై విచ్చలవిడిగా సుంకాలను ట్రంప్ ప్రభుత్వం విధించింది.

చైనా పై 200% ఇండియా 25 శాతం తర్వాత 50%, బ్రెజిల్ 50%, వియత్నాం 25%, ఇలా అన్ని దేశాల మీద అమెరికా సుంకాలు విధించారు. ఈ సుంకాలపై చైనా లాంటి దేశం ఎలాంటి బెదిరింపులకు లొంగలేదు ఎంత శాతమైనా సుంకాల విధించుకోవచ్చు అని చెప్పింది. కారణం చైనా అప్పటికే మ్యానుఫ్యాక్చర్ రంగంలో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉంది సుంకాల వల్ల నష్టపోయేది అమెరికానే అందువల్ల చైనా నుంచి వచ్చే వస్తువులపై 45% పరిమితం చేసింది.

**భారత్ పై ప్రభావం :**

రష్యా వద్ద నుండి ఆయిల్ కొనుగోలు చేస్తున్నారని ఆరోపణ. ఉక్రెయిన్ రష్యా యుద్ధానికి కావలసిన డబ్బుని ఈ ఆయిల్ కొనుగోలు ద్వారా సమకూరుస్తున్నారని, అమెరికా నుంచి వచ్చే వస్తువులపై ఎక్కువ పన్నులు భారతదేశం వేస్తుందని ఆరోపణలు చేసి మన మీద కూడా సుంకాలను విధించింది అమెరికా ప్రభుత్వం. మొదట 25% తర్వాత 50% ఒకేసారి పెంచేసింది.

అమెరికాలో ట్రంప్ సలహాదారులు, అమెరికా విదేశాంగ మంత్రి అమెరికా రష్యాతో ఆయిల్ ఒప్పందాన్ని రద్దు చేసుకోకపోతే ఇంకా మరింత భారాలు మోపుతామని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. కానీ మన పాలకులు దీని మీద ఒక్క మాటంటే ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మౌనాన్ని వహిస్తున్నారు.

భారత దేశంలో సుంకాల ప్రభావం ప్రధానంగా ఆక్వా రంగం, టెక్స్టైల్స్ రంగం, ఫార్మా కంపెనీల , డైమండ్ ఉత్పత్తి , వ్యవసాయ రంగాల మీద ప్రధానమైనటువంటి ప్రభావాన్ని చూపుతాయి. ఈ మధ్యకాలంలో సినిమా రంగం మీద కూడా 100% సుంకాలను విధించింది.

**వివిధ రంగాలపై ప్రభావం :**

**ఆక్వారంగంలో** 34 వేల కోట్ల విలువ చేసే ఎగుమతులు దేశం నుంచి అమెరికాకు వెళుతుంటే 20 కోట్లు విలువ చేసే ఎగుమతులు ఒక్క ఈ ఏపీ నుంచే ఎగుమతి అవుతున్నాయి. ఈ రంగం మీద 6లక్షల 50 వేల మంది రైతులు ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఏపీలో 4 లక్షల 50వేల మంది రైతులు పనిచేస్తున్నారు. ఈ రంగం పై సుంకాలు వల్ల లక్షలాదిమంది ఉపాధిని కోల్పోతారు.

**వస్త్ర పరిశ్రమ రంగానికి** సంబంధించి అమెరికాకు 65% ఎగుమతులు భారతదేశ నుంచి వెళుతున్నాయి. దీనిలో 35% గుజరాత్ రాష్ట్రం నుంచి వెళుతున్నాయి. ఇక ప్రత్యేకించి ఆంధ్ర రాష్ట్రంలో అచ్యుతాపురంలో ఉన్నటువంటి బ్రాండ్ ఎక్స్ కంపెనీ నుంచి టెక్స్టైల్స్ ఎగుమతి అవుతున్నాయి. దీనిలో 25 వేల మంది మహిళలు పనిచేస్తున్నారు. వీళ్ళందరూ ఉపాధిని కోల్పోతారు.

**ఫార్మా రంగానికి** సంబంధించి జనరిక్ మందుల మీద ప్రస్తుతానికి సుంకాలు లేవు కానీ జనరల్ మందల మీద సుంకాలు వేస్తే రేపు భవిష్యత్తులో ఫార్మా రంగం కూడా మన దేశంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

**సినిమా రంగానికి** సంబంధించి 100% సుంకాలు ప్రకటించారు. దీనివల్ల మన సినిమాలు అమెరికాలో ప్రదర్శించటం అసాధ్యమైన పని. కనుక మన సినిమా రంగం కూడా నష్టపోతుంది. ఇక డైమండ్ చెప్పులు కంపెనీల మీద కూడా సుంకాలు వేశారు. ఈ రంగాలన్నీ కూడా ఇబ్బంది పడితే మొత్తంగా భారత ఆర్థిక వ్యవస్థ ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కొంటుంది.

### అసలు రహస్యం

అమెరికాలో ఉత్పత్తి అయ్యే పాలపొడి, సీడ్స్, మొక్కజొన్న బియ్యం లాంటి వస్తువులను ఎలాంటి సుంకాలు విధించకుండా భారతదేశం దిగుమతి చేసుకొంటే భారతదేశం మీద విధించిన సుంకాలన్నీ ఎత్తివేస్తాము అని ఓపెన్ గానే అమెరికా చెప్తుంది.

ఇప్పటికే భారతదేశానికి అమెరికా నుంచి కాటన్ ఉత్పత్తులు దిగుమతి అవుతున్నాయి. 11% సుంకాలు విధించారు. అమెరికా భారత్‌తో మాట్లాడి కాటన్ పై సుంకం రద్దు చేయించుకొంది. దీనివల్ల మన భారతదేశంలో కాటన్ ఉత్పత్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

అమెరికాలో 9 కోట్ల ఎకరాల్లో మొక్కజొన్న పండిస్తున్నారు. బిల్ గ్రేట్ రెండు లక్షల 75 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండిస్తున్నారు. ఈ వ్యవసాయ పంటల మీద 30 నుంచి 50% వరకు సబ్సిడీలు అమెరికాలో లభ్యమవుతాయి. ఇప్పుడు ఈ పంటలన్నిటినీ భారతదేశానికి తరలించడం కోసమే ఈ సుంకాలను మనమీద ప్రయోగిస్తున్నారు.. అంటే భారతదేశ వ్యవసాయ రంగాన్ని ఉరి వేసే పద్ధతిలో అమెరికా యొక్క సుంకాల ప్రభావం ఉండ బోతుంది.

### ఏమి చేయాలి ...

రష్యా నుంచిఆయిల్ కొంటున్నాము లేదా అమెరికా వస్తువుల మీద ఎక్కువ సుంకాలు వేస్తున్నామనేది పైకి చెప్పే మాటే గాని అంతర్గతంగా వ్యవసాయ ఉత్పత్తుల్ని అమెరికా నుంచి తక్కువ రేట్లకు భారతదేశం కొనుగోలు చేసే ఒత్తిడి. ఇది అమెరికా సామ్రాజ్యవాద దుర్మార్గ వైఖరి. దీన్ని కచ్చితంగా ఖండించాలి.

అమెరికా ఒత్తిడికి తలొగ్గకుండా వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిందే. భారతదేశ స్వయం సమృద్ధిని సాధించడానికి మ్యానుఫ్యాక్చరంగం మీద ప్రభుత్వం ఎక్కువ పెట్టుబడులు పెట్టి సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించి ఉత్పత్తులు తయారు చేయడం కోసం ప్రయత్నించాలి. మేక్ ఇన్ ఇండియా అనేది మాటల్లో కాకుండా ఆచరణలో నిరూపించే పద్ధతిని దేశం కొనసాగించాలి. అమెరికా అనుకూల మేధావులు గమనించాల్సింది భారత దేశానికి ఇబ్బంది వచ్చినప్పుడు చైనా, రష్యా మనకు తోడుగా నిలబడింది. భారతదేశ ఔషధాలపై 30%గా ఉన్న సుంకాలు మొత్తాన్ని చైనా గత రెండు రోజుల క్రితమే రద్దు చేసింది. కనుక ఎవరు మిత్రులు ఎవరు శత్రువులు తెలుసుకోవాలి.

## ఉపాధ్యాయ మిత్రుల కోసం.....

**మీ కోసం**

పిల్లల కేరింతలు
వాడని నవ్వులపువ్వులు
విప్పారిన కన్నులు
కల్మషం లేని మనసులు
స్వాగతం పలుకుతున్నాయి

**మీ కృషి**

ఎంత కష్టం, ఎంత ఓపిక
మరెంతో ఎదురుచూపులు
చదువు తపస్సు చేసి సాధించారు కొలువు
ఈ కొలువు మిగిలిన కొలువుల సాధనకు గురువు

**ఆహ్లాదకరమైన**

పిల్లల రాజ్యంలోకి ప్రవేశిస్తున్నారు
ఆ రాజ్యంలో వారే రాజు, వారే బంటు
వారి మాటే శాసనం వారే సమస్తం
నీవు మంత్రిగా మాత్రమే ఉండాలి

ఆ రాజ్యంలో తెల్లని పువ్వులు నవ్వులు ఉంటాయి
అవి వాడకుండా నిరంతరం వికసించేటట్లు చేయడమే మీ పని
అనవసర జోక్యం దండనలకు తావేలేదు

**బడిలో**

ఉయ్యాల, జోలపాట ఎరగని వారు ఉంటారు
అమ్మ చేతిలో కళ్ళు తెరవని వారు ఉంటారు
అమ్మానాన్న ఇద్దరి ప్రేమను నోచుకొని వారుంటారు
అమ్మ జోలపాట, నాన్న లాలన నీవై సాగాలి

**రోజు వారి**

కష్టం, సుఖం చెప్పుకునే స్వేచ్ఛనివ్వాలి
తనకిష్టమైన పాట, ఆట ఆడుకునే స్వతంత్రత ఉండాలి
నీ నవ్వులు, చూపులు వారి కష్టాలు మరిచిపోయేటట్లు చేయాలి
స్వంత భావాలు కాదు ... నిరూపించిన శాస్త్రీయ భావాలు నేర్పాలి
బడిలోనే గడపాలనే తృష్ణను పెంచాలి

**బోధనలో**

ప్రపంచాన్ని బడిలో ఆవిష్కరించాలి
వింతలు, సైన్స్ సంగతులు వారి దోసిటలో పోయాలి
విహార ప్రదేశాలు కంటికెదురుగా తీసుకురావాలి
శ్రమే మనం వాడే వస్తువులకు కీలమనే భావన నేర్పాలి

**సమాజంలో**

ఎదిగి పెద్దయ్యాక
మానవత్వం పరిమళించే మనిషిగా మార్చాలి
ఊ కొట్టేతరాన్ని కాదు
ఉద్యమంతో నడిచే తరాన్ని తయారు చేయాలి

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు ఏప్రిల్‌లో ఉద్యోగ విరమణ చేయవలసి వుంది, ఆయన సిఎల్ మొత్తం వాడుకోవచ్చా? దామాషాగా వాడుకోవాలా?

– **అన్నారాము,** కాకినాడ

**జవాబు** : శాశ్వత ఉద్యోగులకు దామాషా అనేది ఎక్కడా లేదు. తాత్కాలిక ఉద్యోగులకు మాత్రమే దామాషాగా వాడుకోవాలని ఉంది. కావున ఆయన అన్ని సెలవులు వాడుకోవచ్చు.

**ప్రశ్న** : డిఎస్‌సి 2025 నియామకాలలో ఎస్‌సి అభ్యర్థులకు కూడా హారిజంటల్ రిజర్వేషన్ అమలు చేయాలా?

– **బి.శ్రీరామ్,** నెల్లూరు

**జవాబు** : జిఓ ఎంఎస్ 77, తేదీ.02.08.2023 ప్రకారం స్త్రీలు, దివ్యాంగులు, క్రీడాకారులు, మాజీ సైనిక ఉద్యోగులకు మాత్రమే హారిజంటల్ రిజర్వేషన్ వర్తిస్తుంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు వర్టికల్ రిజర్వేషన్ అమలు చేయాలి.

**ప్రశ్న** : దసరా సెలవులకు సఫిక్స్ ప్రిఫిక్స్ వర్తిస్తుందా?

– **పి.గుణశేఖర్,** కడప

**జవాబు** : వర్తించదు. మొత్తం సెలవుల కాలం 15 రోజులు మించితేనే సఫిక్స్, ప్రిఫిక్స్ వర్తిస్తుంది. ప్రస్తుత దసరా సెలవుల కాలం 13 రోజులే అయినందున సెలవుల ముందు రోజు, సెలవుల తరువాత రోజు పాఠశాలకు తప్పక హాజరు కావలసి ఉంటుంది. ఏదో ఒక ప్రక్క హాజరు కాలేకపోయినా దసరా సెలవులతో సహా మొత్తం ఆయన పెట్టిన సెలవులకు అర్ధజీతపు / కమ్యుటేడ్ / సంపాదిత / జీత నష్టపు సెలవు మంజూరు చేయబడుతుంది.

**ప్రశ్న** : ఒక సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు 43310/- వేతనముతో ఉండగా స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. ఆయన వేతనము ఏ నిబంధన ప్రకారం నిర్ణయించాలి?

– **కె.రంగారావు,** నరసరావుపేట

**జవాబు** : ఆయన వేతనాన్ని స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో 44570-127480 స్కేలులో ఎఫ్ఆర్ 22బి ప్రకారం వేతన నిర్ణయం చేయవలసి ఉంటుంది.

**ప్రశ్న** : రిటైరైన తరువాత పి.ఆర్.సి. అరియర్ క్లయిమ్ చేసుకోవచ్చా? రివైజ్డ్ పెన్షన్ ప్రకారం సంపాదిత సెలవు వ్యత్యాసం క్లయిమ్ చేసుకోవచ్చా?

– **పి.శ్రీనివాసరావు,** సంతమాగులూరు

**జవాబు** : చేసుకోవచ్చు. అయితే గత పి.ఆర్.సి. సంబంధించి అరియర్ క్లయిమ్ పై ప్రభుత్వం నుండి స్పష్టత రావలసి ఉంది. సంపాదిత సెలవు వ్యత్యాసాన్ని క్లయిమ్ చేసుకోవచ్చు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయిని 18.09.2025 నుండి 22.09.2025 వరకు చైల్డ్ కేర్ లీవులో ఉన్నారు. ఆమెకు ఈదసరా సెలవులు ఏ విధంగా చేయాలి.

– **టి.సుబ్రహ్మణ్యం,** వడ్లమాను

**జవాబు** : 18.09.2025 నుండి 21.09.2025 వరకు చైల్డ్ కేర్ లీవు మంజూరు చేసి దసరా సెలవులకు అర్హతగల సెలవు మంజూరు చేయవలసి ఉంటుంది.

**ప్రశ్న** : ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయుడు పెన్షన్ కమ్యుటేషన్ ఎంతవరకు చేసుకోవచ్చు? ఎలా లెక్కిస్తారు?

– **రామాంజనేయులు,** చిత్తూరు

**జవాబు** : పెన్షన్‌లో 40% మించకుండా కమ్యుటేషన్ చేసుకోవచ్చు. రివైజ్డ్ పెన్షన్ రూల్స్‌లోని అనెగ్జర్-3 ప్రకారం తదుపరి పుట్టిన రోజుకు వయస్సును బట్టి కమ్యూటేషన్ విలువ నిర్ణయిస్తారు.

**కమ్యుటేషన్ చేయదలచిన పెన్షన్ x 12 x కమ్యుటేషన్ విలువ**

అను సూత్రము ప్రకారం కమ్యుటేషన్ లెక్కిస్తారు.

**ప్రశ్న** : ఇటీవల ఒక ఉపాధ్యాయుడు మరణించారు. కారుణ్య నియామకమునకు అర్హతగల వారు వారి కుటుంబ సభ్యులలో ఎవరూ లేరు. ఆ కుటుంబానికి ఎక్స్-గ్రేషియా ఎంత చెల్లిస్తారు?

– **కె.ఎస్. శ్రీకాంత్‌వర్మ,** అమలాపుర

**జవాబు** : మరణించిన ఉద్యోగుల కుటుంబీకులు కారుణ్య నియామకం కొరకు అర్హులు లేని సందర్భంలో, జిఓ ఎంఎస్ నం.114 జిఏడి; తేదీ.21.08.2017 ప్రకారం నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు 8 లక్షలు, గెజిటెడ్ ఉద్యోగులకు 10 లక్షలు, 4వ తరగతి ఉద్యోగులైతే 5 లక్షలు ఎక్స్ గ్రేషియగా చెల్లిస్తారు.

**ఐక్యఉపాధ్యాయ**

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 200.00 |
| 2 సం॥ల చందా | రూ. 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. 850.00 |




# పాలకుల అలసత్వమే లడాఖ్ సంక్షోభం

2025 సెప్టెంబర్ 24వ తేదీన లడాఖ్‌లో హింస చెలరేగింది. లెహ్ నగరం కాలిపోయింది.. బిజేపి కార్యాలయం ధ్వంసం అయింది. పోలీసుల వాహనాలు బూడిద అయ్యాయి. 5గురు మరణించారు. 50 మందికి గాయాలయ్యాయి. " జెన్ జెడ్" యువత లడఖ్ ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని, రాజ్యాంగం లోని 6వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు.. ఈ పరిణామాలు, ఈ పరిస్థితులు ఏర్పడటానికి కారణాలు, పూర్వాపరాలు పరిశీలిస్తేనే లడాఖ్ సంక్షోభాన్ని అర్థం చేసుకోగలం. మరియు పరిష్కార మార్గాలను తెలుపుటకు వీలుగా ఉంటుంది...

1. **చారిత్రక నేపథ్యం...** 1947లో లడాఖ్ భారత్‌లో చేరింది. జమ్మూ కాశ్మీర్‌లో భాగం అయింది. వారికి ఆర్టికల్ 370 ప్రకారం స్పెషల్ స్టేటస్ లభించింది. అయితే 2019లో బిజేపి ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు చేసి లడాఖ్‌ను "యూనియన్ టెరిటరీ"గా మార్చింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం లడాఖ్ ప్రజలకు "రక్షణ, అభివృద్ధి" వాగ్దానాలు చేశారు. కానీ ఆచరణలో వీరు స్వయం ప్రతిపత్తి కోల్పోయారు. వీరి భూములకు రక్షణ లేదు... మరియు స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. దీంతో స్థానికుల్లో అలజడి అసంతృప్తి రగులుతుంది..


ఐ. ప్రసాదరావు
యుటియఫ్ సీనియర్ నాయకులు

2. **లడాఖ్ ప్రజల డిమాండ్స్...** ప్రధానంగా కేంద్ర పాలిత ప్రాంతం నుంచి వేరుపడి "స్వరాష్ట్రం" కావాలి. వీరిని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలి. గిరిజన ప్రజలకు రక్షణ, జాబ్ రిజర్వేషన్లు కల్పించాలి. రెండు పార్లమెంటు సీట్లు (కార్గిల్, లేహ్) కేటాయించాలి. స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేసి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. గిరిజన భాష, సంస్కృతికి రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ముఖ్యంగా లడాఖ్ ప్రజల భూమి వారికే దక్కాలి. ఈ డిమాండ్స్‌పై నేటికీ కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదు మరియు లేహ్ లోని "పాంగ్" లో సౌరశక్తి ప్లాంట్ కు అనుమతి ఇవ్వబడింది. దీంతో అక్కడ సంచార జాతులు వారి పైన, పశుపోషణ పైన తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు.

3. **ప్రస్తుత పరిణామాలు...** ఈనాటి పరిస్థితులకు కారణం 2019 నుంచి లడాఖ్ ప్రజల్లో ఉన్న అసంతృప్తే.. అప్పటి నుంచి వారి డిమాండ్ల సాధనకు చేసే ఉద్యమానికి" లేహ్ అపెక్స్ బాడీ (ఎల్.ఏ.బి), "కార్గిల్ డెమొక్రెటిక్ అలయన్స్ (కే.డి.ఏ) "నాయకత్వం వహిస్తున్నారు.. ముఖ్యంగా ఉద్యమ నాయకుడు" సోనామ్ వాంగ్ చుక్ " లడాఖ్ ప్రజల డిమాండ్స్ నెరవేర్చాలని తరచూ ఉద్యమాలు చేస్తున్నారు. సెప్టెంబర్ 10వ తేదీన నిరాహార దీక్ష చేపట్టారు. ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రి లో చేర్చారు.. దీంతో అక్కడ ఉద్యమ సంస్థలు, జెన్ జెడ్ యువత ఆగ్రహంతో ముందుకు సాగుతూ, మాబ్ హింస చెలరేగింది.. దీంతో పోలీసులు రంగంలోకి దిగడం, పలువురిని అరెస్టు చేశారు.. దీనికి అంతటికీ కారణం ఉద్యమ నాయకుడు సోనామ్ వాంగ్ చుక్ అని, దేశద్రోహం చట్టం కింద అరెస్టు చేశారు...ఆయన స్వచ్ఛంద సంస్థకు వచ్చే విరాళాలు చట్ట విరుద్ధం అని పేర్కొంటూ పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జైల్లో పెట్టారు.

4. **కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక...** అలజడి రేగినప్పుడు, అశాంతి కమ్ముకున్నప్పుడు పాలకులు సకాలంలో స్పందించి అరికట్టాలి. ముఖ్యంగా లడాఖ్ ప్రజలు కోరుతున్న డిమాండ్స్ న్యాయ బద్ధమైనవే.. వీరి భూములకు రక్షణ, జాబ్ రిజర్వేషన్లు సబబే కదా... మిగిలిన వాటిని పరిష్కరించడానికి పలువురు మేధావులు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి, స్థానిక యువత, ప్రజలతో మాట్లాడి శాంతియుతంగా, న్యాయబద్ధంగా సమస్యలు పరిష్కారం చేయాలి.. అంతే కాని ఉద్యమ నాయకులను, ఉద్యమాన్ని బలవంతంగా అణిచి వేసేందుకు ప్రయత్నాలు చేస్తే, భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.. మన ఇరుగు పొరుగు దేశాల్లో జెన్ జెడ్ యువత రాజకీయ నాయకులు అంటే అధికార పక్షం, ప్రతి పక్షం అనే తేడా చూడకుండా విరుచుకుపడుతున్నారు అనే విషయం నేటి మన కేంద్ర ప్రభుత్వం గమనంలోకి తీసుకుని, ఈ లడాఖ్ ప్రజల డిమాండ్స్ త్వరితగతిన పరిష్కారం చేయాలి... ఎందుచేతనంటే, ఈ లడాఖ్ ప్రాంతం మనకు చైనా, పాకిస్థాన్ దేశాలతో సరిహద్దులను పంచు కుంటుంది... అంతర్గత, బహిర్గత శక్తులు చొరబడి అలజడి సృష్టించే అవకాశం ఉంది కాబట్టి పాలకులు ఈ సమస్యను త్వరగా పరిష్కారం చేయాలి... లడాఖ్ ను ఆరో షెడ్యూల్లో చేర్చాలి.." అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్స్" ఏర్పాటు చేసి, సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి. సరిహద్దు ప్రాంతం అని కేంద్ర ప్రభుత్వం లడాఖ్ ప్రజలకు అన్యాయం చేయరాదు... ఇప్పటికే అనేక ఈశాన్య రాష్ట్రాలు అసోం, మణిపూర్, త్రిపుర వంటి సరిహద్దురాష్ట్రాలు చక్కగా పరిపాలన కొనసాగిస్తున్న సమయంలో లడఖ్ ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడం సమంజసంగా ఉంటుంది.. అంతేకాని, అధికారం అడ్డుపెట్టుకుని అణిచి వేసేందుకు ప్రయత్నాలు చేస్తే భవిష్యత్తులో మరెన్నో సమస్యలకు కారణం అవుతుంది అని గ్రహించాలి.




# మహిళా సాధికారత మాటల్లో కాదు చేతల్లో చూపాలి

పొదిలి పట్టణములో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా మహిళా ఉపాధ్యాయ చైతన్య సదస్సు జిల్లా మహిళా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముందుగా జాతీయ జెండాను డి గురువమ్మ, ఎస్ టి ఎఫ్ ఐ జెండాను పి రాజ సులోచన, యుటిఎఫ్ జెండాను ఉమామహేశ్వరిలు ఆవిష్కరించి జండా వందనం చేశారు.

అనంతరం జరిగిన సదస్సులోయుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళ సాధికారత గురించి అనాది నుండి నేటి పాలకులు వరకు మాటలు చెబుతున్నారు గాని చేతుల్లో చూపడం లేదన్నారు. మహిళలను విలాస వస్తువుగా చూస్తున్నారు తప్ప వారికి ఎలాంటి భావ స్వేచ్ఛ ప్రకటన, ఆర్థిక స్వాలంబన, తగిన గుర్తింపు ఇవ్వలేదన్నారు. మహిళ సాధికారత కోసం మహిళా ఉపాధ్యాయులు మరియు యుటిఎఫ్ కార్యకర్తలు అందరూ పాఠశాలలకు వెళ్లినప్పుడు కులము, మతము, ప్రాంతము, లింగభేదం చూడకుండా మంచి బోధనా పద్ధతుల ద్వారా పేద విద్యార్థులకు విద్య అందించాలన్నారు.

విద్యార్థుల్లో మంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ప్రశ్నించే తత్వాన్ని పెంచాలని సూచించారు. అనాది కాలము నుండి నేటి వరకు బ్రిటిష్ కాలంలో మరియు స్వాతంత్రం అనంతరం నేటి పాలకులు విద్యారంగంపై అనేక కమిషన్లు ఏర్పాటు చేశారన్నారు. రాధాకృష్ణ కమిషన్, మొదలియార్ కమిషన్, రామమూర్తి కమిషన్, 1986 జాతీయ విద్యా విధానంపై కమిషన్‌ల అన్నిటిలో కొఠారి కమిషన్ కామన్ స్కూల్ సిస్టం ప్రవేశపెట్టాలని సిఫారసు చేశారన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 30%, కేంద్ర బడ్జెట్‌లో 6% నిధులు విద్యారంగానికి కేటాయింపులు చెయ్యాలని పై కమిషన్ సిఫార్సు చేసిందని, అయితే పాలకులు విద్యారంగం మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తూ నిధులను చాలా తక్కువగా కేటాయింపు చేస్తున్నారన్నారు. దీంతో దేశంలో మహిళ అక్షరాస్యత ఒకసారి నిశితంగా పరిశీలిస్తే దేశ పాలకులు అనుసరిస్తున్న విధానాలు ఎలా ఉన్నాయో కూడా మన అందరికీ అర్థమవుతాయన్నారు.

యుటిఎఫ్ కార్యకర్త అంటే ఒక మంచి ఉపాధ్యాయులుగా పిల్లలకు చక్కగా బోధించిన తర్వాతే మంచి కార్యకర్తగా నాయకుడిగా ఎదుగుతాడన్నారు. ఉపాధ్యాయులకు కులము, మతము, భాష, లింగము భేదము లేకుండా మనమంతా భారతీయులం అనే భావనతోనే బోధించాలన్నారు.

రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినా కూడా కేవలం ఉపాధ్యాయులకు జీతం మాత్రమే ఒకటో తేదీన చెల్లిస్తుందని, 11వ పిఆర్సి బకాయిలుగాని, డిఏ బకాయిలుగాని, సరెండర్ లీవ్‌గాని అదే విధంగా ఉపాధ్యాయులు దాచుకున్న ఏపీ జిఎల్ఐ జడ్పిపిఎఫ్ సొమ్ములను ఇవ్వకుండా, రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు గ్రాట్యూటీ ఎన్కాష్మెంట్, కామ్యుటేషన్ మొదలగు సుమారు 30 వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని వీటి మీద తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలన్నారు. 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ పునరుద్ధించాలని సిపిఎస్ ను రద్దుచేసి ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరికీ పాత పెన్షన్ ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల మీద బోధనేతర పనులు ఎక్కువగా ఉన్నాయని బడుగు బలహీన వర్గాల పిల్లలకు చదువులు చెప్పనీ కుండా ప్రభుత్వం ఆన్లైన్ వరకు ఎక్కువ చేసిందని దీని వెంటనే తగ్గించాలని ఎంటిఎస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ చేసి 62 సం॥ల సర్వీసు కల్పించాలని ప్రభుత్వానికి కోరినారు. 12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే వేయాలని 30% ఐ.ఆర్. ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిణి మాట్లాడుతూ మహిళ సాధికారత రావాలంటే మన పిల్లలను చక్కగా పెంచగలిగితే వాళ్లు దేశానికి ఉపయోగపడితే అప్పుడు మంచి పౌర సమాజ నిర్మాణం జరుగుతుం దన్నారు. ఈ నిర్మాణంలో అమ్మ బాధ్యత ముఖ్యమైనదని, తల్లి దండ్రులు ఆడపిల్లలకు సమాన అవకాశాలు ఇవ్వాలని, పిల్లలకు ఆస్తులు ఇవ్వవలసిన అవసరం లేకుండా పిల్లలే వాళ్ళ ఆస్తులుగా తయారు చేయాలన్నారు. బడి అనేక విషయాలు నేర్పుతోందని కానీ ఆ బడిలో చదువుతో పాటు సంస్కారం విద్యతో పాటు వినయం అందించాలని కానీ నేడు సాక్షరుల తయారు చేస్తుందని విద్యావంతులం తయారు చేయడం లేదని, నేటి విద్యా వ్యవస్థ ఆ విధంగా రూపకల్పన చేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్‌హై, జిల్లా ప్రధానకార్యదర్శి వీరాంజనేయులు, గౌరవాధ్యక్షులు ఎస్ రవి, సహాధ్యక్షుడు ఐవి రామిరెడ్డి, కోశాధికారి ఎన్ చిన్నస్వామి, కార్యదర్శులు పి బాల వెంకటేశ్వర్లు, ఎం సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్‌కె ఖాజా రహమ తుల్లా, పి రాజసులోచన, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ ఉమామహేశ్వరి, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ సత్యనారాయణ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, కె నాసర్ మొహమ్మద్, సిహెచ్ కోటేశ్వరరావు, బి బుజ్జిబాబు, లింగయ్య, కామేశ్వరరావులు పాల్గొన్నారు.

# ఉద్యమ వార్తలు

### శ్రీకాకుళం

2021 నుంచి ప్రపంచ బ్యాంకు అప్పుతో నడుస్తున్న సాల్ట్ పథకం ద్వారా ఆంధ్రాలో చేస్తున్న విద్యా రంగ సంస్కరణల వల్ల వచ్చిన లాభ నష్టాలపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షు లు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలుగు నేల, పోరాడి సాధించు కున్న మొట్టమొదటి భాషా సంయుక్త రాష్ట్రంలో తెలుగు మీడియం లేకుండా చేయడం సరికాదన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఆర్. మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో స్వేచ్ఛ బోధన చేయడానికి కావాల్సిన అనుకూల వాతావరణాన్ని ఏర్పర్చాలన్నారు. రోజుకో గందరగోళం లెక్కలతో ఉపాధ్యాయులని భయాందోళనకు, బెదిరింపులకు గురి చేయటం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య రాదనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్. బాబూరావు, బి. శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ఈ నెల 25న గుంటూరులో నిర్వహించనున్న రణభేరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### పార్వతీపురం మన్యం

ఆర్థిక విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ నిర్వహించే రణభేరి




కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మన్యం జిల్లా యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చింది. ప్రస్తుతం పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రశాంతంగా పాఠాలు చెప్పే వాతావరణం లేదని, దీనికి కారణం ప్రభుత్వం అనుసరించే విధానా లేనని ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీ మోహన్ రావు విమర్శించారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె. భాస్కరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుంచి ఆర్థిక బకాయిలు పేరుకుపోయాయని, వీటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ. భాస్కరరావు, కోశాధికారి కె. మురళి, జిల్లా కార్యదర్శులు ఎం. పైడిరాజు, ఎన్.శ్రీనివాసరావు, కె. కృష్ణారావు, బి. కూర్మారావు, ఎం. శంకర్రావు, బి.రామకృష్ణ, ఎన్.శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. మధుసూదన రావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి. వెంకటనాయుడు, అన్ని మండలాల యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విజయనగరం

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో.. విద్యార్థుల బాధ్యత మీది, ఉపాధ్యాయుల బాధ్యత తనదన్న ముఖ్యమంత్రి 15 నెలల పాలనలో టీచర్లకు ఏమి చేశారో చెప్పాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 7న యుటిఎఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక జెడ్పి మినిస్ట్రీయల్ భవనంలో నిర్వహించారు.

రాష్ట్రంలో 38% ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయన్నారు. మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసి, సింగిల్ టీచర్ స్కూళ్లను మూసేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవడం కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని పిలుపిచ్చారు.

అనంతరం కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు ప్రవేశపెట్టారు. సమావేశంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు డి.రాము, కె.విజయగౌరి, జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు, కార్యవర్గ సభ్యులు పార్వతి, భాస్కరరావు, సత్యశ్రీనివాస్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమేష్‌చంద్ర పట్నాయక్ పాల్గొన్నారు.

### విశాఖపట్నం

విశాఖపట్నం జిల్లా యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం జిల్లా యుటియఫ్ కార్యాలయం, హస్మి భవన్, ఎన్ ఎ డి నందు జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, పైగా ఉపాధ్యాయులపై యాప్‌ల భారం, విద్యాశక్తి కార్యక్రమాలు, పరీక్ష మూల్యాంకనం, ఆన్లైన్ అప్‌లోడ్, గ్రీన్ పాస్పోర్ట్ మొదలైన బోధనేతర పనులభారం విపరీతంగా ఉపాధ్యాయులపై ఉందనీ, ఇవి విద్యా బోధన సమయంకు ఆటంకంగా ఉంటున్నాయని తెలియజేశారు.

ఉత్తరాంధ్రలో సెప్టెంబర్ 15 నుండి 19 వరకు యుటిఎఫ్ రణభేరి జాత జరుగుతుందని, తదుపరి సెప్టెంబర్ 25న రాష్ట్ర కేంద్రంలో భారీ బహిరంగ సభ ద్వారా యుటిఎఫ్ రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ రణభేరి పోరాట కార్యక్రమంలో ఉపాధ్యా యులు అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఆర్ అంబేద్కర్ కార్యదర్శి వేదికను ప్రవేశపెట్టారు. విశాఖపట్నం జిల్లాలో సెప్టెంబర్ 19వ తేదీన రణభేరి జరుగుతున్నదని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక నివేదికను కొత్తపల్లి రాంబాబు ప్రవేశపెట్టారు. ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి తాడానా అప్పారావు, గౌరవధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, జిల్లా సహధ్యక్షులు ఎన్ ప్రభాకర్, ఎ విజయకుమారి, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, మహ్మద్ రిజ్వాన్, ఎమ్ రామకృష్ణ, రియాజ్ అహ్మద్, తాటికొండ జగన్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

### అనకాపల్లి

ఆర్థిక, ఆర్థికేతర సమస్యల సాధనకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి ప్రచార జాత నిర్వహించనున్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి తెలిపారు. సెప్టెంబర్ 7న అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో రణభేరి పోస్టరును ఆవిష్కరించారు.

ఉద్యోగ ఉపా ధ్యాయులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'రణభేరి' ప్రచార జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమా లను రద్దు చేయాలని కోరారు. అస్తవ్యస్తంగా పున:వ్యవస్థీకరించిన పాఠశాలల వ్యవస్థను సరిదిద్దాలని సూచించారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, గౌరవాధ్యక్షులు పి వెంకట్రావు రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లయ్యబాబు, కోశాధికారి జోగా రాజేష్, సీనియర్ నాయకులు రొంగలి ఉమాదేవి, ఎస్ ఎస్ నాగమణి, జీకేఆర్ స్వామి, అలివేలు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### కాకినాడ

యూటీఎఫ్ కాకినాడ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సీ హెచ్ సూరిబాబు అధ్యక్షతన ఆగష్టు 3న యుటిఎఫ్ హోమ్‌లో జరిగింది. ఈ సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి రవి చక్రవర్తి ప్రసంగిస్తూ ఉన్నత పాఠశాలల్లో విద్యాశక్తి కార్యక్రమం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకూ నిర్వహించడం వలన విద్యార్థులకు ఎంత మాత్రం ఉపయోగంగా లేదని ఆ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే హోంవర్క్, నోట్స్ కరెక్షన్, ప్రిపరేషన్, ఆన్లైన్ వర్క్‌లకు టైమ్ టేబుల్ నందు పీరియడ్లు కేటాయించాలన్నారు. యూటీఎఫ్ సీనియర్ నాయకులు కె సత్తిరాజు మాట్లాడుతూ యూటీఎఫ్ ఒక క్రమశిక్షణ కలిగిన సంఘం అని కార్యకర్తలు సమాజంలో ఉన్న మిగిలిన వర్గాల అభివృద్ధికి కూడా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఐ ప్రసాదరావు, టి అన్నారాము ప్రసంగించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి వి నగేష్ యూటీఎఫ్ 6నెలల కృషి రిపోర్ట్ ప్రవేశపెట్టారు. 25 మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల శాఖల రిపోర్ట్ అందజేశారు.

ఈ సమావేశములో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి నాగమణి, సహాధ్యక్షుడు వి వి రమణ, గౌరవ అధ్యక్షులు ఎం వి సాయిరాం, జిల్లా కార్యదర్శులు కె పెద్దరాజు, పి వి వి సత్య నారాయణ, ఎస్ వీరబాబు, ఏ సీతారామరాజు, డి కనక దుర్గా దేవి,పి గిరిధర్ గోపాలరావు, పి రాజబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు కె రాంబాబు, ఎస్ శ్రీరాములు, సీ హెచ్ వి రమణ, వివిధ మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఆడిట్ కమిటీ మెంబెర్స్, కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్స్, జిల్లా కౌన్సిలర్లు, మండల పట్టణ శాఖల ఆఫీస్ బే రర్లు పాల్గొన్నారు.

### డా॥ బిఆర్. అంబేద్కర్ కోనసీమ

పాఠశాల విద్యారంగ, ఆర్థికపరమైన సమస్యలపై సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు నిర్వహించే యుటిఎఫ్ రణభేరి జాతాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సురేంద్రకుమార్, ఎంటివివిఎస్. సుబ్బా రావు పిలుపునిచ్చారు.

అమలాపురం యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నందు సెప్టెంబర్ 13న జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్. కిషోర్ కుమార్, ఎస్.జ్యోతి బసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, ఉపా ధ్యాయులపై యాప్‌ల పని భారం, విద్యాశక్తి కార్యక్రమాలు, పరీక్ష మూల్యాంకనం, ఆన్‌లైన్ అప్‌లోడ్ మొదలైన బోధనేతర పనులు ఉపాధ్యాయులపై విపరీతమైన పని ఒత్తిడి కలగజేస్తున్నారని, వెంటనే బోధనేతర పనులు అన్ని రద్దు చేయాలని తెలియజేశారు. పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలని, డిఎలు విడుదల చేయాలని, ఐఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యార్థుల నూతన అడ్మిషన్లు అధికంగా చేసిన ఉపాధ్యా యులను అభినందించారు.

జిల్లా కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పెంకే వెంకటేశ్వర రావు, సహాధ్యక్షులు జివి రమణ, సీతాదేవి, కోశాధికారి సిహెచ్. కేశవరావు, జిల్లా కార్యదర్శులు, జిల్లాలో మండల, పట్టణశాఖల కార్యకర్తలు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక ధోరణులు, బోధనేతర పనులకు నిరసనగా సెప్టెంబర్ 15 నుంచి యుటిఎఫ్ తలపెట్టిన రణభేరి కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి జయకర్, ఏ షరీఫ్ పేర్కొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం సెప్టెంబర్ 14న రాజమండ్రి ఎల్ఐసి ఎంప్లాయిస్ హోమ్‌లో జరిగింది. రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణకుమారి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్. అరుణ కుమారి మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన సమావేశంలో సెప్టెంబర్, అక్టోబరులో వివిధ దశల్లో ఉద్యమాలు చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 17 తేదీన గోకవరంలో మొదలై సాయంత్రానికి కోనసీమ జిల్లా మండపేటకు చేరుతుందని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున బైక్ జాతాలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. అంతకుముందు ఉద్యమ పితామహులు అమర జీవులు స్వర్గీయ అప్పారి వెంకటస్వామి, వి సూర్యనారాయణ రాజు, పిబి ముత్తారావు, తెల్లమేకల వెంకట్రావు తదితరులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఉపాధ్యక్షురాలు ఎమ్ విజయగౌరీ, కోశాధికారి ఇవివి ఎస్ఆర్ ప్రసాద్ ప్రసంగించారు. కార్యదర్శులు కే రమేష్, చిలుకూరి శ్రీనివాసరావు, ఇ శ్రీమణి, మనోహర్, సిహెచ్ దయానిది, పి శ్రీనివాసమూర్తి, వి వెంకట రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపస్ రావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ అనిత, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

విద్యారంగ, ఆర్థిక సమస్యలపై ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు రణభేరిలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ భవనంలో యుటిఎఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆదివారం నిర్వహించారు.

సమావేశం ప్రారంభ సూచికంగా ఎన్.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని, యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి సరిపల్లి జయప్రభ ఎస్ఎఫ్ఐ పతాకాన్ని, పూర్వపు జిల్లా గౌరవాధ్యక్షులు మారెళ్ల మార్కండేయులు యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ఎస్. విజయరామరాజు అధ్యక్షత వహించారు. జిల్లా సహాధ్యక్షుడు ఫారం రాజశేఖర్ సమావేశానికి ఆహ్వానం పలికారు. గౌరవాధ్యక్షులు చెల్లుబోయిన పట్టాభిరామయ్య సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి. రామభద్రం కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టారు. కోశాధికారి పోలిశెట్టి క్రాంతి కుమార్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. 15 నుంచి జరిగే రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని 25న విజయవాడలో జరిగే బహిరంగ సభను విజయ వంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రభుత్వం ఉపా ధ్యయులను గౌరవించి అదే తమ ఘనకార్యంగా చెప్పుకుంటోం దని విమర్శించారు. ఉపాధ్యా యులకు స్వేచ్ఛగా అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పి. శివప్రసాద్, ఎస్.రత్నరాజు, డిజె.కుమార్, పి. కృష్ణకుమారి, డి. పద్మావతి, కె.బ్రహ్మయ్య, సిహెచ్. కుమార్బాబ్జి, ఎం.శ్రీనివాస్, కె. శ్రీరామకృష్ణ ప్రసాద్, కెవిస్సి హెచ్.సాయిరాం, డి. ఏసుబాబు, జి. లక్ష్మీనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లు జివివి.రామానుజరావు, ఎంవి. రాజశేఖర్, కేతా వెంకటేశ్వరరావు, బిజెవిడి. రాజ్యలక్ష్మి. బి.పిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**ఏలూరు**

సెప్టెంబర్ 7న ఏలూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జంగారెడ్డిగూడెంలో నిర్వహించారు. జంగారెడ్డిగూడెం డివిజన్ మండలాలు జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం సంయుక్తంగా నిర్వహణకు ఆతిథ్యం ఇవ్వడం జరిగినది. ఈ సమావేశాలకు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, ఉభయగోదావరి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి హాజరైనారు. మధ్యంతర కౌన్సిల్ సమావేశాలకు జిల్లా అధ్యక్షులు ముస్తఫా ఆలీ అధ్యక్షత వహించారు. ప్రధానకార్యదర్శి రవికుమార్ రుద్రాక్షి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. మిగిలిన నివేదికలు కూడా జిల్లా నాయకత్వం ప్రవేశపెట్టారు. రణభేరి పోస్టర్లను కరపత్రాలను నాయకత్వం ఆవిష్కరించారు. సమావేశానికి 150 మంది వరకు నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు హాజరైనారు. ప్రత్యేకంగా మహిళలు 50 మంది వరకు హాజరైనారు.

ఏలూరు జిల్లాలో 19వ తేదీన జరిగే జాతాలో వందలాదిమంది ఉపాధ్యాయులు హాజరవ్వాలని తీర్మానించారు. కౌన్సిల్ సమావేశా లలో ఖాళీగా ఉన్న జిల్లా కార్యదర్శి బాధ్యతలను ముదినేపల్లి మండల శాఖ ప్రధానకార్యదర్శి దుర్గాప్రసాద్‌ను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. మంచి ఆతిథ్యం ఇచ్చిన జంగారెడ్డిగూడెం మండలాలకు జిల్లా కమిటీ అభినందనలు తెలియజేసింది.

**ఎన్.టి.ఆర్.**

ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో సంఘం జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు అధ్యక్షతన ఆగష్టు 31న యుటియఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది.

యుటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్ మాట్లాడుతూ పాత పద్ధతిలోనే పరీక్షా విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ముందుగా ఎస్‌టిఎఫ్ఐ జెండాను పూర్వపు జిల్లా గౌరవాధ్యక్షు లు జి పాల్ బాబురావు, యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు పి వెంకటేశ్వర రెడ్డి ఆవిష్కరించారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఏ సుందరయ్య యుటిఎఫ్ చేసిన పోరాటాలు వివరించి భవిష్యత్తులో పాఠశాలల అభివృద్ధి, సంఘం అభివృద్ధి రెండు నేత్రాలుగా ఉపాధ్యాయులు పని ఉండాలని నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా కోశాధికారి ఈ నాగేశ్వరరావు ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కె గంగరాజు, బి. సూర్యనారాయణ, పి భవాని, రమణయ్య, లింగారెడ్డి, సిఐటియు నాయకులు సిహెచ్ సుధాకర్, మైలవరం మండలం నాయకులు ఎం తిరుపతిరావు, వి వసంతరావు, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

**కృష్ణా**

ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీలు కె ఎస్ లక్ష్మణరావు, బొడ్డు నాగేశ్వరావులు సూచించారు.

యుటియఫ్ కృష్ణాజిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆగష్టు 3న స్థానిక యుటిఎఫ్ జిల్లా శాఖ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన మాజీ ఎంఎల్సీ కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యారంగంలో దార్శనికత

కొరవడిందన్నారు. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు సమగ్ర శిక్ష పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి బలమైన విద్యావ్యవస్థ నిర్మించాయని, కానీ ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం ఇందుకు విరుద్ధంగా తక్కువ సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో నడుస్తున్న పాఠశాలలు పెరిగాయన్నారు. పాఠశాల విద్యను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఏ.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 34 వేల ప్రభుత్వ పాఠశాలలో 10 వేల పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల పనుల నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. బొడ్డు నాగేశ్వరావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రభుత్వం బకాయి ఉన్న రూ.22 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, 12వ వేతన సంఘాన్ని నియమించాలని, డీఏలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. షౌకత్ హుస్సేన్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కనక రావు మధ్యంతర నివేదిక ప్రవేశ పెట్టారు. తొలుత యుటియఫ్ నాయకులు మాజీ పి. రాందేవ్ జాతీయ పతాకాన్ని, ఎస్. పార్వతీశం ఎస్టిఎఫ్ఐ పతాకాన్ని ఎం.ఆరోగ్య స్వామి యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో కోశాధికారి ఎమ్. వరప్రసాద్, కార్యదర్శి టి. సీతారామయ్య, జిల్లా నేతలు జె. లెనిన్ బాబు, సి. హెచ్. రాజా శ్రీధర్, జె. ఝాన్సీ, నీలం ప్రభాకరరావు, యూటీఎఫ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు

ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15 నుండి 19వ తేదీ వరకూ రణభేరి ప్రచార యాత్రలు చేపడుతున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర ఎ.ఎన్.కుసుమకుమారి సహాధ్యక్షురాలు తెలియజేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్రావు అధ్యక్షతన జరిగిన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ 19న గుంటూరు జిల్లాలో జాతా జరుగుతుందన్నారు. ఈ జాతాలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కోశాధికారి ఎన్.తాండవకష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పూర్తిగా వదిలేశాయన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంత రావు మాట్లాడుతూ తక్షణమే 12వ పిఆర్ సి కమిటీని నియమించి, ఐఆర్ ఇవ్వాలని, బకాయిలు చెల్లించాలని కోరరు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎండి. దౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, కె.సాంబశివరావు, జి. వెంకటేశ్వరరావు, ఎం. గోవిందు, ఎం.డి. షకీలాబేగం, టి.ఆంజనేయులు, ఎ. శ్రీనివాస రావు, కె.రంగారావు, కె.కామాక్షి, కె.కేదార్నాథ్, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల

ప్రభుత్వ విధానాల వల్ల వెనకబాటుకు గురవుతున్న విద్యా రంగంలో సమస్యలు పరిష్కరించకుండా.. ఉపాధ్యాయులను దోషులుగా చిత్రీకరించే పని జరుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు అన్నారు. సెప్టెంబర్ 7న స్థానిక ఎన్జీవో హోంలో జరిగిన యుటిఎఫ్ బాపట్ల జిల్లా శాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశానికి కొమ్మోజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జడ వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు.

కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, తూర్పు-పశ్చిమ రాయలసీమ ఐదు ప్రాంతాలలో సెప్టెంబర్ 15 నుండి 19వ వరకు రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే సెప్టెంబర్ 25న విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, కోశాధికారి యం.వెంకటేశ్వరరెడ్డి నివేదికలు ప్రవేశ పెట్టగా కౌన్సిల్లో చర్చించి ఆమోదం తెలిపారు. తొలుత ఇటీవల మరణించిన ఉపా ధ్యాయులకు సంతాపం తెలియజేశారు. ఇటీవల బాపట్ల జిల్లా గేయం పాడిన బాపట్ల జిల్లా డిఈఓ ఆఫీస్ ఏఎస్ఓ సంజయ్ను దుశ్శాలువాతో సత్కరించారు. యుటిఎఫ్ రణభేరి పోస్టరును ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పాపారావు, ఉపాధ్యక్షులు బిక్షాల బాబు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్, ఆడిట్ కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రకాశం

ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి పాఠశాల వ్యవస్థను ప్రయోగ కేంద్రంగా మార్చిందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు దుయ్యబట్టారు. యుటిఎఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఒంగోలు టీటీడీ కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్హై అధ్యక్షతన ఆగష్టు 31న నిర్వహించారు.

12వ పిఆర్సి ప్రకటనను తీవ్ర నిర్లక్ష్యం చేయడం, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు 11వ పిఆర్సి బకాయిలు, డిఎ బకాయిలు, సిపిఎస్ నిధులు కలిపి మొత్తం సుమారు రూ.30వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉందని గుర్తు చేశారు.

ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు, గౌరవాధ్యక్షుడు ఎస్. రవి, సహాధ్యక్షులు ఐవి. రామిరెడ్డి, జి.ఉమామహేశ్వరి, కోశాధికారి ఎన్. చిన్నస్వామి, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కార్యదర్శులు, మండల శాఖల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నూతన పిఆర్‌సి కమిటీని నియమించాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఆగష్టు 31న నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సంఘం మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వివి శేషులు అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం వారిచ్చిన హామీల మేరకు పిఆర్‌సి కమిషన్ నియమించి వెంటనే 30శాతం ఐఆర్ ప్రకటించాలని డిఏలను ఇతర ఆర్థిక అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పాఠశాలలను బలోపేతం చేసేందుకు యుటిఎఫ్ కార్యకర్తలు శ్రమించాలన్నారు. అందుకు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించిన జిల్లా శాఖను అభినందించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ గత కౌన్సిల్ కాలము నుండి నేటి వరకు జిల్లా కమిటీ చేసిన కార్యక్రమాలను, భవిష్యత్తు కర్తవ్యాలను నివేదికను వినిపించారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరరావు మాట్లాడుతూ బోధ నేతర కార్యక్రమాలను ఉపాధ్యాయుల నుండి తొలగించాలని డిమాండ్ చేసారు. పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాబు రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు కష్ణారెడ్డి ఉదయ భాస్కర్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు మండల శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు, జిల్లా కౌన్సెలర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

### తిరుపతి

రాష్ట్రంలో విద్యారంగ సమస్యపై పోరాటాలు చేయాల్సిన సమయం ఏర్పడుతోందని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. కోటలోని రెడ్డి కళ్యాణమండపంలో నిర్వహించిన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిదిగా విచ్చేశారు. ఈ సదస్సుకు తిరుపతి జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది ఉపాధ్యాయులు తరలివచ్చారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందన్నారు. ప్రభుత్వంలో ఉపాధ్యాయులను సమాజంలో దోషులుగా చిత్రికరించే పని జరుగుతున్నదన్నారు. మరోవైపు ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వానికి మాటల్లో కనిపించే ప్రేమ చేతుల్లో కనిపించటం లేదన్నారు.

ఈ నెల 25న 'చలో విజయవాడ' పేరుతో రణబేరి మ్రోగించాలని నిర్ణయించడమైందన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.ఎస్.నాయుడు, జి.వి.రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ముత్యాలరెడ్డి, నెల్లూరు జిల్లా ప్రధానకార్యదర్శి చలపతి శర్మ, జిల్లా నాయకులు రామచంద్రయ్య, దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరు

పిఆర్‌సిని అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న డీఏలు, ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వర రావు డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్షులు ఎం. సోమశేఖర్ నాయుడు అధ్యక్షతన ఆగష్టు 25న యాదమరిలో జరిగిన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లిస్తామని, పీఆర్‌సిని వెంటనే అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటికి సంవత్సరం గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం అనంతరం యాదమరి ఎంఈవో రుక్మిణి, ఎంఈవో 2 ప్రసాద్‌ను శాలువ కల్పి జ్ఞాపికను అందించి సత్కరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు జీవి. రమణ, ఎస్ఎస్. నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణి గండన్, జిల్లా గౌరవ అధ్యక్షులు పి.సుధాకర్ రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు ఎస్. రెహానా బేగం, కోశాధికారి కె.ప్రసన్నకుమార్, నాయకులు పి.సురేష్, ఎస్పి.బాషా, పిఆర్. మునిరత్నం, సదాశివరెడ్డి, సీపీ. ప్రకాష్, దక్షిణమూర్తి, డి. ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

### కడప

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా పేర్కొ న్నారు. సెప్టెంబర్ 7న కడపలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ అధ్యక్షతన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా లక్ష్మిరాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించకపోవడం తగదన్నారు. 2023 జూలై మాసం నుంచి వేతన సవరణ చేపట్టి 12వ పిఆర్‌సిని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకు మార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరచడమే ధ్యేయంగా పనిచేస్తోందని అన్నారు. సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ట్రెజరర్ బి.రాజశేఖర్ రాహుల్, యూటీ ఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య, సి.వి.రమణ, చెరుకూరి శ్రీనివాసులు, ఎస్.ఎజాస్ అహ్మద్, టి.శివప్రసాద్, లక్ష్మి ప్రసన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, సీపీఎస్ జిల్లా కన్వీనర్ సి. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల**

పశ్చిమ రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 15 నుంచి 19 వరకు నిర్వహించే రణభేరి జాతాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 14న నంద్యాలలోని నిశాంతి భవన్‌లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉపాధ్యాయులను పాఠాలు చెప్పనివ్వకుండా బోధనేతర కార్యక్రమాలతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారని అన్నారు. అటెండెన్స్ మొదలు పెట్టి సాయంత్రం వరకు ఆన్‌లైన్ పనులతోనే ఉపాధ్యాయులు గడపాల్సి వస్తుందని అన్నారు. 2023లో అమలు చేయాల్సిన పిఆర్సి ప్రస్తావనే లేదన్నారు. ఈ డిమాండ్ల సాధనకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రణభేరి జాతాను ప్రారంభిస్తున్నామని తెలిపారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పివి. ప్రసాద్, జె.సుధాకర్ మాట్లాడుతూ కర్నూలులో రణభేరి జాతా ఈ నెల 15న ప్రారంభిస్తున్నామని తెలిపారు. యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతాను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసు బేరర్లు ఐజయ్య, సుబ్బారాయుడు, సత్య ప్రకాష్, నాగస్వామి నాయక్, ఎకె.సుజాత, బాబా ఫక్రుద్దీన్, రామ్ మోహన్, షమీమ్ భాను, మూర్తు జావలి, రామకృష్ణుడు, కిషోర్, నరసింహ రెడ్డి, ఖాసిం, అరవింద్ కుమార్, జాకీర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ దస్తగిరి, సభ్యులు రమణ, జాన్సన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, సబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**కర్నూలు**

టీచర్లను బోధనకే పరిమితం చేయాలని ఈనెల 15 నుంచి ప్రచార యాత్ర నిర్వహించాలని, 12వ పిఆర్‌సిని నియమించి, ఆర్థిక బకాయిలను చెల్లించాలని యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం తీర్మానించింది. యుటిఎఫ్ కోడుమూరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆగష్టు 31న కోడుమూరులో నిర్వహించారు.

రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వమని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లిస్తామని, పిఆర్‌సిని అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటికి 14 నెలలు గడిచినా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో ఉందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 12వ పిఆర్‌సిని నియమించి 30శాతం ఐఆర్ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలు, ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డిఎస్‌సి వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నవీన్ పాటి, జిల్లా అధ్యక్షులు రవికుమార్, హేమంత్ కుమార్, దావీదు, జీవిత, యోహాను, నీలకంఠ, రామచంద్ర, మద్దిలేటి, మార్క్, మధుశేఖర్, వెంకటేష్, చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం**

ఉపాధ్యాయులతోపాటు విద్యారంగం, ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన రణభేరి జాతాలో పెద్దఎత్తు పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, ఎస్.జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 15న నగరంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో యుటిఎఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు ఇవ్వలేదన్నారు. గత పిఆర్‌సి బకాయిలు రూ.30వేల కోట్లు ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. వెంటనే పిఆర్‌సి కమిషన్ నియమించి 30శాతం ఐఆర్ ప్రకటించాలని, సెల్‌ఫోన్ లేని పాఠశాల వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉపాధాయులు పెద్దఎత్తున పాల్గొని రణభేరి జాతాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య జిల్లా సహాధ్యక్షులు రామప్ప, సహాధ్యక్షురాలు సరళ, కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి ప్రమీల, అర్జున్, సంజీవ కుమార్, శేఖర్, సుబ్బరాయుడు, అబ్దుల్వహాబ్, మోడల్ స్కూల్ నాయకులు వెంకటేశులు, శివానంద, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

**శ్రీసత్యసాయి**

విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలపై పోరుబాటకు సిద్ధమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శెట్టిపి జయచంద్రా రెడ్డి, సుధాకర్రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని సేవా మందిర్ జడ్పీ హైస్కూల్ ఆడిటోరియంలో ఆగష్టు 31న పరిగి మండలశాఖ ఆధ్వర్యంలో జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ బడులను రక్షించుకోవడం, ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కార దశగా ముందుకెళ్లాల్సిన బాధ్యత యుటిఎఫ్ పై ఉందన్నారు. ప్రభుత్వాలు ఉపాధ్యాయ డిమాండ్లను పరిష్కరించే దిశగా ఆలోచించడం లేదని, కావున ఉద్యమాలే శరణ్యం అన్నారు. యుటియఫ్ రణభేరి జాతా చేపడతామని విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు ముందుకు రావాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భూతన్న, సహాధ్యక్షులు బాబు, సీతామాలక్ష్మి, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు తాహిర్వలి, శివశంకర్, నారాయణస్వామి, సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, నరేష్కుమార్, క్రిష్టప్ప, లతాదేవి, రామకృష్ణనాయక్, నరసింహప్ప, ఆడిట్ కమిటీ కన్వీనర్ మహంతేశ్వర్, ఎంవి. మారుతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ వార్తలు

## ఉత్తరాంధ్ర జిల్లాలు

యుటిఎఫ్ రణభేరి ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం జిల్లా పలాసలో సెప్టెంబర్ 15న ప్రారం భించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీరామ్మూర్తి ఆహ్వానం పలకగా జిల్లా అధ్యక్షులు ఎల్ బాబురావు అధ్యక్షతన ప్రారంభ సమావేశం నిర్వహించడం అయినది ముఖ్యఅతిథిగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు యూటీఎఫ్ రణభేరి బైక్ జాతాను డంకా మ్రోగించి ప్రారంభించారు. రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్రావు రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ జాతా కు నాయకత్వం వహించారు. ప్రారంభించిన వెంటనే పోలీసులు ర్యాలీలు అడ్డుకొనుగా తీవ్ర ఘర్షణ జరిగింది. అందరిని పోలీసుల అరెస్ట్ చేసి పలాస పోలీస్ స్టేషన్లో ఉంచి కేసు నమోదు చేశారు. సొంత పూచీపై మధ్యాహ్నం 12:30 గంటలకు విడుదల చేసిన అనంతరం జాతను నందిగాం, టెక్కలి, సంతబొమ్మాలి, కోటబొమ్మాలి,




నరసన్నపేట, మండలాల ఉన్నత పాఠశాలను సందర్శించి సమస్యలను సేకరించి ముగింపు సమావేశమును శ్రీకాకుళం లో యుటిఎఫ్ ఆఫీసు నందు కోశాధికారి బి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించి మొదటి రోజు బైక్ జాతాను రాత్రి 8 గంటలకు ముగించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి కోదండ రావు, ఆర్ దమయంతి, జెవి వి రాష్ట్ర కార్యదర్శి జి గిరిధర్,కె రమేష్, దాలయ్య, రమణ, వాసుదేవరావు, కె.వైకుంఠ రావు, బి ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు జాత పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల సీతంపేట నుంచి ప్రారంభించినది జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర భాస్కర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశం సభలో రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్రావు రాష్ట్ర కార్యదర్శి ఎస్ మురళీమోహన్ రావు ,ఎస్ కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్షులు తోట రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరిక భాస్కర్ రావు, కృష్ణా రావు, పైడి రాజు, కె గౌరునాయుడు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. జాతను రెడ్డి మోహన రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నీలకంఠాపురం,కురుపాం, పార్వతీపురం, సాలూరు మండలాలు వరకు వెళ్ళి సాలూరులో బోనెల విజయకుమార్ అధ్యక్షతన ముగింపు సభ జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహిం చడం అయినది.

మూడవరోజు రణభేరి జాత బొబ్బిలి ఎం.పి.డి.ఓ. ఆఫీసు నుండి ప్రారంభించడంజరిగినది. రాష్ట్ర టీమ్ రెడ్డి మోహన రావు, యస్ మురళీ మోహన రావు, యస్ కిషోర్ కుమార్లు జాతాను ప్రారంభించారు. జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభ లో విజయనగరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాస్, జే ఏ వి ఆర్ కె ఈశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమేష్ చంద్ర పట్నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు, కోశాధికారి చింత భాస్కరరావు,సీనియర్ నాయకులు కె విజయగౌరి, డి రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కస్తూరి, జిల్లా కార్యదర్శులు, మండలాల నాయకులు పాల్గొన్నారు అనంతరం రామభద్ర పురంలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ర్యాలీగా బొండపల్లి, గజపతినగరం , విజయనగరం గంట్యాడ మండలాల ఉన్నత పాఠశాలలను సందర్శించి యస్ కోట చేరుకొని దేవి గుడి సెంటర్ లో ముగింపు సభ గునూరు వెంకటరావు అధ్యక్షతన జరిగింది అనంతరం ర్యాలీ నిర్వహించి మూడవ రోజు జాతా అరకు ప్రాంతంలో అనంతగిరి మండలం నాయకులు రాత్రి 8 గంటలకు స్వాగతం పలికినారు.

నాలుగో రోజు రణభేరి బైక్ జాత ఏఎస్సార్ జిల్లా అరకులో గిరిజన సంఘం ఆఫీసు వద్ద ప్రారంభ సభ జిల్లా అధ్యక్షులు మహేష్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర నాయకత్వం రెడ్డి మోహన రావు, యస్ కిషోర్ కుమార్, వి శ్రీలక్ష్మి, సీనియర్ నాయకులు కె విజయగౌరి పాల్గొన్నారు. ఈ సభ లో జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రకాష్ ,దేముడు, జిల్లా కార్యదర్శులు మండలాల నాయకత్వం పెద్దసంఖ్యలో పాల్గొన్నారు అనంతరం, హుకుంపేట, డుంబిరి గూడ,పాడేరు మండలాల ఉన్నత పాఠశాలలను ర్యాలీగా సందర్శించి అనకాపల్లి జిల్లా మాడుగుల లో ఆహ్వానం పలకగా పబ్లిక్ మీటింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి చిన్నబ్బాయి అధ్యక్షతన జరిగింది అనంతరం ర్యాలీగా అనకాపల్లి చేరుకొని పి టి ఎఫ్ ఆఫీసులో ముగింపు సభలు జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజేష్ ,అక్కు నాయుడు, ప్రకాష్, రవి , తదితర నాయకత్వం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

5వ రోజు రణభేరి జాత విశాఖపట్నం జిల్లా ఆనందపురం జంక్షన్ వద్ద జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రారంభం సభ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర నాయకత్వం రెడ్డి మోహన రావు, యస్ కిషోర్ కుమార్, వి శ్రీలక్ష్మి జాతను ఢంకా మ్రోగించి ప్రారంభించారు. ప్రారంభ సభ లో సీనియర్ నాయకులు కె విజయగౌరి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఆర్ అంబేద్కర్, జిల్లా గౌరవ అధ్యక్షులు అనకాపల్లి పైడి రాజు, సహాధ్యక్షులు విజయ్ కుమారీ, ప్రభాకర్, కోశాధికారి రాంబాబు, జిల్లా కార్యదర్శులు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకత్వం పాల్గొన్నారు. అనంతరం ఆనందపురం, రాష్ట్రం లో పెద్దపాటశాల చంద్రంపేట, గురుద్వారా, సీతమ్మ ధార లో మున్సిపల్ పాఠశాల లు ర్యాలీగా

సందర్శించి సమస్యలు సేకరించి ఎన్ఏడి క్యూట్ ఆఫీసర్ యుటిఎఫ్ ఆఫీస్‌లో బహిరంగ సభ నిర్వహించి అనంతరం గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించి పాత గాజువాక సెంటర్ లో ముగింపు బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రియాజ్, రిజ్వాన్ ఎస్ ఎన్ రాజు, ఈ మంది ప్రసాద్, తదితర నాయకత్వం పాల్గొన్నారు.

**ఉభయ గోదావరి జిల్లాలు**

సెప్టెంబర్ 15న కాకినాడ జిల్లా తునిలో జాతా ప్రారంభమైంది. ఈ జాతాను సీనియర్ నాయకులు జి.సత్యన్నారాయణ గారు ప్రారంభించారు. 400 బైక్‌ల మీద ఉపాధ్యాయులు జాతాలో పాల్గొన్నారు. ఈ జాతాలో తేటగుంట, చేబ్రోలు, పిఠాపురం, గొల్లప్రోలు, జడ్‌పిహెచ్ఎస్ మరియు ఆనందభారతి మున్సిపల్ హై స్కూల్ కాకినాడ... సాలిపేట గర్ల్స్ హైస్కూల్ కాకినాడ... సందర్శించడ మైనది. తుని ,అన్నవరం, కత్తిపూడి, పిఠాపురం, కాకినాడ ,పెద్దాపురం, జగ్గంపేట, ఏలేశ్వరం నందు పబ్లిక్ మీటింగ్ మరియు ప్రెస్ మీట్ లు నిర్వహించడం అయినది. ఈ జాతాలో రాష్ట్ర కార్యదర్శులు అరుణ కుమారి, చక్రవర్తి, సుభాషిని, శ్రీదేవి పాల్గొనినారు. టీచర్ ఎమ్మెల్సీ బి. గోపి మూర్తి జాత ప్రారంభం నుండి ముగింపు వరకు,. తూర్పుగోదావరి జిల్లా నుండి నలుగురు బాధ్యులు, కోనసీమ జిల్లా నుండి అయిదుగురు బాధ్యులు, ఏలూరు నుండి ఒకరు, భీమవరం జిల్లా నుండి ముగ్గురు జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

రెండవ రోజు రణభేరి జాత అల్లూరి సీతారామరాజు జిల్లాలో రాజవొమ్మంగిలో ప్రారంభమై దేవి పట్నంలో ముగించడమైనది. ఈ జాతాలో తూర్పుగోదావరి జిల్లా నుండి ఐదుగురు, కాకినాడ జిల్లా నుండి ముగ్గురు, కోనసీమ నుండి ఇద్దరు, ఏలూరు నుండి ఒకరు జిల్లా బాధ్యులు పాల్గొనడం అయినది. రాష్ట్ర కార్యదర్శులు అరుణకుమారి, చక్రవర్తి పాల్గొన్నారు. ఈ జాతాలో రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం, దేవీపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు సింగంపల్లి, కొట్టం పాలెం, అడ్డతీగల, గంగవరం, రంపచోడవరం ఆశ్రమ హై స్కూల్స్ సందర్శించడం అయినది. జాతకు పోలీసు వారి నుండి అడుగడుగునా నిర్బంధము ఎదురైనప్పటికీ అధిగమించి 200 పైబడి బైకులు జాతాలో పాల్గొనడం అయినది.

మూడవరోజు జాత తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో ప్రారంభమైనది. ఈ జాతాలో గోకవరం, గుమ్మళ్ళదొడ్డి, కోరుకొండ, దోసకాయల పల్లి, రాజానగరం, లాలాచెరువు, ధవలేశ్వరం గర్ల్స్ హై స్కూల్, ధవలేశ్వరం బాయ్స్ హై స్కూల్, కడియం హై స్కూల్ సందర్శించడం అయినది. లాలాచెరువు మున్సిపల్ ఉన్నత పాఠశాల, నెహ్రూ నగర్ మున్సిపల్ హైస్కూల్ సందర్శించడం అయినది. తూర్పుగోదావరి జిల్లాలో జాత ముగించుకొని కోనసీమ జిల్లాకు కడియం వద్ద అందజేయడం అయినది. కోనసీమ జిల్లాలో తాపేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్, మండపేట గర్ల్స్ హై స్కూల్ సందర్శించడం అయినది. మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద, మాచవరం దగ్గర, రామచంద్రపురం, ముమ్మిడివరం, అమలాపురం గడియారం స్తంభం సెంటర్ దగ్గర పబ్లిక్ మీటింగ్స్ నిర్వహించడం అయినది. ఈ జాతాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి, రాష్ట్ర కార్యదర్శులు అరుణకుమారి, చక్రవర్తి, జ్యోతిబసు మరియు రాజమండ్రి, కాకినాడ, కోనసీమ, ఏఎస్ఆర్ జిల్లా ప్రధాన బాధ్యులు పాల్గొనడం అయినది. 200 బైకులతో జాత నిర్వహించడం అయినది. కోరుకొండ, రాజమండ్రి, మండపేట, ముమ్మిడివరంలో ప్రెస్ మీట్ నిర్వహించడమైనది.

4వ రోజు అమలాపురం యుటియఫ్ జిల్లా కార్యాలయం నుండి జాతగా గడియారం స్తంభం మీదుగా మామిడికుదురు, రాజోలు, పి. గన్నవరం చేరుకొని అక్కడ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది. అనంతరం జెడ్.పి.హెచ్.ఎస్., అంబాజీపేట నందు మన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ గారు అడ్రస్ చేసి ఉన్నారు. తరువాత జెడ్.పి.హెచ్.ఎస్., కొత్తపేట నందు ఉపాధ్యాయుల నుండి విజ్ఞాపన పత్రం తీసుకోవడం జరిగింది. తదుపరి జెడ్.పి.హెచ్.ఎస్. (బాలురు), రావులపాలెం నందు ఉపాధ్యాయుల నుండి విజ్ఞాపన పత్రం సేకరించడం జరిగింది. తదనంతరం భారీ ర్యాలీగా సిద్ధాంతం చేరుకొని పశ్చిమగోదావరి జిల్లాకు మధ్యాహ్నం రణభేరి జాతాను అందజేయుట జరిగింది.

మధ్యాహ్నం 12 గంటలకు సిద్ధాంతం బ్రిడ్జి దగ్గర పశ్చిమగోదావరి జిల్లాలలోకి జాతా ప్రవేశించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ గారు జెండా ఊపి ప్రారంభించారు మరియు రాష్ట్ర కార్యదర్శులు చక్రవర్తి, జ్యోతిబసు, బి.సుభాషిని కె.శ్రీదేవి, కోనసీమ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు కోనసీమ నుంచి వచ్చిన 20 మంది కార్యకర్తలతో జాత ప్రారంభం అయినది. పశ్చిమగోదావరి జిల్లా నుంచి సిద్ధాంతం నుండి 230 బైకులతో మొత్తంగా 280 కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధాంతం హైస్కూలు ప్లస్ వదలి జిల్లా పరిషత్ హైస్కూలు కోడూరు మండలం జున్నూరు హైస్కూల్ ప్లస్ పాలకొల్లు మున్సిపాలిటీ బి ఆర్ వి మున్సిపల్ హై స్కూల్, జాత లంకలకోడేరు జిల్లా పరిషత్ హైస్కూల్ వీరవసరం సెంటర్ వీరవాసరం జిల్లా పరిషత్ హై స్కూల్, భీమవరం పట్టణంలో పెద్ద ర్యాలీగా ప్రదర్శన జరిగింది. పెప్పర పెంటపాడు మీదుగా తాడేపల్లిగూడెం పట్టణంలోకి జాతర ప్రవేశించింది. తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రదర్శనతో ముగింపు జరిగింది.

5వ రోజు జాత ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నాచుగుంటలో ప్రారంభమైంది. ఈ జాతాలో జెడ్‌పిహెచ్ఎస్ నారాయణపురం, జెడ్‌పిహెచ్ఎస్ భీమడోలు, జెడ్‌పిహెచ్ఎస్ పంగిడిగూడెం, రావికంపాడు హై స్కూల్, ద్వారకాతిరుమల రెసిడెన్షియల్ హై స్కూల్, జంగారెడ్డిగూడెం హై స్కూల్, టీ నర్సాపురం జెడ్‌పిహెచ్ఎస్ ఎర్రగుంటపల్లి జెడ్‌పిహెచ్ఎస్ చింతలపూడి

జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్స్, చింతలపూడిలో పబ్లిక్ మీటింగ్‌లలో ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి మాట్లాడటం అయింది. రాష్ట్ర కార్యదర్శులు ఎన్. అరుణకుమారి, బి సుభాషిణి ఎస్ జ్యోతిబసు, టీ.జి.ఆర్.చక్రవర్తి, బి.శ్రీదేవి పాల్గొన్నారు. కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్. సూరిబాబు మరియు తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పి. జయకర్, ప్రధాన కార్యదర్శి ఏ.షరీఫ్, ఏలూరు జిల్లా ప్రధాన బాధ్యులు ఆర్. రవికుమార్, షేక్ ముస్తఫా ఆలీతో పాటు సుమారు 200 మంది కార్యకర్తలు బైకు జాతాలో పాల్గొన్నారు. ఏలూరు యుటిఎఫ్ కార్యాలయము నందు ముగింపు సభ జరిగింది.

**కృష్ణా - గుంటూరు జిల్లాలు**

మొదటి రోజు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో పూర్వ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు జాతాని ప్రారంభించారు. ఈ జాతా జగ్గయ్యపేట అనంతరం చిలకల్లు, గౌరవరం మీదుగా నందిగామ, కంచికచర్ల, పరిటాల, మూలపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలవడం జరిగింది. అనంతరం విజయవాడ ఏకెటిపి స్కూల్, గాంధీ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ జాతాలో ఎన్‌టిఆర్ జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు వందమందికిపైగా పాల్గొన్నారు. అత్యంత ఉత్సాహ పూరితంగా ఈ జాతా జరిగింది.

ఈ జాతాలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహర్‌కుమార్, కె.ఏ.ఉమామహేశ్వర రావుతో పాటు ఎన్.టి.ఆర్. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనిసవారావు, ఎ.సుందరయ్య, జిల్లా సహాధ్యక్షులు ఎన్.కృష్ణయ్య, పి.లీల, కార్యదర్శులు మహేశ్వర వెంకటేశ్వరరావు, కె.గంగరాజు, డి.హరిప్రసాద్, బి.రెడ్‌స్టార్, జె.సుదానంద్, షేక్ ప్రైమరీ సాహెబ్, బి.సూర్యనారాయణ, ఎం. లింగారెడ్డి, పి.భవాని, ఎ.అనంతకుమార్, జె.గంగరాజు, కె.నాగేశ్వర రావు, ఏ.గోపాలకృష్ణ, ఎ.భరత్, ఎం.లలిత శ్రీ, ఎ.నరసింహరావు, పి.వెంకటేశ్వరరావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రెండవ రోజు కృష్ణా జిల్లా గన్నవరంలో ప్రారంభమైనది. 100మందికి పైగా ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు. గన్నవరం నుండి బయలు దేరిన ర్యాలీ పునాదిపాడు, కంకిపాడు, ఉయ్యూరు, పామర్రులలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు జాతా ప్రాధాన్యతను వివరిస్తూ గుడివాడ చేరింది. గుడివాడ మున్సిపల్ పాఠశాల అనంతరం గుడ్లవల్లేరు, పెడన, మచిలీపట్నం, చల్లపల్లి మీదుగా అవనిగడ్డ పాఠశాలలను సందర్శిస్తూ జాతా విజయవంతంగా నడపబడింది.

రెండవ రోజు జాతాలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీలు, కె.ఎస్.లక్ష్మణ రావు, బొడ్డు నాగేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శులు ఎస్‌పి. మనోహర్ కుమార్, కె.ఏ.ఉమామహేశ్వరరావులతో పాటు కృష్ణా జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఎం.డి.షౌకత్ హుస్సేన్, బి.కనకారావు, జిల్లా గౌరవాధ్యక్షులు జె.లెనిన్ బాబు, సహాధ్యక్షులు ఎం.ప్రభాకరరావు, జె.ఝాన్సీ, కార్యదర్శులు ఎ.వి.వరలక్ష్మి, పి.పద్మాంజలి, ఇతర కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాదరావు, భగీరధి, అధిక సంఖ్యలో మండల, పట్టణ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మూడవ రోజు బాపట్ల జిల్లా రేపల్లెలో జాతాను యుటియఫ్ సీనియర్ నాయకులు కె.సాయిప్రసాద్, సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రారంభించారు. రేపల్లె పట్టణంలో సుమారు 100మందితో పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. రేపల్లె నుండి నిజాంపట్నం మండలం జెడ్‌పిహెచ్‌ఎస్ ముత్తుపల్లి మీదుగా నగరం మండలం జెడ్‌పిహెచ్‌ఎస్ నగరం పాఠశాలను సందర్శించడం జరిగింది. అనంతరం చెరుకుపల్లి మండలం, జెడ్‌పిహెచ్‌ఎస్ గుళ్లపల్లి, పి.వి.పాలెం మండలం జెడ్‌పిహెచ్‌ఎస్ చందోలు, కర్లపాలెం మండలం జెడ్‌పిహెచ్‌ఎస్ యాజలి పాఠశాలను సందర్శిస్తూ బాపట్ల పట్టణానికి జాతా చేరింది. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నా రేపల్లెలో జాతాతో ప్రారంభమైన ఉపాధ్యాయులు బాపట్ల వరకు చేరుకున్నారు. బాపట్ల ర్యాలీ అనంతరం చీరాల మోడల్ స్కూల్, పర్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీదుగా ఇంకొల్లు, పంగులూరు, అద్దంకి జాతా చేరింది. అనంతరం మార్టూరు వరకు జాతా ఘనంగా నిర్వహించడమైనది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు చివరి వరకు కొనసాగారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.వినయ్‌కుమార్, ఎ.శ్రీనివాసరావులతో పాటు అందరూ జిల్లా కార్యదర్శులు, సహాధ్యక్షులు, మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకత్వం జాతా విజయవంతంలో భాగస్వాములైనారు.

నాలుగవ రోజు పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో జాతా ప్రారంభమైంది. చిలకలూరిపేట శారద హైస్కూల్, నరసరావుపేట మున్సిపల్ బాలుర హైస్కూల్, మున్సిపల్ బాలికల హైస్కూల్ ఉపాధ్యాయులను సందర్శిస్తూ జాతా సాగినది. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నకిరికల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడుగురాళ్ల ఉపాధ్యాయులను కలవడం జరిగింది. పిడుగురాళ్లనుంచి సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది. అనంతరం సత్తెనపల్లి నందిగామ వద్ద గుంటూరు జిల్లాలోకి జాతా ప్రవేశించింది. 100 బైక్‌లు, 150మంది ఉపాధ్యాయులు జాతాలో పూర్తిస్థాయిలో కొనసాగారు. అత్యంత విజయవంతంగా జరిగింది.

ఈ జాతాలో మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్, గౌరవాధ్యక్షులు ఖాసీంపీరా, సహాధ్యక్షులు జె.వి.డి.నాయక్, ఎ.బాగేశ్వరీదేవి, కోశాధికారి రవిబాబు, కార్యదర్శులు ఉష శౌరి రాణి, టి.వెంకటేశ్వర్లు, తిరుపతి

స్వామి, నాసర్ రెడ్డి, జమాల్, లింగయ్య, అజయ్‌కుమార్, జిలానిలతో బాటు మండల, పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నాలుగవ రోజు రాత్రి కొర్రపాడు జాతాకి గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు స్వాగతం పలికారు.

ఐదవ రోజు గుంటూరు యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జాతాను మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు జాతాను ప్రారంభించారు. జాతా పట్టణంలోని లాడ్జీ సెంటర్ స్థంబాలగరువు మీదుగా ఎస్.సి.ఎం.పి. మున్సిపల్ హైస్కూల్, ఎస్‌కెబిపిఎం మున్సిపల్ హైస్కూల్ వేణుగోపాల నగర్, ఏ.టి.అగ్రహారంలోని ఎస్‌కెబియం హైస్కూల్ ఉపాధ్యాయులను కలవడం జరిగింది. అద్భుతమైన స్పందన వచ్చింది. అనంతరం ఏటుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రత్తిపాడు జిల్లాపరిషత్ ఉన్న పాఠశాల, జెడ్‌పిహెచ్‌ఎస్ పెదనందిపాడు అనంతరం జెడ్‌పిహెచ్‌ఎస్ కాకుమానుకు జాతా చేరింది. అనంతరం పొన్నూరు పట్టణంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ నిడుబ్రోలు తెనాలి పట్టణానికి చేరినది. తెనాలి పట్టణంలో ముగింపు సమావేశం జరిగింది.

ఐదవ రోజు జాతాలో ఉదయం 9 గంటలకు ప్రారంభమైన జాతా పాల్గొన్న ప్రతి ఉపాధ్యాయులు 150మందికి పైగా ముగింపు దాకా కొనసాగటం ఒక ప్రత్యేకత అడుగడుగుగాన ఉపాధ్యాయుల నిరాంజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమ కుమారి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్, రాష్ట్ర ప్రచురణల విభాగం ఎం.హనుమంతరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యు.రాజశేఖర రావు, ఎం.కళాధర్, గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాస రావు, సహాధ్యక్షులు జి.వెంకట్టేశర్లు, వై.నాగమణి, కోశాధికారి ఎం.డి.దౌలా, కార్యదర్శులు సిహెచ్.అదినారాయణ, కె.సాంబశివ రావు, జి.వెంకటేశ్వరరావు. ఎండి షకీలా బేగం, టి. పి.ఆంజనేయులు, ఎం.గోవింద్, అడవి శ్రీనివాసరావు, కె.రంగరావు, కే కామాక్షి, బి.ప్రసాద్, కె.కేధార్‌నాద్, రాష్ట్ర కౌన్సిలర్స్ బి.అదిలక్ష్మి, డి.సాయికృష్ణ, ఎస్.బసవేశ్వేరరావు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### తూర్పు రాయలసీమ జిల్లా

మొదటి రోజు చిత్తూరు జిల్లా పలమనేరులో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు జాతాను ప్రారంభించారు. పలమనేరు నుండి బంగారుపాలెం మీదుగా చిత్తూరు దర్గా సెంటర్ డిఇఓ ఆఫీస్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీనుద్దేశించి మాజీ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడారు. తదుపరి ఎస్ఆర్ పురం నుండి నగరిలోకి జాతా ప్రవేశించింది. అక్కడ నుండి తిరుపతి జిల్లా పుత్తూరుకు జాతా చేరుకుంది. మొదటి రోజు అత్యంత విజయవంతంగా జాతా జరిగింది. ఈ జాతాలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎస్ నాయుడు, జి.వి.రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సోమశేఖర్‌నాయుడు, మణిగండన్, జిల్లా కార్యదర్శులు, మండల, పట్టణ బాధ్యులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెండవ రోజు నగరి నుండి తిరుపతి పట్టణానికి జాతా చేరుకున్నది. ఈ జాతాను తిరుపతిలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ ప్రారంభించారు. తిరుపతి పట్టణంలో దాదాపు గంటపాటు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకటగిరి, శ్రీకాళహస్తి మీదుగా సూళ్ళూరుపేట బాలికల ఉన్నత పాఠశాలకు జాతా చేరింది. తదనంతరం నాయుడుపేట, గూడూరు, చిల్లకూరు బైపాస్ నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ జరిగింది.

రెండవ రోజు 150 బైక్‌లతో జాతా దిగ్విజయంగా జరిగింది. ఈ జాతాలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.జె.రాజశేఖర్, కె.ముత్యాలరెడ్డి, జిల్లా నాయకత్వం డి.రామచంద్రయ్య, ఎన్.కుమారస్వామి, కె.ఎస్.బి. సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శులు, మండల, పట్టణ బాధ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మూడవ రోజు నెల్లూరు జిల్లా పొదలకూరునందు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు బైక్ జాతాను ప్రారంభించారు. పొదలకూరు బస్టాండ్ సెంటర్‌లో బైక్ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. తదుపరి నెల్లూరు ఎన్‌జిఓ హోం నుండి గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా బుచ్చిరెడ్డిపాలెం, ఆత్మకూరు మీదు ఉదయగిరి పూరవీధులలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. తదనంతరం వింజమూరు కలిగిరి మీదుగా కావలికి జాతా చేరుకుంది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వివి శేషులు, జి.వి.చలపతిశర్మ, జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, ఎం.సి.అచ్చయ్య, పి.సుభాషిణి, ఎ.మురళీధరరావు, జిల్లా కార్యదర్శులు, మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగవ రోజు కావలి కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు జాతాని ప్రారంభించారు. కావలి నుండి కందుకూరు పాముడు రోడ్డు సెంటర్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ జరిపారు. కందుకూరులో రణభేరి జాతా పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, నెల్లూరు జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.చలపతి శర్మ చేతులు మీదుగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎస్.కె.అబ్దుల్‌హై కు అందించడం జరిగింది.

తదుపరి కందుకూరు నుండి కనిగిరికి రణభేరి జాతా చేరుకుంది. కందుకూరులో రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు, పూర్వ కార్యదర్శి మిగడ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కళాకారులు బృందం పార్వతీశం, సుబ్రహ్మణ్యం, గోపీనాథ్, విజయకుమార్‌లు ఆట, పాటలతో అలరించారు. జాతా రాత్రి గిద్దలూరుకి చేరుకుంది. గిద్దలూరు నుండి 150 బైక్‌లతో ర్యాలీ నిర్వహించి తదుపరి బెస్తవారి పేట నుండి మార్కాపురంకు జాతా చేరుకుంది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎస్.కె.అబ్దుల్‌హై, గౌరవాధ్యక్షులు ఎస్.రవి, సహాధ్యక్షులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజు మార్కాపురం జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలతో బాటు వివిధ పాఠశాలలను జాతా సందర్శించింది. తదనంతరం కొనకమిట్ల మండల కేంద్రానికి చేరుకున్నది. పొదిలి, దర్శి, చీమకుర్తి మీదుగా సంతనూతలపాడుకు జాతా చేరుకుంది. కుండపోత వర్షాన్ని లెక్కచేయకుండా 100మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఒంగోలుకు జాతా చేరుకున్న అనంతరం నెల్లూరు బస్టాండ్‌లో ర్యాలీ, ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కె.అబ్దుల్‌హై, డి.వీరాంజనేయులు, ఎస్.రవి, ఉమామహేశ్వరి, ఓ.వీరారెడ్డి, జిల్లా కార్యదర్శులు, మండల, పట్టణ శాఖల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమ రాయలసీమ జిల్లాలు**

పశ్చిమ రాయలసీమ ప్రచార జాతా సెప్టెంబర్ 15 న కర్నూలు జిల్లా పరిషత్ నుండి రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ యు.టి.ఎఫ్. జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ నుండి బైకులతో పెద్దపాడు మీదుగా కోడుమూరు చేరుకుంది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. బాలురు మరియు బాలికల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సమీప మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జాతా గోనెగండ్ల మీదుగా ఎమ్మిగనూరు చేరుకుంది. అక్కడ సోమప్ప సర్కిల్ మరియు 106 ఉపాధ్యాయులు, 3600 మంది విద్యార్థులు కలిగిన రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రభుత్వ పాఠశాల జి.ప.బాలికోన్నత పాఠశాలలో ప్రచార కార్యక్రమం జరిగింది. పత్తికొండ మీదుగా గుంతకల్లు చేరుకొని రాత్రి బస చేసి, 16 ఉదయాన్నే బాలికోన్నత పాఠశాలలో పతాకావిష్కరణతో ప్రచారం ప్రారంభించి కొనకొండ్ల, వజ్రకరూరు మీదుగా ఉరవకొండ, బెళుగుప్ప, కళ్యాణదుర్గం, అనంతపురం మీదుగా పెనుకొండ చేరుకొని రాత్రి అక్కడే బస చేసి 17 న ఉదయాన్నే బాలికోన్నత పాఠశాల నుండి మాజీ ఎమ్మెల్సీ డా.ఎం.గేయానంద్ భేరి మ్రోగించడంతో ప్రారంభమైన ప్రచార జాతా సోమందేపల్లి, గోరంట్ల, కదిరి, రాయచోటి మీదుగా రాజంపేట చేరుకుంది. రాత్రి అక్కడే బస చేసి 18 ఉదయాన్నే రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు తో కలిసి రైల్వే కోడూరు లో ప్రారంభించిన జాతా పుల్లంపేట మోడల్ స్కూల్, రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, మాధవరం మీదుగా కడప చేరుకొని రాత్రి బస చేసి 19 ఉదయాన్నే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ తో కలిసి బద్వేలు నుండి ప్రారంభించిన జాతా పోరుమామిళ్ల, మైదుకూరు, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లె మీదుగా డోన్ చేరుకొని అక్కడ బైకు యాత్రతో రాత్రి 10 గం.లకు అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తల జే జే ల మధ్య ప్రధాన కార్యదర్శి భేరి మ్రోగించి జాతాను ముగించారు.

ఈ ప్రచార జాతా మొదలైనప్పటి నుండి చివరి వరకు రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ తో పాటు రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా మరియు ఎస్.జయచంద్రారెడ్డి లు మంచి సమన్వయముతో నడిపించారు. వీరితో పాటు ఆ యా జిల్లాల్లో ప్రచార సమయాల్లో సంబంధిత జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనగా కర్నూలు నుండి రవికుమార్, నవీన్ పాటి, అనంతపురం నుండి గోవిందరాజులు, లింగమయ్య, శ్రీసత్యసాయి నుండి సుధాకర్, అన్నమయ్య నుండి హరి ప్రసాద్, జాబిర్, కడప నుండి విజయకుమార్, మహేష్ బాబు, నంద్యాల నుండి ప్రసాద్, సుధాకర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, రమణయ్య లతో పాటు ఆ యా జిల్లాల కార్యవర్గ సభ్యులు, సమీప మండలాల ప్రధాన బాధ్యులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలు సందర్శించినప్పుడు ఉపాధ్యాయుల నుండి మంచి స్పందన ఉన్నది. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఎం.టి.ఎస్.ఉపాధ్యాయులు,భాషా పండితులు, తదితరులు వినతి పత్రాలు ఇచ్చారు. బద్వేలు పట్టణంలో ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ వంటి విద్యార్థి, యువజన సంఘాలు రణభేరి కి పూలు చల్లుతూ సంఘీభావం తెలిపాయి. అనేక చోట్ల ఉపాధ్యాయులు డప్పులతో స్వాగతం పలికారు. విద్యారంగ, ఆర్థిక సమస్యల సాధనకై యు టి ఎఫ్ మ్రోగించిన రణభేరి ఉద్దేశ్యాన్ని, చైతన్యాన్ని ప్రచారం చేస్తూ సెప్టెంబర్ 25 గుంటూరు రణభేరి సభకు ఆహ్వానిస్తూ ప్రచార జాతా ఉత్సాహంగా ఫలభరితంగా సాగింది.

## కా॥ జియావుద్దీన్.. జోహర్లు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా విశేష సేవలు అందించిన కా॥ జియావుద్దీన్ సెప్టెంబర్ 7న ఖమ్మం జిల్లాలో మరణించారు. జియావుద్దీన్‌గారు అంటే ఒక ఫైర్. భద్రాచలం ఐటీడీఏలో జియావుద్దీన్‌గారు ప్రాతినిధ్యం చేయడానికి, కోఆర్డినేషన్ మీటింగ్‌లకు వస్తున్నా రంటే అధికారులకు ముచ్చెమటలు పోసేవి. యుటిఎఫ్ సభ్యులకు ఒక గొడుగు లాగా ఎండకు, వానకు అన్ని కష్టాలలో ఎప్పుడూ తోడుగా ఉండేవారు. అదేవిధంగా మంచి సామాజిక స్ఫూర్తితో వయోజన విద్యా కార్యక్రమాలలో కూడా విస్తృతంగా పాల్గొన్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా వామపక్ష భావజాలంతో సిపిఎం పార్టీ తరపున తిరుమల పాలెం జడ్పిటిసిగా ఎన్నికై అత్యంత నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. మరణించేంత వరకు కూడా తన అభ్యుదయ భావాలకు కట్టుబడి ఉండేవారు కొందరే ఉంటారు. అందులో కామ్రేడ్ జియావుద్దీన్ గారు ముందు వరుసలో ఉంటారు. అందరికీ మార్గదర్శి కామ్రేడ్ జియావుద్దీన్ గారికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పక్షాన జోహార్లు అర్పిస్తుంది.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## సాధారణ సేవా నిధిపై వడ్డీ రేటు 7.1% - 01.07.2025 నుండి 30.09.2025 వరకు 2025-26 ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Provident Fund - Interest rate on General Provident Fund (Andhra Pradesh) for the subscribers of GPF and other similar funds at the rate of 7.1% (Seven point One percent) per annum with effect from 01.07.2025 to 30.09.2025 for the F.Y. 2025-26 – Orders - Issued.

**FINANCE (HR-III- PENSION & GPF) DEPARTMENT**

**G.O.RT.No. 2345** **Dated: 26-08-2025**

**Read the following:**

1. G.O.RT.No.1590, Finance (HR-III- PENSION & GPF) Department, Dated:28.04.2025
2. Resolution F.No.5(3)-B(PD)/2023, Government of India, Ministry of Finance, Department of Economic Affairs (Budget Division), dt:2nd July,2025.

***

**ORDER:**

According to Rule 13(1) of General Provident Fund (Andhra Pradesh) Rules 1935, Government shall pay to the credit of the account of a subscriber interest at such rate as may be determined for each year according to the method of calculation prescribed from time to time by the Government of India for payment of interest on subscription to the General Provident Fund in respect of Central Services.

2. In the G.O.1st read above, the State Government have adopted the interest rate of 7.1% per annum for the period from 1st January 2025 to 30th June 2025 for the 4th quarter of F.Y.2024-25 & 1st quarter of C.F.Y 2025-26 on the following Provident Funds and other similar funds maintained by the Government of Andhra Pradesh on par with rates of Government of India.
   a. The General Provident Fund (Andhra Pradesh) Rules1935
   b. The Electricity Department Provident Fund Rules.
   c. Emergency Cut and Compulsory Saving Rules, 1949.
   d. Government Distilleries Employees Provident Fund
   e. Andhra Pradesh Government Life Insurance Fund.
   f. Andhra Pradesh Employees Welfare Fund Rules.
3. In the reference 2nd read above, the Government of India have announced that, during the year 2025-26, accumulations at the credit of subscribers to the General Provident Fund and other similar funds shall carry interest at the rate of 7.1% (Seven point one percent) w.e.f. 1st July 2025 to 30th September 2024. This rate will be in force w.e.f. 1st July 2025.
4. Government after careful examination of the matter hereby order to adopt the 2025 to 30th September 2025 during the 2nd quarter of the C.F.Y.2025-26 on the following Provident Funds and other similar funds maintained by the Government of Andhra Pradesh on par with rates of Government of India. This rate will be in force w.e.f 1st July 2025.
   a. The General Provident Fund (Andhra Pradesh) Rules 1935
   b. The Electricity Department Provident Fund Rules.
   c. Emergency Cut and Compulsory Saving Rules, 1949.
   d. Government Distilleries Employees Provident Fund
   e. Andhra Pradesh Government Life Insurance Fund.
   f. Andhra Pradesh Employees Welfare Fund Rules.
5. This order is available online and can be accessed at https://goir.ap.gov.in

**(BY ORDER AND IN THE NAME OF THE GOVT. OF A.P.)**

**PEEYUSH KUMAR**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## బ్లైండ్ టీచర్లకు బయోమెట్రిక్ నుండి మినహాయింపు ఉత్తర్వులు

**PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION :: ANOHRA PRADESH :: AMARAVATI**

**PRESENT: Sri YIJay Rama RaJu. Y, I.A.5.,**

**Rc.No.3102115912024-IT-CSE-01** **Dt.1-9-2025**

**Sub:-** School Education - IT Cell - Exemption of Specially abled Teachers working in all Government Management Schools in the State - Orders - Issued.

**Read: -** 1. Memo.No.31021/59/2024-IT-CSE; Dt.28.07. 2025 of this office.
2. Representations received from certain visually challenged teachers.

***

**ORPER:**

The attention of all the District Educational Officers in the State are invited to the reference 1st read above, wherein instructions have been issued on marking attendance of all visually and physically challenged teachers at the school premises, with the assistance of co-teachers, during both-in-time and out-time.

2. Further, certain visually challenged teachers have submitted their representation for exempting them on marking attendance through FRBS system in LEAP App.
3. In view of the above and after careful consideration of matter, the Director of School Education, A.P., Amaravathi, hereby accords permission to all the District Educational Officers/District School Education Officers in the State to instruct the Headmasters under their jurisdiction to mark the facial attendance to all 100% visually challenged teachers Once in a week at the school premisses during both in-time and out-time, and on the remaianing days to select the option "Present/Absent" in the LEAP App.

Receipt of these proceedings shall be acknowledged.

**VIJAY RAMA RAJU, I.A.S.**

Director, School Education

***

## డిఎస్‌సి - 1998 - 2008 - సంబంధిత పంచాయతీ - కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించుటకు ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**DIRECTORATE OF TREASURIES AND ACCOUNTS**
**Memo No: FIN02-18067/5/2025-H SEC-DTA**
**DATE : 18-09-2025**

**Sub:** PS - T&A Department - School Education - Reapportionment of Teaching Staff across various managements - Instructions on the payment of Minimum Time Scale (MTS) to the contract teachers of DSC - 1998 and DSC - 2008 - Reg

**Ref:**
1. Memo. No.2107990/Services-I/A2/2023, School Education (Services.I) Department, Dated 22-06-2023.
2. G.O.Ms.No. 21, School Education (Prog.I) Department, Dated 13-05-2025.
3. G.O.Ms.No. 33, School Education (Prog.I) Department, Dated 31-07-2025.
4. Letter Lr.Rc.No.13/90/2025-EST3, Dated 01-08-2025 of the Director of School Education.
5. Letter Lr.Rc.No.13/90/2025-EST3-2, Dated 10-09-2025 of the Director of School Education.

***

While enclosing a copy of the reference 5th cited, all the DTAOs are hereby instructed to allow the payment of Minimum Time Scale (MTS) to the contract teachers of DSC - 1998 and DSC - 2008 under the HoA: 2202-01-103-00-05-300-301 VN till the end of the current financial year 2025-26.

This is for information.

(This has got the approval of DTA)

**Encl:** As above

**CHANDRASEKHARA RAO MUNAGALA**
Deputy Director (FAC)
for Director of Treasuries and Accounts

***

## డి.ఇ.ఓ. పూల్‌లో ఉన్న లాంగ్వేజ్ పండిట్లలందరికీ " ప్రస్తుతం పని చేయుచున్న పాఠశాలలోనే స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజస్‌గా పదోన్నతి ఉత్తర్వులు

**COURT CASEIMOST URGENT**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION DEPARTMENT**
**Memo No. ESE02-14(3112025-EST4-CSE. Dt:02-10-2025**

**Sub:** SE- School Education-WA 602 of 2025 -WP NO.20163 of 2020 and batch Final orders Dt.20.12.2024- Set aside G.O.Ms.No.77 SE Dept Dt. 30.10.2019 and G.O.Ms.No.56 SE Dept Dt.16.10.2020- Promote the petitioners on upgraded posts as SA (Languages) - Certain instruclions issued-Reg

1. Final orders DI.20.12.2024 of the Hon'ble High Court in WP NO.3745 of 2020 and batch.
2. Orders Dt.01 .09.2025 of the Hon'ble High Court in WA NO.602 of 2025.

***

The attention of all the District Educational Officers in the state are invited to the reference cited and they are informed that in the reference 151 cited, the Hon'ble High Court, A.P., Amaravati has passed final orders DI.20.12.2024 in WP No.3745 of 2020 and batch as follows.

"in similar circumstances of this case, the Government issued G.O.Ms.No.144, dated 02.08.2016 for upgradation of Language Pundit Grade-II and Physical Education Teachers working in Zilla Parishadl Government High Schools to the care of School Assistants by applying the principle of equal pay for equal work and also against the Special Rules vide G.O.Ms.No.15, dated 05.02.2017. Therefore, the impugned proceedings vide G.O.Ms.No.77, dated 30.10.2019 and G.O.Ms.No.56, dated 16.10.2020 is declared as illegal and arbitrary. Hence, same is hereby set aside. Further, a direction is given to the respondents to consider the case of the respective petitioners on upgraded posts as School Assistants (Language Pundit) with all consequential benefits, if any, within a period of three (03) months from the date of receipt of a copy of this order."

2. In the meantime, certain SGT candidates have filed WA. No. 602 of 2025, aggrieved by the Common Order dated 20.12.2024 in WP. No. 20126 of 2020. in this regard, The Hon'ble High Court of A.P., Amaravati, vide orders dated 09.05.2025 in W.A. No. 602 of 2025, directed as follows:

*"Till the date of next hearing, status quo existing as on today in the matter shall be maintained. "*

3. The said WA. No. 602 of 2025 was listed on 18.07.2025 and 05.08.2025, wherein the Hon'ble High Court extended the interim order with the following direction:

*"Interim order granted on the earlier occasion shall stand extended for a further period of three (03) weeks. "*

4. Further, when the matter was listed on 01 .09.2025, the Hon'ble High Court of A.P., Amaravati, passed the following orders in WA No. 602 of 2025:

*"At request of learned counsel for the appellant, post the matter on 22.09.2025. "*

5. In this *regard,* all *the* District Educational Officers in *the State are hereby* directed to take up promotions to the leftover Language Pandits on an ad-hoc basis in their present places of posting pending out come of WA No.602 of 2025, and to allot them permanent places in the ensuing Teacher Transfer Counselling, so as to streamline academic instruction in the middle of the academic year.

**VIJAY RAMA RAJU V, IAS**
Director of School Education

***

# యుటియఫ్ రణభేరి జాతాలు



శ్రీకాకుళం



పార్వతీపురం



విజయనగరం



పాడేరు



అనకాపల్లి



విశాఖపట్నం



కాకినాడ



కోనసీమ



తూర్పుగోదావరి



పశ్చిమగోదావరి



ఏలూరు



ఎన్.టి.ఆర్. విజయవాడ



కృష్ణా



పల్నాడు



బాపట్ల

RNI : APMUL/2019/80460 VOL - 6 ISSUE - 10 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 04/10/2025 Date of Posting : 9,10 /10/2025 Lic.No.D/VJ/159/2024-26

# యుటియఫ్ రణభేరి జాతాలు



గుంటూరు



చిత్తూరు



తిరుపతి



నెల్లూరు



ప్రకాశం



కర్నూలు



నంద్యాల



అన్నమయ్య



కడప



అనంతపురం



శ్రీసత్యసాయి



రణభేరి సదస్సులో మహిళా ఉపాధ్యాయులు



సెప్టెంబర్ 15-19 వరకు జాతాలో పాల్గొన్న వారికి అభినందనలు

TO